ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

24-12-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 326 పేజీలు: 14 వెల: 6.50

ముగ్గురు ఖలిస్థానీ మిలిటెంట్ల ఎన్‌కౌంటర్

ట్రంప్ కార్యవర్గంలో మరో భారతీయుడు 5లో

# బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం



సోమవారం బిసి సంక్షేమంపై సమీక్ష జరుపుతున్న సిఎం చంద్రబాబు, మంత్రి సవిత తదితరులు

## స్థానిక సంస్థల్లో వారికి తిరిగి 34% రిజర్వేషన్ల సాధనకు న్యాయపోరాటం

### నామినేటెడ్ పోస్టుల్లోనూ 34 శాతం కేటాయింపులు

### హాస్టళ్లలో వసతుల కల్పన, తక్షణ మరమ్మతులకు సిఎం చంద్రబాబు ఆదేశం

### 104 బిసి హాస్టళ్లలో నాలెడ్జి కేంద్రాలు

**విజయవాడ,డిసెంబరు23.ప్రభాతవార్తప్రతినిధి:** బిసి సంక్షేమహాస్టళ్లలో వసతుల కల్పనపై ముఖ్య మంత్రి సమీక్షించారు. బాలికల హాస్టళ్ల తక్షణమే మరమ్మతులు చేయాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలో మొత్తం 1,110 బిసి విద్యార్థుల హాస్టళ్ల ఉన్నాయి. వాటిల్లో బాలురు 58022 మంది, బాలికలు 37794 మంది ఉంటున్నారు. ప్రభుత్వ భవనాలు 660 ఉండగా, అద్దె భవనాలు 450 ఉన్నాయి. గత ప్రభుత్వం పెట్టిన రూ.110.52 కోట్ల డైట్ బిల్లుల్లో రూ.76.38 కోట్లు కూటమి ప్రభుత్వం చెల్లించగా రూ.34.14 కోట్లు పెండింగులో ఉన్నాయి...వాటిని కూడా చెల్లించాలని ఆదేశించారు. 2024-25 సంవత్సర బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.135 కోట్లు కేటాయించింది. ఆగస్టు నాటికి కాస్మోటిక్ బిల్లులు కూడా రూ.20 కోట్లు పెండింగులో ఉండగా కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.7.10 కోట్లు చెల్లించింది. విద్యార్థుల ట్రంక్ బాక్సులు, ఇతర వస్తువులకు గాను ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.18 కోట్లు కేటాయించింది. వీటిని త్వరలోనే ప్రభుత్వం కొను గోలుచేసి విద్యార్థులకు అందించనుంది. డైట్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీల చెల్లింపు, ట్యూటర్ ఫీజు, హాస్టళ్ల మైనర్ రిపేర్లను వెంటనే పూర్తి చెయ్యాలని సిఎం ఆదేశించారు. 13 బిసి స్టడీ సర్కిళ్లను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం రూ.10 కోట్లను మంజూరు చేసి 5720 మంది డీఎస్సీ అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ అందించారు. త్వరలోనే ఆన్ లైన్ >>2



బహుముఖ ప్రజ్ఞాశాలి, భారతీయ సినీ దర్శక దిగ్గజం

# శ్యామ్ బెనెగల్ ఇక లేరు

### న్యూవేవ్ సినిమాకు ఆద్యుడుగా ప్రసిద్ధి

### 18 జాతీయ పురస్కారాలు అందుకున్న 'పద్మభూషణు'డు

### అంకుర్, మంథన్, జునూన్, భూమిక, అనుగ్రహం.. జాతీయ ఆదరణ పొందిన ఆయన చిత్రాలలో కొన్ని

### సికింద్రాబాద్ తిరుమలగిరిలో జననం, ఒయులో ఎంఎ విద్యాభ్యాసం

**కోల్‌కత్తా, డిసెంబరు 23:** జాతీయ అంతర్జాతీయ అవార్డు చిత్రాలునిర్మించిన సామాజిక స్పృహలిగిన చిత్ర దర్శకుడు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత శ్యాం బెనెగల్ 90వ ఏట పరమపదించారు. కోల్‌కత్తాలోనే ఆయన గత కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలపై చికిత్స పొందుతున్నారు. సోమవారం సాయంత్రం 6.38 గంటలకు ముంబైలోని సిటీ ఆసుపత్రి వొకార్డ్‌లో తన తండ్రి తుదిశ్వాస విడిచారని కుమార్తె పీయా బెనెగల్ వెల్లడించారు. అంకుర్, భూమిక, మంథన్, నిషాంత్ వంటి చిత్రాలతో ఆయన దేశవిదేశాల్లో పేరుప్రఖ్యాతులు పొందారు. ఇటీవలే కొద్దిరోజులక్రితం శ్యాంబెనగల్ తన 90వ పుట్టినరోజు వేడుకలను తన కుటుంబం సన్నిహిత మిత్రుల మధ్యలో జరుపుకున్నారు. ఈదర్శకునితోనే చిత్రసీమలోకి ప్రవేశించిన బహుముఖ నటి షబానా అజ్మి అంకుర్‌చిత్రంద్వారా అద్భుత నటన >>2

# అమరావతితో పాటు అన్ని ప్రధాన నగరాల అభివృద్ధి

### వచ్చే జూన్ కల్లా 1.18 లక్షల టిడ్కో ఇళ్లు పూర్తి

### అమరావతికోసం ఇప్పటిదాకా రూ. 47,228 కోట్లు ఆమోదం

### రాష్ట్రంలోని 26 జిల్లాలు సమానంగా అభివృద్ధి: సిఆర్‌డిఎ సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతితో పాటు రాష్ట్రంలో కీలక నగరాలన్నింటిని అభివృద్ధి చేస్తామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.రాజధాని నగరంతో పాటు రాష్ట్రంలోని ప్రతి నగరం ఆ ప్రాధాన్యత అంశాల పరంగా ప్రత్యేకతను కలిగి ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామమని తెలిపారు. సిఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో సిఆర్‌డిఎ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మరో 2,723 కోట్ల రూపాయల రాజధాని అమరావతి నిర్మాణ పనులకు సిఎం ఆమోదం తెలిపారు. వచ్చే ఏడాది జూన్ 12 కల్లా 1.18 లక్షల టిడ్కో ఇళ్ల పూర్తి చేసి ప్రారంభించాలని సిఎం ఆదేశించారు. ఎల్పీఎస్ జోన్ 7, జోన్ 10లో మౌలిక వసతుల కల్పనకు సమావేశం నిర్ణయం తీసుకుంది. రాజ ధాని అవుటర్ రింగ్ రోడ్డు, విజయవాడ బైపాస్ రోడ్ ప్రాజెక్టుపైనా చర్చించారు. ఇప్పటివరకూ 47,



288 కోట్ల రూపాయల విలువైన పనులు చేపట్టేందుకు సిఆర్‌డిఎ అథారిటీ ఆమోదం తెలిపింది. వచ్చే నెల 15 కల్లా రాజధాని నిర్మాణ పనుల టెండర్ల ప్రక్రియ పూర్తి చేస్తామని పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ సమావేశంలో సిఎం చంద్రబాబుకు తెలిపారు. జోన్ 7, జోన్ 10 లేఅవుట్‌ల కోసం రూ. 2723 కోట్లకు అథారిటీ అంగీకారం తెలిపిందన్నారు. నేటితో రూ.47,288 కోట్లకు అథారిటీ అమరావతిలో అనుమతి ఇచ్చిందని తెలిపారు. మిగిలిన వర్క్స్‌కు త్వరలోనే ఆమోదం ఇస్తామన్నారు. వర్క్స్‌కు సంబంధించి వరుసగా టెండర్లు పిలిచి కంప్లీట్ చేస్తామన్నారు. నిరుపేదలకు మంచి ఇళ్లు కట్టాలని, ప్రతి మహిళ కుటుంబంతో ఆనందంగా ఉండేలా చూడాలని సిఎం ఈ సమావేశంలో ఆదేశించారు.. 7 లక్షల 1 వెయ్యి 481 ఇళ్లు కేంద్రం ఇవ్వగా వాటిలో 5 లక్షల ఇళ్లకు పరిపాలనా అనుమతి ఇచ్చామని.. వాటిలో 4లక్షల 54వేలు 706 ఇళ్లు గ్రౌండ్ అయ్యాయన్నారు కచ్చితంగా ఆ వెంటనే పనుల ప్రారంభమవుతాయని స్పష్టంచేశారు. టిడ్కో గృహాలపైనా ఈ సమావేశంలో సిఎం సమీక్ష నిర్వహించారు. జూన్ 12 నాటికి 1.18 లక్షల టిడ్కో ఇళ్లు పూర్తిచేసి ప్రారంభించాలని >>2



# ఒకే రోజున 71 వేల ఉద్యోగ నియామకాలు

### గత ఒకటిన్నరేళ్లలోనే 10 లక్షల ఉద్యోగాలిచ్చినట్లు వెల్లడించిన ప్రధాని

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** ఎన్డీయే పాలనలో యువతకు పెద్ద మొత్తంలోప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. గడచిన ఒకటిన్నరేళ్లలో 10 లక్షల మందికి ఉద్యోగాలిచ్చామన్నారు. దేశచరిత్రలో ఇదిపెద్ద రికార్డు అన్నారు. ఉద్యోగాల భర్తీప్రక్రియలో నిజాయితీ పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. నేడు జరుగుతున్న రోజ్‌గార్ మేళాలోనూ 71వేలమందికిపైగా యువతకు అపాయింట్‌మెంట్ లేఖలు ఇచ్చామన్నారు. దేశాభివృద్ధిలో యువత కీలకపాత్ర పోషిస్తారని వారిలోని సామర్థ్యాలను వినియోగించుకోవడం ద్వారా ప్రభుత్వం మరింత ముందుకువెళుతుందని >>2

# నో డిటెన్షన్ విధానం రద్దు

### 5 నుంచి 8వ తరగతి దాకా విద్యార్థులకు ఉత్తీర్ణత తప్పనిసరి

### కేంద్రం ఆదేశం

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం పాఠశాల విద్యలో కీలక నిర్ణయం తీసుకుంది. నో డిటెన్షన్ విధానాన్ని రద్దుచేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నో డిటెన్షన్ విధానం రద్దు కావడంతో.. ఇకపై 5వ, 8వ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో తప్పనిసరిగా ఉత్తీర్ణతకావల్సి ఉంటుంది. పాస్ కాకపోతే వారిని పై తరగతులకు (6వ, 9వ) అనుమతించరు. నో డిటెన్షన్ విధానం రద్దుకావడంతో 5వ, >>2

# రాష్ట్ర పండుగగా రథసప్తమి

### - మంత్రి అచ్చెన్నాయుడు

**శ్రీకాకుళం, డిసెంబరు 23 ప్రభాతవార్త:** అరసవిల్లి రథసప్తమి వేడుకలను రాష్ట్ర పండుగగా జరపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కోరిన వెంటనే ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే అరసవిల్లి రథసప్తమి రాష్ట్ర పండుగ వేడుకలను కోలహాలంగా జరుపుకోవడానికి ఉత్త >>2

# ఇద్దరు సంఘమిత్రలు 2.16కోట్లు స్వాహా

### రూ.54లక్షల రికవరీ, నిగ్గుతేల్చిన అధికారులు

**తొట్టంబేడు, డిసెంబరు, 23 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొట్టంబేడు మండలంలోని చియ్యవరం గ్రామంలో నిరుపేద సంఘమిత్రలు పొదుపు చేసుకున్న సొమ్ములు రూ.2.16కోట్లు ఇద్దరు సంఘమిత్రలు స్వాహా చేసినట్లు సోమవారం జరిగిన ఉన్నత స్థాయి విచారణలో తెటతెల్లమైంది. అయితే రూ.54లక్షలు రికవరి చేసినట్లు వివరించారు. కొద్దికాలంగా ఇద్దరు నిర్వాహకులు పొదుపరుల నమ్మ కాన్ని వమ్ము చేసి రాజకీయ ముసుగులో కోట్లు స్వాహా చేసారు. అయితే గతంలో కూడా విచారణలు జరిపినా రాజకీయ మద్దతుతో చర్యల్లేవు. ప్రస్తుతం మరోసారి విచారణ జరిపారు. స్వాహా వాస్తమేనని నిగ్గ తేల్చారు.

**ఇద్దరు సంఘ మిత్రల చేతి వాటం:**
మండలంలోని వెలుగు కార్యాలయంలో గతంలో ఎపిఎంగా ఉన్న గురుమూర్తి హయాంలో మండలంలోని సంఘమిత్రలుగా పనిచేస్తున్న మునిలక్ష్మి, మునిశేఖర్‌లు రూ.2.16కోట్లు స్వాహాచేసిన విషయం విదితమే. ఈనేపథ్యంలో విషయం బయటపడడంతో పత్రికల్లో వార్తలు రావడంతో జిల్లా కలెక్టర్ స్పందించి ఇక్కడి పంచాయతీల్లో అక్రమాలుపై విచారణ చేపట్టాలని ఆదేశించారు. ఒక్క చియ్యవరంలోనే కాకుండా గుండేలిగుంట, చోడవరం, కాసరం, రాంబట్లపల్లిలో ప్రత్యేక బృందాలు గతంలో విచారణ చేసి తూతూ మంత్రంగా ముగించారు. ఒక్క చియ్యవరంలోనే మూడు గ్రామసంఘాలు ఉండగా 1,3 సంఘాల్లో మాత్రం అవినీతి అక్రమాలు జరిగాయి. ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే సంఘమిత్రనే బ్యాంకుమిత్రగా ఉండడం గమనించదగ్గ విషయం దీంతో ప్రభుత్వ సొమ్మును స్వాహాచేశారంటే వారికి ఎంత మాత్రం భయం లేకపోవడం గమనార్హం. సోమవారం విచారణ జరిపిన అధికారులకు రికవరీ సొమ్ముకు ఈనెల 25వ తేదీ >>2



వెలుగు అవినీతి, స్వాహాపై విచారణ జరుపుతున్న ఉన్నతాధికారులు



24-12pg2exHMNWJQE.qxd:24-12pg2exHMNWJQE.qxd 1/1/02 6:43 AM Page 1





మాజీ ప్రధాని చరణ్‌సింగ్ జయంతి సందర్భంగా సోమవారం పార్లమెంటు భవనంలో నివాళులర్పిస్తున్న రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ తదితరులు

# 2.16కోట్లు స్వాహా

>> వరకు గడువు మొరబెట్టుకున్నట్లు విచారణ అధికారులు తెలిపారు.వెలుగు పథకంలో గ్రామ సంఘాలు సిఐఎఫ్ నుంచి పొదుపు నిధులు, రుణాలు, కమ్యూనిటీ వడ్డీరుణాలు అందించడంతోపాటు స్త్రీనిధి, ఎస్‌లకు రుణాలు,టిఎస్‌పి పథకంకింద ఎస్‌టిలకు రుణాలు, బ్యాంకు లింకేజీ రుణాలు, సంఘాల్లో పొదుపు రుణాలు అందిస్తారు మండలంలో మొత్తం 1053 సంఘాలు ఉండగా 43 గ్రామసంఘాలు ఉన్నాయి. ఇప్పటి వరకు రూ.5కోట్లు వరకు ఆర్థిక లావాదేవిలు జరుగుతోంది.కార్యాలయంలో ఎపిఎంతో పాటు6మంది సిసిలు, 1 ఎపిఎం, 1 అకౌంటెంట్‌లు పనిచేస్తున్నారు.

**ప్రభుత్వ నిధులంటే లెక్కలేదు..**

గ్రామాల్లో మహిళలను ఆర్థికంగా పరిపుష్టిచేయడం కోసం వెలుగు సంఘాలను ఏర్పాటు చేసి మహిళలకు రుణాలు అందించి వారిని ఆర్థిక పరిపుష్టిగా చేయడం కోసం ఈపథకాన్ని ఏర్పాటు చేశారు. అయితే కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది, సంఘమిత్రలు గ్రామాల్లో నిరక్షరాస్యులైన మహిళలను ఆసరాగా చేసుకుని వారి నిధులను స్వాహాచేస్తున్నారు. ఒక్క చియ్యవరం గ్రామంలోనే రూ.2.16కోట్లు స్వాహాచేశారంటే ఇందులో రూ.54లక్షలు రికవరీ చేశారు.

**రుణాల స్వాహా చేసినా మళ్ళీ పోస్టింగ్:**

మండలంలోకి కాసరం క్లస్టర్ పరిధిలోని చియ్యవరం గ్రామంలో జరిగిన అవినీతి అక్రమాలపై కోట్లు స్వాహాచేసిన నిధులలో మహిళా సిసిదే కీలకపాత్ర అనిచెప్పచ్చు. తొట్టంబేడు మండలంలోని రామచంద్రా పురం గ్రామంలో ఓ మహిళా నేతతో కలసి సుమారు రూ.40 నుంచి రూ.50వేలు నగదు స్వాహా చేసినట్లు సమాచారం. అనంతరం బుచ్చినాయుడుకండ్రిగ మండలానికి బదిలీకావడంతో ఇక్కడ కూడా తన చేతివాటాన్ని ప్రదర్శించి సుమారు రూ.20లక్షలుకు పైగా స్వాహాచేసినట్లు సమాచారం. బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో 5సంవత్సరాలు పనిచేసి ప్రస్తుతం తిరిగి తొట్టంబేడు వెలుగు కార్యాలయంలో సిసిగా పని చేస్తోంది. సస్పెండ్ చేయకుండా ఉండడం అధికారుల నిర్లక్ష్యం అని చెప్పవచ్చును.అయితే సిసిని సస్పెండ్ చేసి స్వాహాచేసిన నిధులను ప్రభుత్వానికి చెల్లించేలా చర్యలుతీసుకోవాల్సిన అవసరం ఉంది.

**"స్త్రీనిధి ప్రత్యేక బృందం విచారణ: నిర్ధారణ**

తొట్టంబేడు మండలంలోని చియ్యవరంలో జరిగిన కుంభకోణానికి సంబంధించి సోమవారం స్త్రీనిధి ప్రత్యేక బృందం విచారణ జరిపారు. ఈబృందంలో ఎజిఎం హేమంతకుమార్,మునిరత్నం,జిల్లా మేనేజర్లు వనజ, మురళి కృష్ణ,మల్లేశ్వరయ్యలు గ్రామంలో విచారణ జరిపారు.వీరి విచారణలో స్త్రీనిధి నిధులు కూడా మరో రూ.13లక్షలు దుర్వియోగం అయినట్లు సమాచారం.ఈ మేరకు నివేదికలను ప్రభుత్వానికి అందిస్తామని వివరణ ఇచ్చారు.

# ఉద్యోగ నియామకాలు

>> అన్నారు. ఇలా ఉద్యోగాలు పొందినవారంతా భక్తితో నిజాయితీతో దేశం కోసం పనిచేస్తున్నారని ఇలాగే ముందుకు సాగితే 2047కల్లా వికసిత్‌భారత్ లక్ష్యాన్ని చేరుకోగలమని ప్రధాని అన్నారు. దేశ అభివృద్ధి మొత్తం యువతపైనే ఆధారపడి ఉంటుందని అయితే గత ప్రభుత్వాలు వారికి సరైన ఉపాధి కల్పించకపోవడం వల్ల దేశం వెనకబడిపోయిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువతకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని అందుకనుగుణంగా మేకిన్ ఇండియా, ఆత్మనిర్భర్‌భారత్, డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం భారత్ అన్ని రంగాల్లో ముందుకు వెళుతుందని అంతరిక్షం, రక్షణ, మొబైల్ తయారీ పునరుత్పాదక ఇంధనం, పర్యాటక రంగాల్లో భారత్‌ప్రపంచంలోనే అగ్రగామిగా ఎదుగుతోందని అన్నారు. రోజ్‌గార్ మేళాలో అందించిన నియామక పత్రాల్లో అధిక సంఖ్యలో యువతులు కూడా ఉన్నారని మోడీ అన్నారు.

# బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం

>> తరగతులు కూడా చేపట్టనున్నారు. సివిల్స్‌కు ఏటా 100 మందికి శిక్షణ ఇచ్చేందుకు స్టడీ సర్కిల్‌ను ప్రభుత్వం ప్రారంభించింది. సీఆర్డీఏ పరిధిలో 5 ఎకరాలను సివిల్ సర్వీస్ కోచింగ్ భవనం నిర్మాణానికి ప్రభుత్వం స్థలం కేటాయించనుంది. దీని కోసం ఇప్పటికే భవనానికి సంబంధించిన డిపిఆర్ సిద్ధం కాగా..500 మందికి శిక్షణ ఇచ్చేలా ప్రణాళిక సిద్ధం చేసింది. 201419 మధ్య విదేశాల్లో చదువుకున్న బిసి విద్యార్థులకు రూ.81.65 కోట్లు చెల్లించాల్సి ఉంది. అయితే గత ప్రభుత్వం నిధులు చెల్లించకుండా బకాయిలు పెట్టింది. వీటి కోసం 202425 బడ్జెట్ లో రూ.36.11 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. ఉమ్మడి జిల్లాల్లో 13 బిసి భవనాల నిర్మాణాలకు 201617లో నాటి టిడిపి ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందులో 3 భవనాలు నిర్మాణంలో ఉన్నాయి. ఒక్కో భవనం పూర్తికి రూ.5 కోట్లు ఖర్చు కానుండగా పెరిగిన ఖర్చుల నేపథ్యంలో రూ.10 కోట్లు కేటాయించాలని బిసి నేతలు కోరుతున్నట్లు సమీక్షలో చర్చించారు. అయితే ప్రస్తుతం నిర్మాణంలోఉన్న మూడు బిసిభవనాలు త్వరితగతిన పూర్తిచెయ్యాలని సిఎం ఆదేశించారు. మిగిలిన భవనాల నిర్మాణానికి ఇతర జిల్లాల్లో భూసేకరణ పూర్తి చెయ్యాలని ముఖ్యమంత్రి చెప్పారు. బిసిల్లో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు, ఆర్థికంగా బలోపేతం చేసేందుకు బడ్జెట్ లో రూ.896.79 కోట్లు కేటాయిచింది. రుణాల మంజూరుకు సంబంధించి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సిఎం ఆదేశించారు. గొర్రెల పెంపకం దారులకు అందించాల్సిన చేయూతపైనా సమీక్షలో చర్చ జరిగింది. అదే విధంగా గత తెలుగుదేశం హయాంలో 13 జిల్లాల్లో కాపు భవన్‌ల నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కో భవనానికి రూ. 2 కోట్ల చొప్పున కేటాయించేందుకు నిర్ణయించింది. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఏపీ బ్రాహ్మిణ్ కోఆపరేటివ్ ఫైనాన్స్ సొసైటీ ఏర్పాటు ద్వారా మంచి ఫలితాలు వచ్చాయని అధికారులు వివరించగా....ప్రతి సామాజిక వర్గానికి ఇలా కోఆపరేటివ్ ఫైనాన్స్ సొసైటీ ఏర్పాటు చేసి ఆయా వర్గాలను బలోపేతం చేసేందుకు పని చేయాలని సీఎం సూచించారు. ప్రతి సామాజికవర్గంలో ఆర్థికంగా ఉన్నత స్థానంలో ఉన్న వాళ్లు తమ వర్గానికి ఎంతో కొంత సాయం చెయ్యాలని చూస్తున్నారని...ఇలాంటి వారిని ప్రోత్సహించి ఆర్థికంగా ఆయా సామాజిక వర్గాల్లో ఉన్న పేదలను పైకి తెచ్చేందుకు ప్రయత్నం చేయాలని సిఎం సూచించారు.

**ఎస్ఆర్ శంకరన్ నాలెడ్జ్ సెంటర్లు**

రాష్ట్రంలో త్వరలో ఎస్ఆర్ శంకరన్ నాలెడ్జ్ సెంటర్లను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని సిఎం ఆదేశించారు. స్కిల్ ఎడ్యుకేషన్‌లో భాగంగా స్పోకెన్ ఇంగ్లీష్, సోషల్ ఎమోషనల్ స్కిల్స్, నైతిక విలువలు, నీతిశాస్త్రం, డిజిటల్ లిటరసీ, లీగల్ అవేర్నెస్ వంటివి ఈ సెంటర్ల ద్వారా విద్యార్థులకు అందించనున్నారు. 26 జిల్లాల్లోని 104 బీసీ హాస్టళ్లలో పైలట్ ప్రాజెక్టులుగా దీన్ని అమలు చేయనున్నారు. త్వరలోనే ఈ సెంటర్లను ప్రభుత్వం బిసి విద్యార్థుల కోసం అందుబాటులోకి తీసుకురానుంది.

# శ్యామ్ బెనెగల్ ఇక లేరు

>> ప్రదర్శించారు. అదే చిత్రంలో నసీరుద్దీన్‌షా కూడా నటించారు. సాంప్రదాయ ప్రధాన సినిమా స్రవంతిని కళ్లకు కట్టినట్లు చూపించడంలో శ్యాంబెనగల్ అందెవేసిన చేయి. సహజత్వం, సామాజిక స్పృహతో ఆయన చిత్రాలుండేవి. 1970-1980 మధ్యకాలంలో బహుముఖ ఆదరణ పొందిన చిత్రాలు తీశాలు. ఆ చిత్రాలకు దర్శకత్వం వహించిన శ్యాం బెనెగల్ అనేక అవార్డులు కూడా సాధించారు. భూమిక(1977), జునూన్ (1978) అరోహణ్ (1982)నేతాజీ సుభాష్ చంద్రబోస్ ది ఫర్గాటెన్ హీరో(2004), మంథన్(1976), వెల్‌డన్ అబ్బా (2010)వంటిచిత్రాలు తీసారు. చిట్టచివరిగా ముజిబ్ అనే చిత్రాన్ని 2023లో తీసారు. ఆయన తీసిన మంథన్‌చిత్రం కేన్స్ చిత్రోత్సవంలో ప్రదర్శించారు. నసీరుద్దీన్‌షా, దివంగత నటి స్మితా పాటిల్‌లు ఈ చిత్రంలోనటించారు. 1977లో ఈ చిత్రం జాతీయ ఉత్తమ చిత్రం అవార్డు పొందింది. గుజరాత్‌లోని సహకార పాల ఉద్యమాన్ని ఈ చిత్రంలోచూపించడంతో గుజరాత్‌రైతులు వెల్లువలా వచ్చి ఈచిత్రాన్ని చూసారు. 1934 డిసెంబరు 14వ తేదీ సికింద్రాబాద్ పరిధిలోని తిరుమల్‌గిరిలో జన్మించిన బెనెగల్ కొంకణిభాష మాట్లాడే చిత్రాపూర్ సారస్వత్ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. కర్ణాటకనుంచి వచ్చి ఇక్కడ స్థిరపడిన బెనెగల్ తండ్రి శ్రీధర్ బి బెనెగల్ మంచి ఫోటోగ్రాఫర్. ఉస్మానియా యూనివర్సిటీనుంచి శ్యాంబెనెగల్ ఎంఎ ఎకనమిక్స్ పట్టా పొందారు. హైదరాబాద్ ఫిలింసొసైటీని కూడా స్థాపించారు. ప్రముఖ దర్శకుడు గురుదత్ నాయనమ్మ, శ్యాంబెనెగల్ నాయనమ్మ ఇద్దరూ అక్కాచెల్లెళ్లు. దీనితో గురుదత్, శ్యామ్‌బెనెగల్‌లు ఇద్దరూ కూడా సోదరులుగా బంధువులయ్యారు. ముంబయి కేంద్రంగా ఉన్న అడ్వర్టయిజింగ్ ఏజెన్సీలో కాపీరైటర్‌గా 1959లో పనిచేసారు. ఆతర్వాత క్రియేటివ్‌హెడ్‌గా మారారు. గుజరాతిలో ఘెర్‌భేతా గంగా డాక్యుమెంటరీ తీసారు. అడ్వర్టయిజింగ్‌లో ఉంటూనే సుమారు 900వరకూ ప్రాయోజిత డాక్యుమెంటరీలు తీసారు. పూణెలోని ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌లో పాఠాలు కూడా బోధించేవారు. ఆ తర్వాత రెండుసార్లు పూణె సంస్థకు ఛైర్మన్‌గాపనిచేసారు. 70కిపైగా లఘుచిత్రాలుకూడా తీసారు. హోమిజె బాబా ఫెలోషిప్‌కూడా పొందారు. శ్యాంబెనెగల్‌కు భార్య నీరాబెనెగల్, కుమార్తె ప్రియా బెనెగల్‌లుఉన్నారు. ఆమె కాస్ట్యూమ్ డిజైనర్‌గా అనేక చిత్రాలకు పనిచేసారు. 1976లో పద్మశ్రీ, 1989లో సోవియట్‌ల్యాండ్ నెహ్రూ అవార్డు, 1991లో పద్మభూషణ్, కోల్‌కత్తా యూనివర్సిటీ 20212లో డీలిట్, 2013లో ఎఎన్ఆర్ జాతీయ అవార్డు. గ్వాలియర్‌లోని ఐటిఎం యూనివర్సిటీనుంచి 2016లో డీలిట్ గౌరవ పట్టాలు పొందారు.



సోమవారం జరిగిన సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

# రాష్ట్ర పండుగగా రథసప్తమి

>> ర్వులు జారీ చేశారని చెప్పారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన రాష్ట్ర పండుగగా రథసప్తమి వేడుకల ఏర్పాట్లుపై మంత్రి, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, శ్రీకాకుళం, నరసన్నపేట శాసనసభ్యులు గొండు శంకర్, బగ్గు రమణమూర్తితో కలిసి సమీక్షించారు. దేవాదాయశాఖ సహాయ కమిషనర్ ముందుగా వేడుకలకు సంబంధించి చేపట్టనున్న పనులపై నివేదిక సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వామి వారికి పట్టు వస్త్రాలు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి చేతుల మీదుగా అందించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. రథసప్తమికి రెండు రోజుల ముందు నుంచే కార్యక్రమాలు నిర్వహించాలని, ఆలయానికి రంగులు వేయాలన్నారు. డిసిఎంఎస్ కార్యాలయం నుంచి మూడు లైన్లలో దర్శనానికి ఏర్పాటు చేయాలని ప్రతి పాస్‌పై క్యూఆర్ కోడ్ తప్పనిసరిగా ఉండాలనిఆలయ అధికారులను మంత్రి ఆదేశించారు. డోనర్లు, ఐదు వందల టికెట్, ఉచిత దర్శనం వారికి డిసిఎంఎస్ నుంచి, విఐపిలకు ఆలయ ముఖద్వారం నుంచి ప్రవేశం కల్పించాలని అన్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, మరుగుదొడ్లు సిద్ధం చేయాలన్నారు. పారిశుధ్యం, వాహనాల ప్రవేశం, బయటకు వెళ్లే మార్గాలు పక్కాగా ఉండాలన్నారు. పార్కింగ్‌కు ముందుగా మూడు ప్రాంతాలు గుర్తించాలన్నారు. కేశఖండనశాల ఏర్పాట్లుపై దృష్టి సారించాలన్నారు. మంత్రి గూగుల్ మ్యాప్‌లో అరసవిల్లి పరిసర ప్రాంతాలు పరిశీలించారు. కోవెల ఎదురుగా ఉన్న షాప్‌లు తొలగించాలని, దానికి సంబంధించిన అనుమతులు తెప్పించడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. దేవాలయానికి డొనేషన్ ఇచ్చిన వారు జనవరి 5వ తేదీలోగా కోవెల కార్యాలయానికి వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారికి మాత్రమే డోనర్ కార్డు అందజేయడం జరుగుతుందన్నారు. త్రాగునీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగా ప్రతి 300, 400 మీటర్లకు త్రాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. భక్తులకు ఉచిత ప్రసాదం అందించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. మీడియాకి సంబంధించి లింక్ అందజేయడం జరుగుతుందన్నారు. మీడియా పాయింట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలకు కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. మందుగుండు సామాగ్రి సిద్ధం చేసుకోవాలన్నారు. రెండవ సమావేశం కోవెలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ డీఆర్ఓ అప్పారావు, ఆర్‌డిఒ సాయి ప్రత్యూష, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ బి.మీనాక్షి, సంబంధిత శాఖల అధికారులు, దేవాదాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నో డిటెన్షన్ విధానం రద్దు

>> 8వ తరగతుల విద్యార్థులకు పరీక్షల్లో ఉత్తీర్ణత తప్పనిసరి చేసింది. అయితే ఫెయిలైన విద్యార్థులకి మరో అవకాశం కల్పించనున్నారు. ఫెయిలైన విద్యార్థులకు 2 నెలల వ్యవధిలో మరోసారి పరీక్ష నిర్వహించ నున్నారు. ఫెయిలైన వారికి 2 నెలల్లో నిర్వహించే పరీక్షలో పాస్ అయితే పైతరగతికి అనుమతించే అవకాశం ఉంటుంది. నో డిటెన్షన్ విధానం అనేది విద్యాహక్కు చట్టం ద్వారా అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈ నిబంధన కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న 3 వేల స్కూళ్లకు మాత్రమే వర్తించనుంది. వాటిల్లో కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ విద్యాలయాలు, సైనిక్ స్కూల్స్ కూడా ఉంటాయి. పాఠశాల విద్య రాష్ట్ర జాబితాలో ఉండటం వలన ఈ విషయంలో రాష్ట్రాలు నిర్ణయం తీసుకునే హక్కు ఉంటుంది. దీంతో దేశ వ్యాప్తంగా ఇప్పటికే నో డిటెన్షన్ విధానాన్ని 16 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు రద్దు చేశాయి. తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రస్తుతం నో డిటెన్షన్ విధానం అమల్లో ఉంది. కేంద్ర ప్రభుత్వం 2010లో బాలల ఉచిత మరియు నిర్బంధ విద్యా హక్కు నిబంధనలను అధికారికంగా సవరించింది. 5వ, 8వ తరగతి విద్యార్థులకు సక్రమంగా బోర్డు పరీక్షలు నిర్వహించే అధికారాన్ని రాష్ట్రాలకు కల్పించింది. 2009లో అమల్లోకి వచ్చిన నో డిటెన్షన్ విధానానికి దీని ద్వారా చెక్ పడనుంది. చివరగా 2019లో రైట్ టూ ఎడ్యుకేషన్(ఆర్‌టీఈ)లో పలు సవరణలు చేశారు. అందులో ఐదేళ్ల తర్వాత ఇప్పుడు మరోసారి సవరణలు చేపట్టగా... 5వ, 8వ తరగతి పిల్లలకు డిటెన్షన్ విధానాన్ని అమలు చేయాలి నిర్ణయించారు. ప్రాథమిక విద్యను పూర్తి చేసే వరకు ఏ పిల్లవాడిని పాఠశాల నుండి బయటికి పంపించరాదని కేంద్రం స్పష్టం చేసింది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 23/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:26
1st Prize Rs.100000/- 570548
2nd Prize Rs.7000/- 68532
3rd Prize Rs.3500/-
03404 04607 06308 15549 33269
49778 79179 86875 88173 94937
4th Prize Rs.200/-
0096 0802 5494 5997 6235
6629 7504 8454 9122 9907
5th Prize Rs.100/-
0770 3275 3286 4146 4913
5260 5315 5777 7367 7979
6th Prize Rs.50/-
0047 1455 3076 3853 5994 7898
0126 1551 3085 4086 6182 7927
0140 1616 3141 4097 6202 8117
0219 1727 3159 4161 6217 8287
0225 1863 3166 4473 6249 8314
0275 1967 3181 4633 6356 8441
0373 2031 3184 4692 6479 8497
0483 2091 3260 4764 6483 8553
0541 2101 3422 4788 6531 8598
0577 2130 3455 4934 6541 8697
0623 2149 3564 5043 6609 8939
0867 2261 3610 5267 6823 9229
0938 2369 3653 5355 6852 9278
0966 2387 3671 5565 7223 9525
1151 2935 3672 5692 7410 9784
1171 3015 3736 5752 7429
1356 3064 3777 5982 7463

SINGAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 434680
2nd Prize Rs.7000/- 54451
3rd Prize Rs.3500/-
03902 23140 23252 33143 43716
45954 52149 54710 65934 84812
4th Prize Rs.200/-
0824 1949 4326 5033 5778
6899 8119 8325 8557 8583
5th Prize Rs.100/-
0304 0433 1176 1256 1553
3598 4903 7625 7709 8827
6th Prize Rs.50/-
0017 1644 2947 4595 6104 8374
0029 1700 2950 4659 6390 8562
0235 1719 2953 4751 6412 8639
0238 1736 3050 4754 6551 8750
0498 1756 3094 4778 6668 8976
0530 1792 3242 4972 6701 9260
0574 1888 3460 5093 6814 9421
0722 1910 3511 5102 6919 9448
0726 1935 3559 5308 6985 9503
1052 1997 3673 5600 7413 9551
1267 2507 3744 5775 7670 9568
1289 2529 4054 5802 7689 9663
1451 2797 4064 5815 7762 9670
1487 2836 4080 5956 7887 9742
1518 2920 4200 6033 8304 9756
1566 2940 4259 6065 8314
1639 2941 4349 6073 8361

KUIL SERIES Dr No:26
1st Prize Rs.100000/- 568578
2nd Prize Rs.7000/- 50575
3rd Prize Rs.3500/-
13130 21382 35565 39899 43139
52813 71120 80513 89369 91446
4th Prize Rs.200/-
1397 1847 1863 2188 2603
2621 3041 8502 8713 8798
5th Prize Rs.100/-
[illegible]

ROSA SERIES Dr No:26
1st Prize Rs.100000/- 192135
2nd Prize Rs.7000/- 33210
3rd Prize Rs.3500/-
00788 03684 08858 16726 19516
27773 36344 57727 61504 74340
4th Prize Rs.200/-
0864 1809 3575 3737 5429
7369 8325 8789 9049 9062
5th Prize Rs.100/-
[illegible]

KUMARAN SERIES Dr No:26
[illegible]

VISHNU SERIES Dr No:26
[illegible]

THE GOVERNMENT OF BODOLAND
Results of 23/12/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:26
1st Prize Rs.100000/- 554420
2nd Prize Rs.7000/- 30898
3rd Prize Rs.3500/-
02907 16581 32578 50937 61599
74083 81838 83937 96174 97468
4th Prize Rs.200/-
0244 1200 1267 2057 3270
5280 5717 6461 6465 6945
5th Prize Rs.100/-
0371 1011 2185 2206 5946
6411 8244 8431 9476 9667
6th Prize Rs.50/-
0054 1592 3395 5827 6932 8776
0143 1595 3789 5920 7071 8798
0218 1719 3814 5936 7343 8837
0356 1832 3919 5964 7509 8838
0363 2023 3934 5999 7555 8868
0416 2423 4058 6086 7691 8932
0460 2514 4333 6140 7703 9024
0468 2561 4338 6216 7711 9109
0511 2632 4833 6219 7757 9156
0617 2662 5066 6317 7890 9295
0708 2672 5184 6404 8178 9536
0769 2706 5328 6422 8358 9648
1122 2852 5449 6479 8377 9826
1131 2885 5570 6574 8414 9852
1140 3005 5631 6579 8463 9948
1462 3053 5669 6644 8602
1519 3341 5813 6830 8767

THANGAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 762184
2nd Prize Rs.7000/- 15334
3rd Prize Rs.3500/-
02151 04783 21138 42407 49419
62927 77738 77810 80143 88982
4th Prize Rs.200/-
0955 2253 2276 3261 3456
4082 5750 6909 9260 9688
5th Prize Rs.100/-
0148 3422 3855 3998 4160
4659 5960 6460 6800 8731
6th Prize Rs.50/-
0014 2586 4776 6176 8003 9150
0078 2960 4777 6328 8072 9159
0156 3106 4860 6362 8134 9237
0277 3125 4921 6400 8252 9321
0313 3196 5069 6601 8349 9357
0349 3306 5188 6623 8367 9401
0428 3445 5297 6661 8374 9436
0516 3625 5373 6855 8399 9682
0788 3667 5399 7014 8488 9703
0820 3711 5454 7091 8509 9802
0879 4093 5621 7100 8669 9812
0926 4215 5680 7147 8762 9839
1045 4396 5904 7507 8791 9899
1055 4421 6072 7564 8924 9933
1150 4502 6115 7588 8956 9962
1795 4576 6126 7877 9009
2080 4722 6130 7891 9095

ABBLE SERIES Dr No:26
1st Prize Rs.100000/- 976389
2nd Prize Rs.7000/- 62797
3rd Prize Rs.3500/-
15651 23814 33033 36305 64002
66227 71688 73824 80165 84973
4th Prize Rs.200/-
0622 2062 2610 3304 3368
3421 4187 5018 5280 9267
5th Prize Rs.100/-
[illegible]

NALLANERAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 244290
2nd Prize Rs.7000/- 58845
3rd Prize Rs.3500/-
02822 23844 34751 56218 64022
76421 85103 89266 94446 97794
4th Prize Rs.200/-
0231 0388 0920 2981 3245
5531 5797 7324 8807 8964
5th Prize Rs.100/-
[illegible]

SWARNALAXMI SERIES Dr No:26
[illegible]

LION SERIES Dr No:26
[illegible]

# ప్రధాన నగరాల అభివృద్ధి

>> సిఎం ఆదేశించారు. రాష్ట్రంలో 7 లక్షలకు పైగా టిడ్కో ఇళ్లకు గత తెలుగుదేశం ప్రభుత్వం కేంద్రం నుంచి ఆమోదం తెచ్చుకుని, 3 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం పనులు చేపట్టిందని గుర్తు చేశారు. రూ.3.90 లక్షలు ఒక్కో ఇంటి నిర్మాణానికి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చేందుకు సిద్ధమయ్యాయని పేర్కొన్నారు. 2019లో తెలుగుదేశం ప్రభుత్వం కొనసాగి ఉంటే 7 లక్షల ఇళ్లు పూర్తయ్యేవని తెలిపారు జగన్ ప్రభుత్వం 7 లక్షల ఇళ్లను 2.61 లక్షలకు కుదించిందని విమర్శించారు. ఈ 2.61 లక్షల ఇళ్లు పూర్తి చేసేందుకు 7 వేల 512 కోట్ల రూపాయలు అవసరం అవుతాయన్నారు. కట్టని ఇళ్లకు గత ప్రభుత్వం రుణం తీసుకుని అనేక సమస్యలు తెచ్చిందని మండిపడ్డారు. బ్యాంకులకు 102 కోట్లు కడితే కానీ ఇళ్ల నిర్మాణం ముందుకు కదలని పరిస్థితి నెలకొందన్నారు. బ్యాంకులకు కట్టాల్సిన రూ.. 102 కోట్లు విడుదలకు సిఎం ఆమోదం తెలిపారని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలను సమానంగా అభివృద్ధి చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రాజధాని నిర్మాణ ఖర్చు భారం ఏదీ ప్రజలపై పడదని తెలిపారు. భూములు అమ్మకం, రాజధాని అభివృద్ధి ద్వారా జరిగే సంపద సృష్టితోనే రాజధాని నిర్మాణానికి తీసుకునే రుణాలు చెల్లిస్తామన్నారు. వైఎస్సార్సీపీ నేతలకు ఇంకా అమరావతి రాజధానిపై కక్ష తీరనందుకే తమ మీడియా ద్వారా విష ప్రచారం కొనసాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఈ సమావేశంలో మరో 2,723 కోట్ల రూపాయల రాజధాని అమరావతి నిర్మాణ పనులకు సిఎం ఆమోదం తెలిపారు.

ఎల్పీఎస్ జోన్ 7, జోన్ 10లో మౌలిక వసతుల కల్పనకు సమావేశం నిర్ణయం తీసుకుంది. రాజధాని అవుటర్ రింగ్ రోడ్డు, విజయవాడ బైపాస్ రోడ్ ప్రాజెక్టుపైనా చర్చించారు. ఇప్పటివరకూ 47, 288 కోట్ల రూపాయల విలువైన పనులు చేపట్టేందుకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదం తెలిపింది. వచ్చే నెల 15 కల్లా రాజధాని నిర్మాణ పనుల టెండర్ల ప్రక్రియ పూర్తి చేస్తామని సమావేశంలో పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. జూన్ 12 నాటికి 1.18 లక్షల టిడ్కో ఇళ్లు పూర్తిచేసి ప్రారంభించాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో 7 లక్షలకు పైగా టిడ్కో ఇళ్లకు గత తెలుగుదేశం ప్రభుత్వం కేంద్రం నుంచి ఆమోదం తెచ్చుకుని, 3 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం పనులు చేపట్టిందని నారాయణ గుర్తు చేశారు. 3.90 లక్షల రూపాయలు ఒక్కో ఇంటి నిర్మాణానికి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చేందుకు సిద్ధమయ్యాయని పేర్కొన్నారు. 2019లో తెలుగుదేశం ప్రభుత్వం కొనసాగి ఉంటే 7 లక్షల ఇళ్లు పూర్తయ్యేవని తెలిపారు. జగన్ ప్రభుత్వం 7 లక్షల ఇళ్లను 2.61 లక్షలకు కుదించిందని విమర్శించారు. ఈ 2.61 లక్షల ఇళ్లు పూర్తి చేసేందుకు 7 వేల 512 కోట్ల రూపాయలు అవసరం అవుతాయన్నారు. బ్యాంకులకు 102 కోట్లు కడితే కానీ ఇళ్ల నిర్మాణం ముందుకు కదలని పరిస్థితి నెలకొందని మండిపడ్డారు. బ్యాంకులకు కట్టాల్సిన 102 కోట్లు విడుదలకు సీఎం ఆమోదం తెలిపారని వ్యాఖ్యానించారు.

# నేటినుంచి జగన్ పులివెందుల పర్యటన

**విజయవాడ,డిసెంబరు 23, ,ప్రభాతవార్తప్రతినిధి:** నేటి నుంచి నాలుగు రోజుల పాటు మాజీ ముఖ్య మంత్రి, వైఎస్సార్సీ అధ్యక్షుడు వైయస్ జగన్ పులివెందుల పర్యటించనున్నారు.వైకాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం విడుదల చేసిన షెడ్యూల్‌ను అనుసరించి ఈ నెల24న ఉదయం 11 గంటలకు బెంగళూరు నుంచి ఇడుపులపాయ చేరుకుని దివంగత వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఘాట్ వద్ద నివాళులర్పిస్తారు, అనంతరం ప్రేయర్ హాల్‌లో జరిగే ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొంటారు. ఆ తర్వాత కడప నియోజకవర్గ నాయకులతో సమావేశమవుతారు, మధ్యాహ్నం 3.30 గంటలకు ఇడుపులపాయ నుంచి పులివెందుల వెళ్లి రాత్రికి అక్కడ నివాసంలో బస చేస్తారుఈ నెల 25న ఉదయం 8.30 గంటలకు క్రిస్మస్ సందర్భంగా సిఎస్ఐ చర్చిలో జరిగే క్రిస్మస్ వేడుకల్లో పాల్గొంటారు, ఆ తర్వాత మధ్యాహ్నం 2.30 గంటలకు తాతిరెడ్డిపల్లిలో రామాలయాన్ని ప్రారంభించిన అనంతం పులివెందుల చేరుకుని రాత్రికి బస చేస్తారుఈ నెల26నపులివెందుల క్యాంప్ ఆఫీస్‌లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రజాదర్బార్ నిర్వహిస్తారుఈ నెల 27నఉదయం 9 గంటలకు పులివెందుల విజయా గార్డెన్స్‌లో జరగనున్న వివాహానికి హాజరవు తారు, అనంతరం బయలుదేరి బెంగళూరు వెళతారు.

# బలహీనపడిన అల్పపీడనం

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:**పశ్చిమ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలహీనపడి తీరానికి సమీపంలోనే ఉందని విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం వెల్లడించింది. తీరం వద్దే ఉండటం వల్ల ఆకాశం మేఘావృతమై ఉన్నట్లు తెలిపింది. మరో రెండు రోజులపాటు ఇదే వాతావరణం కొనసాగుతుందని, 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశముందని పేర్కొంది. విశాఖ పోర్టులో మూడో నెంబర్ సాధారణ ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. గురువారం వరకు మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని అధికారులు హెచ్చరించారు. అల్పపీడన ప్రభావంతో సోమవారం నుంచి గురువారం వరకు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఈ నెల 16న అల్పపీడనం ఏర్పడింది. తర్వాత వాయుగుండంగా బలపడి, తమిళనాడు తీరానికి దగ్గరగా వెళ్లొచ్చని నిపుణులు భావించారు. తర్వాత రెండు రోజులకు తీవ్ర అల్పపీడనంగా బలపడి ఏపీ తీరం వైపు వచ్చింది. మరో రెండు రోజులకు వాయుగుండంగా మారింది.అనంతరం తీవ్ర అల్పపీడనంగా బలహీనపడింది.

## వారం - వర్జ్యం

తేది : 24-12-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
నవమి రా.7.53
హస్త మ.12.16
వర్జ్యం : రా.9.18-11.06
దు.ఉ.8.55-9.39,
2) రా.10.13-10.57
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** అనవసర విషయములతో కాలయాపన అయ్యే సూచనలు గోచరిస్తున్నాయి. ఆరోగ్యం జాగ్రత్త.

**వృషభం:** ఆదాయ వ్యయాలతో సమతుల్యత ఏర్పడుతుంది. కీలక నిర్ణయాలు తీసుకొంటారు.

**మిథునం:** భవిష్యత్ ప్రయోజనాల దృష్ట్యా కొత్త పెట్టుబడులను పెడతారు. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

**కర్కాటకం :** నూతన పరిచయాలు ఏర్పడతాయి. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. వస్తులాభం.

**సింహం:** కీళ్ళనొప్పులు, వెన్ను నొప్పులు బాధిస్తాయి. వ్యవహారాలలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి.

**కన్య :** నూతన పరిచయాలు ఏర్పడుతాయి. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**తుల :** భాగస్వామ్య వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. నూతన ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి.

**వృశ్చికం:**ప్రభుత్వరంగంలోని వారికి అనుకూలం. తీర్థయాత్రలు చేసే సూచనలున్నాయి.

**ధనుస్సు:** వాహన, గృహం, శుభకార్యాల సంబంధమైన విషయాలకు గాను ఎక్కువగా ఖర్చుచేయవలసి వస్తుంది.

**మకరం:** చిన్ననాటి స్నేహితులను కలుసుకొనటం వలన గతస్మృతులను జ్ఞప్తికి తెచ్చుకుంటారు.

**కుంభం:** సేవా కార్యక్రమములకు గాను చందాలను పోగు చేస్తారు. మీ ప్రతిష్ఠపెరుగుతుంది.

**మీనం :** మంచి వ్యక్తిగా, మధ్యవర్తిగా పేరును గడిస్తారు. ఆరోగ్య విషయమై తగు జాగ్రత్తలు అవసరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## శ్రీవారి దర్శనంతో మనసు ఆనందం: జస్టిస్ మహేశ్వరి

**తిరుమల,డిసెంబరు 23ప్రభాతవార్తప్రతినిధి:** తిరు మల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటే మనసు ఆనందంగా ఉంటుందని సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ జెకె మహేశ్వరి తెలిపారు. స్వా మివారి ఆశీస్సులు లభించాయని తెలిపారు. సోమవారం ఉదయం జస్టిస్ మహేశ్వరి కుటుం బంతో కలసి తిరుమలేశుని ఆలయంలోనికి చేరు కున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు. వేదాశీర్వచనం అనంతరం దేవుని తీర్థప్రసాదాలు అందజేశారు.


### ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

డి.నెం.50-40-1/1, పి & టి కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం - 530013, ఫోన్ నెం. 0891-2573432, E-mail: acub.sdbr@gmail.com

**స్వాధీనత ప్రకటన** (రూల్-8(1)) (స్థిరాస్తి కొరకు)

Mortgage Construction Loan A/c No : 01416490000006

తేది : 19-12-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి.



భారత ప్రభుత్వం

పర్యావరణం, అడవులు మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ

ఇంటిగ్రేటెడ్ రీజనల్ ఆఫీస్, విజయవాడ-520010 ఆంధ్ర ప్రదేశ్

FP/AP/స్టైట్ ప్లస్/41405/2019

పి వెన్నెపు
పర్యావరణం, అడవులు మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ
భారత ప్రభుత్వం


# అన్యమత ఉద్యోగులపై చర్యలకు నేడు బోర్డు కీలక నిర్ణయం

### రాజకీయ వ్యాఖ్యలపై మరింత కఠినంగా చట్టం అమలుకు తీర్మానం

### తిరుమల జలాశయాలు ప్రభుత్వ జలవనరులశాఖకు అప్పగించేందుకు చర్చ

### వైకుంఠ ఏకాదశి,ద్వాదశి టిక్కెట్లపై స్పష్టత



**తిరుమల,డిసెంబరు 23ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థా నంలో వివిధ హోదాల్లో ఉద్యోగులు హిందువులే ఉండాలనే చట్టం ప్రకారం అన్యమత ఉద్యో గులపై అనుసరించాల్సిన చర్యలపై మం గళవారం (నేడు)తిరుమలలో జరిగే బోర్డు సమా వేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. ఇప్పటికే 31 మందివరకు టిటిడిలో హిందూయేతర ఉద్యో గులున్నట్లు టిటిడి విజిలెన్స్ అధికారులు గుర్తిం చారు.వీరందరినీ ప్రభుత్వ శాఖలకు పంపడం, విఆర్ఎస్ ఇవ్వాలని బోర్డు నిర్ణయం మేరకు చర్యలు తీసుకునే దిశగా రెండవసమావేశంలో నేడు వారిపై తుది నిర్ణయం వెలువడిం చనున్నారు. హిందూయేతర ఉద్యోగుల వల్ల తిరుమలలో భక్తుల మనోభావాలు దెబ్బతిం టున్నాయనేది టిటిడి గ్రహించింది. గత తొలి సమావేశంలోనే టిటిడిలో పనిచేస్తున్న అన్య మత ఉద్యోగులను బయటకు పంపేందుకు తీసు కోవాల్సిన చర్యలపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వా లని తీర్మానించారు.దీనిపై నేడు మరి కీలకంగా ఆమోదం తెలియజేయనున్నారు. శ్రీవాణి ట్రస్ట్ పేరును మార్పుచేయాలని గత సమావేశంలో నిర్ణయించినా అందుకు తలెత్తే సమస్యలు, లోటు పాట్లను ఎలా అధిగమించాలనేది నేడు చర్చిం చనున్నారు. తిరుమలకొండపై తాగునీటి అవసరాలకు టిటిడి జలవనరులవిభాగం ఆధీ నంలో ఉన్నటువంటి ఐదు ప్రధానజలాశయాలు రాష్ట్రప్రభుత్వం జలవనరుల శాఖకు అప్పగించే అంశంపై చర్చించి నిర్ణయం వెలువడించను న్నారు. ఈ జలాశయాల భద్రతతోబాటు భవి ష్యత్ అవసరాలకు అనుగుణంగా వీటిని ప్రభు త్వం ఆధీనంలోకి అప్పగించాలనేది ప్రస్తుత బోర్డు నిర్ణయం. దేవుని దర్శనానికి వచ్చిన రాజకీయనేతలు ఎవరూ కూడా రాజకీయ వ్యాఖ్యలు ,వివాదాస్పద వ్యాఖ్యలు చేయరాదని తీర్మానించినా,దానిపై చట్టం చేసి మరింత కఠినంగా వ్యవహరించాలని విజిలెన్స్, పోలీసు లకు ఆదేశాలివ్వనున్నారు. అంతేగాక ఎవరైనా రాజకీయపరమైన వ్యాఖ్యలు చేసి నోరుజారితే వాళ్ళు తిరుమలదిగేలోపు కేసు నమోదుకు పోలీసులకు అవసరమైన అధికారాలు కల్పించన నున్నారు. ఇదేగాక రానున్న జనవరి 10వతేదీ నుండి 119వతేదీ వరకు పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాల్లో బోర్డు సభ్యులు, వారి కుటుంబాలకు, కేంద్ర, రాష్ట్రమంత్రులకు ,ఐఏ ఎస్, ఐపిఎస్ అధికారులు, వైకుంఠ ఏకాదశి, ద్వాదశిన టిక్కెట్లు కేటాయింపు అంశంపై చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. కొండపై అనధికార తట్టలు, పట్టలు, దుకాణా దారుల ఆక్రమణలపై బోర్డులో కీలక నిర్ణయం తీసుకుని తదుపరి చర్యలకు ఉపక్రమించేలా అధి కారులకు ఆదేశాలివ్వనున్నారు. టిటిడి ఛైర్మన్‌గా బిఆర్‌నాయుడు రెండవ సమావేశం మరింత కీలకంగానే ఉండనుందనేది తెలుస్తోంది.

# ఆర్టీసీ బలోపేతానికి ప్రత్యేక చర్యలు

### కొత్త బస్సులను ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





**రాయచోటి, డిసెంబరు 23 ప్రభాతవార్త:** ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చడమే ఆర్టీసీ యొక్క ముఖ్య ఉద్దే శమని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాయచోటి పట్టణంలోని శివాలయం సర్కిల్ నందు 8 నూతన ఆర్టిసి బస్సులను రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చడమే ఆర్టీసీ యొక్క ముఖ్య ఉద్దేశమని రాబోయే రోజులలో ప్రయాణికుల సౌకర్యార్థం మరిన్ని నూతన బస్సులు ప్రారంభించడం జరుగుతుం దన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ఏపీఎస్ఆర్టీసీని బలోపేతం చేసి ఆర్టీసీ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను తప్పక నెరవేర్చడం జరుగుతుందన్నారు. గత ఐదేళ్లలో ఏపీఎస్ ఆర్టీసీ పూర్తిగా నిర్వీర్యం అయిందని రాబోయే కాలంలో ఏపీఎస్ఆర్టీసీని పూర్తి ప్రక్షాళన చేసి ప్రయా ణికులకు నాణ్యమైన సేవలందించే విధంగా చర్యలు తీసుకుం టామన్నారు. రాబోయే రోజులలో ఎక్కడ చూసినా ఎలక్ట్రిసిటీ తో నడిచే బస్సులను రోడ్లపైకి తీసుకురావడం జరుగుతుం దన్నారు.

# ఓ విద్యార్థిని పట్ల మంత్రి లోకేష్ ఉదారత

**విజయవాడ,డిసెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉదారతను ఓ విద్యార్థిని పట్ల చూపిం చారు. సామాజిక మాధ్యమాల్లో తన దృష్టికి వస్తున్న సమ స్యలపై త్వరిత గతిన స్పందిస్తూ ఔరా అనిపించుకుం టున్నారు. విద్యార్థుల సమస్యలపై లోకేష్ స్పందిస్తున్న తీరుపై అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే ఓ విద్యార్థికి తాను అండగా ఉన్నానంటూ నారా లోకేష్ భరోసా ఇచ్చారు. నూజివీడు ట్రిపుల్ ఐటీకి చెందిన ఓ విద్యార్థిని మెదడు సంబంధిత సమస్యతో తీవ్రంగా బాధపడు తోంది.విద్యార్థిని సమస్యను మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో లోకేష్ స్పందించి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. మంత్రి లోకేష్ చేసిన సాయంపై విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. శ్రీకాకుళానికి చెందిన మురపాల అనూష అనే విద్యార్థిని నూజివీడు ట్రిపుల్ ఐటీలో ఇంజనీరింగ్ మొదటి ఏడాది చదువుతోంది. ఎంతో చురుగ్గాఉండే అనూషకు హఠాత్తుగా బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ఆమె ప్రాణం నిల బెట్టేందుకు మెరుగైన వైద్యం కోసం సాయం అందించాలని సోషల్ మీడియా వేదిక 'ఎక్స్" ద్వారా మంత్రి నారా లోకేష్‌కు అనూష సహచర విద్యార్థులు, తల్లిదండ్రులు, బంధువులు విజ్ఞప్తి చేశారు. దాంతో లోకేష్ వెంటనే స్పందించి తన టీం ద్వారా అవసరమైన వైద్యసాయం అందించాలని సూచిం చారు. అనూషకు అండగా నిలిచిన మంత్రి నారా లోకేష్‌కు ట్రిపుల్ ఐటీపూర్వ విద్యార్థిని పద్మజ ఎక్స్ ద్వారా ధన్యవా దాలు తెలిపారు.

## భోగాపురం విమానాశ్రయ పనులను వేగంగా పూర్తిచేయాలి

### సిఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** భోగాపురం అంతర్జాతీయ నిర్మాణ పను లను నిర్దిష్ట కాలపరిమితికి లోబడి సకాలంలో పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ సంబంధిత శాఖలు, ఏజెన్సీలకు సూచించారు. ఈమేరకు సోమ వారం రాష్ట్ర సచివాలయం నుండి భోగాపు రం అంతర్జాతీయ విమానాశ్రయానికి సం బంధించిన మొదటి కోఆర్డినేషన్ కమిటీ సమావేశం సిఎస్ నిర్వహించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన ఈఅంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణ పనులను వేగవంతంగా సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విమానాశ్రయ నిర్మాణంతో పాటు అక్కడ వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థలు,ఏజెన్సీల ద్వారా ఏర్పాటు చేయాల్సిన ఏర్పాట్లను కూడా సిఎస్ సమీక్షించారు.ముఖ్యంగా కస్టమ్స్,బ్యూరో ఇమిగ్రేషన్,సిఐఎస్ఎఫ్ భద్రత,ఆరోగ్య తదితర శాఖల పరంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై చర్చించారు.అదే విధంగా విశాఖపట్నం నగరం నుండి భోగాపురం విమానాశ్రయానికి మెరుగైన కనక్టవిటీ తదితర అంశాలపై కూడా సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు.

## సీఎం చంద్రబాబును కలిసిన యుటీఎఫ్ నేతలు

**విజయవాడ,డిసెంబరు 23, ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నేతలు సచివాలయంలో సోమవారం కలిశారు. జనవరి 5నుంచి 8 వరకు నాలుగు రోజుల పాటు కాకి నాడలో జరిగే యూటీఎఫ్ స్వర్ణో త్సవాలకు హాజరవ్వాలని సంఘం అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, ప్రచురణ కమిటీ ఛైర్మన్ ఎం.హను మంతురావు కోరారు. 5వ తేదీ నుండి జరిగే మహాసభలను ప్రారంభించాలని సీఎంను కోరారు. దీనిపై సీఎం చంద్రబాబు సాను కూలంగా స్పందించారు.

## దైవ నామస్మరణతోనే మోక్షం: విద్యేశతీర్థ శ్రీపాదరు

**తిరుమల,డిసెంబరు 23ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగంలో ప్రతి ఒక్కరూ దైవనామస్మరణ, భక్తిభావంతోనే భక్తులకు మంచి జరుగుతుందని ఉడిపి భండారికేరి మఠం పీఠాధిపతి హెచ్‌హెచ్ విద్యేశతీర్థ శ్రీపాదరు స్వామి తెలిపారు. తిరుమల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతోనే లోకక్షేమం ఉంటుందని అన్నారు. సోమవారం ఉదయం శిష్యులతో కలసి తిరుమలకు వచ్చిన స్వామికి టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెం కయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ ఆలయసాంప్రదా యంగా స్వాగతంపలికారు. మహాద్వారం నుండి ఆలయంలోనికి చేరుకున్న విద్యేశతీ ర్థస్వామి తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం మూలవిరాట్టును దర్శించుకున్నారు. స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.


### బ్యాంక్ ఆఫ్ బరోడా

ROSAR బ్రాంచ్, రీజనల్ ఆఫీస్

10-1-44/10&11, పీజె ప్లాజా, 4వ ఫ్లోర్, విఐపి రోడ్డు, హోటల్ టైకూన్ ఎదురుగా, విశాఖపట్నం - 530003 (ఆం.ప్ర), ఫోన్: 7995565212

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క 8 (6) రూలు SARFAESI చట్టం 2002 నందు నిర్ధారించిన పరిధిలో 30 రోజుల నోటీసు.

| డిమాండ్ నోటీసు తేది: | స్వాధీన నోటీసు తేది: | స్వాధీన నోటీసు ప్రచురణ తేది | రూల్ 8(6) నోటీసు తేది: |
|---|---|---|---|
| 06-04-2021 | 08-11-2021 | 12-11-2021 | 18-12-2024 |

బకాయి మొత్తం: తేది.31.03.2021 నాటికి రూ.3,56,87,042/-

తేది : 23-12-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా



### బ్యాంక్ ఆఫ్ బరోడా

ROSAR బ్రాంచ్, రీజనల్ ఆఫీస్

10-1-44/10&11, పీజె ప్లాజా, 4వ ఫ్లోర్, విఐపి రోడ్డు, హోటల్ టైకూన్ ఎదురుగా, విశాఖపట్నం - 530003 (ఆం.ప్ర), ఫోన్: 7995565212

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క 8 (6) రూలు SARFAESI చట్టం 2002 నందు నిర్ధారించిన పరిధిలో 30 రోజుల నోటీసు.

1.Term Loan (Housing) - 52270600001531, 2.Term Loan (Home Top up Loan) - 52270600007254, 3.Term Loan (Baroda Personal Loan Covid) - 52270600003609.

| డిమాండ్ నోటీసు తేది: | స్వాధీన నోటీసు తేది: | స్వాధీన నోటీసు ప్రచురణ తేది | రూల్ 8(6) నోటీసు తేది: |
|---|---|---|---|
| 09-05-2023 | 15-07-2023 | 20-07-2023 | 17-12-2024 |

తేది : 23-12-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా



**CORRIGENDUM**

**OFFICE OF THE MADANAPALLE MUNICIPALITY**

RFP NOTIFICATION IFB.No.1332/MDP/CBG/2024-25, Tender ID: 760040

Roc.No.26109/2024/JA(6)Mpl/E1 Dated : 23.12.2024

Refering to the Notification issued on 12.11.2024 in "VAARTHA" and 'THE HINDU" daily newspaper, the schedule is revised as follows.

Bid Submission Start Date & Time : 23-12-2024 at 04.00 PM
Bid submission Closing Date & Time : 26-12-2024 at 04.00 PM

*NOTE : All other Terms and Conditions are unaltered.*

**Commissioner**
**Madanapalle Municipality**



### నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్

NIWAS HOUSING FINANCE

(పూర్వపు) ఇండోస్టార్ హోమ్స్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా తెలిసినది, NHFPLగా ఇటుపై రిఫర్ చేయబడును)
నమోదిత కార్యాలయం-కార్యాలయం : యూనిట్ నం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ ఎవెన్యూ అంధేరి ఘట్‌కోపర్ లింక్ రోడ్, చాకల, అంధేరి (ఈస్ట్), ముంబై-400093

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

ప్రదేశం: విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్
తేది : 24.12.2024 సం/- అధీకృత అధికారి నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున

వార్త

దేనినైనా ఆశించబోయే ముందు అందుకు కావలసిన అర్హతను సంపాదించుకో.

-బెర్ట్రండ్ రస్సెల్

# ఉపాధిని ఉరితాడుగా మార్చొద్దు

మా నవ జీవన పోరాటంలో విశ్వాసం అనేది ఎంతో ముఖ్యమైనది. ఆ అవిశ్వాసం సన్నగిల్లే దేశంలో అన్నం పెట్టే రైతన్నలే ఆత్మగౌరవం చంపుకోలేక తమను ఆదుకునేవారు మరెవరూలేరనే నిరాశానిస్పృహలతో తమలోతాము కృంగికృశించి మరో గత్యంతరం లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఒకరు కాదు, ఇద్దరు కాదు వందలు కాదు యేటా దేశవ్యాప్తంగా వేల సంఖ్యలో ఆహుతవుతున్నారు. ఎవరెన్ని మాటలు చెప్పినా, ఎన్ని వాగ్దానాలు చేసినా ఈ మారణహోమం ఆగడంలేదు. రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని పాలకులు ఎంతగా చెప్తున్నా మరెన్ని కార్యక్రమాలు చేపట్టినా రైతులు అంతగా విశ్వసించలేకపోతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేకించి ఎన్నోకార్యక్రమాలు చేపట్టారు. రుణమాఫీ, ఉచిత విద్యుత్ లాంటి కార్యక్రమాలు కొంత ఊరట కలిగించినా రైతులను నష్టాల బారినుండి కాపా డలేకపోతున్నాయి. గతంలో కూడా రైతులకు సంబంధించి ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పరికరాలు, సబ్సిడీ రేట్లకు అందించే కార్యక్రమాలు ఎన్నోజరిగాయి. స్ప్రింక్లర్లు, డిప్ ఇరిగేషన్ వంటి ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం సాగించేందుకు ప్రోత్సాహకాల కింద కోట్లాది రూపాయల సబ్సిడీ ఇస్తున్నారు. అయినా రైతు ఆర్థిక పరిస్థితి ఏమాత్రం మెరుగుపడకపోగా మరింత దిగజారిపోతున్నది. వ్యవసాయరంగమే పెద్ద సంక్షోభంలో కూరుకుపోతున్నది. తెలంగాణలోనే కాదు దేశవ్యాప్తంగా ముఖ్యంగా పప్పు దినుసుల సాగు గణనీయంగా తగ్గుతున్నది. ప్రభుత్వ విధానాలు, ఆచరణలో జరుగుతున్న అవకతవకలతో రైతు బతుకులు ఛిద్రమవుతున్నాయి. మద్దతు ధరలు రైతులను కుంగదీస్తున్నాయి. ఆరుగాలం శ్రమించి పండించే పంటలకు కనీస మద్దతు ధర దక్కడంలేదు. రైతులు పెడుతున్న పెట్టుబడికి ప్రభుత్వం ప్రకటిస్తున్న మద్దతు ధరకు పొంతన లేకుండాపోతున్నది. యేడాదియేడాదికి ఖర్చులు పెరిగిపోతున్నాయి. కూలీల రేట్లు ఎరువుల ధరలు అందుకోలేనంతగా పెరిగాయి. ఈపరిస్థితుల్లో రైతులు ఆశించిన మేరకు కొంతమేరకైనా గిట్టుబాటు ఉండేలా ధరలు నిర్ణయిస్తారని ఆశించారు. కానీ వారి ఆశలన్నీ నిరాశలయ్యాయి. కనీస మద్దతుధర ఏ ప్రాతిపదికపై నిర్ణయిస్తారో, ఖర్చులు ఎలా అంచనా వేస్తారో ఎవరికీ అర్థంకాని నిగూఢ రహస్యంగా మారిపోయింది. కనీస మద్దతు ధరలను నిర్ణయించడానికి ఎలాంటి స్థిరమైన గణిత నమూనాలేదని, వ్యవసాయోత్పత్తుల వ్యయాల ధరల కమిషన్ 1998లో భాను ప్రతాప్‌సింగ్ కమిటీకి ప్రకటించింది. పూర్వాపరాల్లోకి వెళ్లితే 1965లో దేశంలో ఏర్పడిన ప్రత్యేక పరిస్థితుల ఆధారంగా 'ఝా' కమిటీ సిఫార్సు మేరకు 'వ్యవసాయోత్పత్తుల ధరల కమిషన్'ను కేంద్రం ఏర్పాటు చేసింది. తర్వాత కాలంలో వ్యవసాయ రంగంలో వచ్చిన మార్పులు డాక్టర్ సేన్‌కమిటీ సూచనల మేరకు 'వ్యవ సాయోత్పత్తుల వ్యయాల ధరల కమిషన్'ను ఏర్పాటు చేశారు. మద్దతు ధరను నిర్ణయించడంలో కీలకపాత్ర వహించేది ఈ కమిషనే. సాగువ్యయంతోపాటు పన్నెండు రకాల అంశాలను పరిగణనలోకి తీసుకొని ఈ కమిషన్ మద్దతుధరను నిర్ణయిస్తుంది. విధానం అమలులో ఉన్నలోపాల కారణంగా రైతులకు న్యాయమైన గిట్టుబాటుధర లభించడం లేదనేదివాస్తవం. దీనికితోడు ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయిన ఎరువులు, కూలీల రేట్లు, సాగు ఖర్చు చుక్కలను అంటుకున్నాయి. ప్రధానంగా జాతీయ ఉపాధి హామీ పథకం ఏమేరకు ఎవరికి ఉపయోగపడిందో కానీ రైతులకు వ్యవసాయరంగాన్ని తీవ్రసంక్షోభంలోకి నెట్టింది. వ్యవసాయానికి ఈ పథకాన్ని అనుసంధానం చేస్తామని ఎప్పటినుంచో పాలకులు చెప్తున్నా అదిపూర్తిగా నెరవేరకపోవడంతో కూలీల కొరత వ్యవసాయాన్ని కుదిపేస్తున్నది. కూలీల కొరతతో వేలాదిమంది రైతులు సాగుకు స్వస్తిచెప్పిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో వ్యవసాయం కొనసాగించాలా లేదా? అని రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. మరోకపక్క నకిలీ, నాసిరకం విత్తనాలు, క్రిమిసంహారక మందులు, ఎరువులు, వ్యవసాయాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నాయి. సబ్సిడీలుకూడా రైతులకు సకాలంలో అందించలేకపోతున్నారు. అయితే ఇలాంటి సబ్సిడీలు, మాఫీలు రైతులను భిక్షగాళ్లుగా మారుస్తుందని కొందరుమేధావులు ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. ఆర్థికవ్యవస్థ కూలిపోతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక్క విషయం ఆలోచించాలి. దేశంలో పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాల కింద ఎన్ని లక్షలకోట్ల రూపాయల మాఫీలకింద ఇస్తున్నారో సబ్సిడీలు అందచేస్తున్నారో, వడ్డీలనురద్దు చేస్తున్నారో ప్రజలకు తెలియందికాదు. అలాగే ఖాయిలాపడ్డ భారీ పరిశ్రమల యాజమాన్యాలకు ఎంతటి చేయూతనిస్తున్నారో ప్రత్యేకంగా చర్చించాల్సిన పనిలేదు. పారిశ్రామికంగా అభివృద్ధిచెందాలంటే అదితప్పదు. అదే సిద్ధాంతాన్ని ఇక్కడ ఎందుకు వర్తింపచేయరు. వ్యవసాయానికి ప్రోత్సాహకాలు అందివ్వడంలో మనదేశం చాలా వెనుకబడి ఉంది. అమెరికా, జపాన్, చైనావంటి దేశాలు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భారీప్రోత్సాహకాలతో రైతులకు చేయూ తనిస్తున్న విషయం తెలియంది కాదు. ఒకపక్క అభివృద్ధి చెందినసాంకేతిక పరిజ్ఞానం, పరికరాలు, లెక్కకు మించిన ప్రోత్సాహకాలతో ఆయాదేశాల రైతులు ఉత్పత్తుల్లో నిమ గ్నమవుతుంటే మరొకపక్క కాలంచెల్లిన పద్ధతులతో అం తంతమాత్రం ప్రోత్సాహకాలతో మన రైతులు పోటీపడా లని ఆశించడం అవివేకమే అవుతుంది. ఇతరత్రా ఎంత అభివృద్ధి సాధించినా మనిషిజీవనానికి ఆహారం తప్పని సరి అనే విషయం విస్మరించరాదు. ఇంత పెద్ద జనాభాకు కావాల్సిన పంటలు రైతుల 'చెమట' పుణ్యమేనని గుర్తుంచుకోవాలి.



వినయ సంపన్నుడైన వాడు తనను గురించి తాను ఎప్పుడూ చెప్పుకోడు.


గౌతమబుద్ధుడు



సంతృప్తిపడే వ్యక్తి ఏనాటికీ పేదవాడు కాదు. అలాగే అసంతృప్తి చెందే వ్యక్తి ఎన్నటికీ సంపన్నుడు కాలేడు.

థామస్ జెఫర్‌సన్

# ప్రజావాక్కు



## సభామర్యాదలు పాటించని సభ్యులు

చెక్కు చెదరని ప్రజాస్వామ్య వ్యవస్థగా ప్రపంచంలోనే ప్రసిద్ధికెక్కిన మన భారతదేశంలో పార్లమెంటరీ వ్యవహారాలురానురాను క్షీణదశకు చేరుకున్నాయా అనిపిస్తోంది. మొన్న శుక్రవారంతో ముగిసిన పార్లమెంట్ సెషన్స్‌లో కాంగ్రెస్‌బిజెపి పార్టీనాయకులమధ్య జరిగిన తోపులాట వలన ఉద్రిక్త వాతావరణం ఏర్పడడం, రాహుల్ గాంధీ మీద హత్యారోపణ, పోలీస్ స్టేషన్లో రిపోర్టు చేయడం చకచకా జరిగిపోయాయి. హోమ్‌మంత్రి అయిన అమిత్ షా అంబేద్కర్ పేరునుపలుసార్లు పలకడంతో ఆయన్ను అవమాన పరచారనికాంగ్రెస్ వారు గలాభా చేయడంతో సమావేశాలు అసంపూర్తిగా, అసభ్యంగా గందరగోళాల మధ్య ముగిసాయి. పార్లమెంటు చరిత్రలో ఇది ఎప్పటికీ చెరగని ముద్రగా నిలిచిపోతుంది.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## నేటికీ మరువలేని భోపాల్ గ్యాస్ విషాదం

**పంతొమ్మిదివందల** ఎనభైనాలుగో సంవత్సరం డిసెంబర్ 2వ తేదీ అర్ధరాత్రి మధ్యప్రదేశ్ రాష్ట్ర రాజధాని భోపాల్‌లో యూనియన్ కార్బైడ్ ఫ్యాక్టరీ నుండి లీకైన విష వాయువుకారణంగావేలాదిమంది శ్వాసకోశ సంబంధమైన వ్యాధులకు గురైనారు. ఈ ఘోర విషాద దుర్ఘటన జరిగి 40 ఏళ్లు అయ్యినా నేటికీ ఈ విషాదాన్ని దేశ ప్రజలు మరువలేదు. భాదితులు న్యాయం కోసం ఇప్పటికీ పోరాడుతూనే వున్నారు. అదనపు పరిహారం కోసం తాజాగా సుప్రీంకోర్టులో బాధితసంఘాలుపిటిషన్‌దాఖలు చేశాయి. కేన్సర్, కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న వారికోసమైనా ఆ రాష్ట్ర, కేంద్రప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

## సరైనోడు

**గతంలో** మధ్యప్రదేశ్, కర్ణాటక, ఇంకా మరికొన్ని రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వాలు పతనమయ్యాయి. ఆ పార్టీలో ఉన్న బలహీనతలను అవకాశంగా తీసుకొని ఈ రాష్ట్రాలలో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంది. తెలంగాణలోను అలానే జరుగుతుందని బిజెపి, బిఆర్ఎస్ నాయకులు అనుకున్నారు. ఎవరూ ఊహించని విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని చాలా బాగా నడిపిస్తున్నారు.

-మిథునం, హైదరాబాద్

## తన కోపమే..

నేడు సమాజంలో కోపం అనేది ఒక వ్యసనంలా మారింది. ఎవరిని కదిలించినా కోపమే. పలకరించినా పలకరించకున్నా కోపమే. నవ్వినా ఏడ్చినాకోపమే. అన్నా అనకున్నా కోపమే. చూసినా చూడకున్నా పటించుకున్నా పట్టించుకోకపోయినా చేసినా చేయకున్నా, అడిగినా అడగకున్నా కోపమే. ఎందుకు మనిషి ఇంత కోపిష్టి గా మారుతున్నాడు. తీవ్ర అసహనం అసంతృప్తి ఒత్తిడి అహంకారం వల్ల కోపం బాగా పెరిగే అవకాశాలు ఉన్నాయి. అసూయా ద్వేషాలు పగాప్రతీకారాలు కూడా కోపమనే అగ్నికి ఆహుతి ఇస్తాయి. కొందరిలో అధిక రక్తపోటు ఆందోళన వల్ల కోపం బాగా వస్తుంది. తన కోపమే తన శత్రువు అని అంటారు పెద్దలు. కోపాన్ని తగ్గించుకోవాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## హైస్కూల్ ప్లస్ పాఠశాలలను రద్దు చేయవద్దు..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం రాష్ట్రంలోని జిల్లాపరిషత్ హైస్కూల్‌ప్లస్ పాఠశాలలను రద్దుచేస్తున్నట్లు ఇటీవల ప్రకటించినది. వీటిని రద్దు చేయటం వల్ల అందుబాటులో ఉన్న ఇంటర్ విద్య గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు దూరమయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే కార్పోరేట్ ప్రైవేట్ ఇంటర్ కాలేజీలలో తమ బిడ్డల చదువు కోసం లక్షలాది రూపాయలను ఖర్చు చేసి తల్లిదండ్రులు అప్పులు పాలవుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులు ఇంటర్ విద్య అభ్యసించడానికి హైస్కూల్ ప్లస్ పాఠశాలలు బాగా ఉపయోగపడుతున్నాయి. కాబట్టి ప్రభుత్వం వాటిని రద్దుచేయకుండా జిల్లా పరిషత్ జూనియర్ కళాశాలలుగా మార్చి ఇంటర్ విద్యబలోపేతం చేయాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

## ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేయాలి

అంతులేని సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ, విస్తరణ వాదంకారణంగా ప్రపంచ భూసారం తగ్గి కనీస పోషకాలు లేని పంటలతో ప్రపంచ దేశాల ప్రజలు రోగనిరోధక శక్తిని కోల్పోతున్నారు. గత మూడు దశాబ్దాలలో ఐదు లక్షల మందికి పైగా రైతులు ఆత్మహత్యలపాలయ్యారని పలు నివేదికలు తెలుపుతున్నాయి. ఒక్క వాయు కాలుష్యం కారణంగా ఏటా 16 లక్షల మంది చనిపోతున్నట్లు నివేదికలుచెబుతున్నాయి. రైతులను స్థితిమంతులను చేయడమే తమ ప్రభుత్వలక్ష్యంగా పేర్కొన్న ప్రభుత్వం, రైతులకు వ్యవసాయం పండుగలా మారేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేయాలి.

- సి. హెచ్. ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

మనవి — ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# చిక్కిపోతున్న చట్టసభల భేటీకాలం!

*గత కొంత కాలంగా చట్టసభల్లో ప్రజాసమస్యల (చట్టాల)పై అర్థవంతమైన చర్చలు జరగడం లేదు. భేటీ వ్యవధి తగ్గుతోంది. అంతేకాదు వ్యక్తిగత (పార్టీల) ప్రతిష్టపై ప్రజల విలువైన కాలాన్ని వృధా చేస్తున్నారు. అంతేకాదు ప్రజాధనానికి కాపలాదారులం అంటూనే తగ్గేదే లేదంటూ? లూటీ చేయడంలో పోటీ పడుతున్నారు. ఈ పెడధోరణలు ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదమే! ఇలానే ప్రజాప్రయోజనాల, ప్రజా ఆకాంక్షల మేరకు చట్టాల తయారీలో విస్మరిస్తూపోతే, నాటి స్వాతంత్ర్య సమరయోధుల బలిదానాలకు, సమసమాజ స్థాపన కోసం ఏర్పడిన రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలుగుతుంది. ఆర్థిక, రాజకీయ, సామాజిక, అంతరాలు పెరిగిపోతాయి. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమనే ఘనకీర్తికి భంగం కలుగుతోంది. ప్రజాప్రయోజనాలు, ఆకాంక్షలు పరిరక్షి ంచబడిప్పుడే వారిత్యాగాలకు సార్థకతచేకూర్చిన వారవుతారు. రాబోవుతరం ముందు దోషులుగా నిలబడకండి. చట్టసభల్లోఅర్థవంత మైన చర్చలు జరిపి అంతరాలులేని సమాజాన్ని నెలకొల్పండి.*



మేకిరి దామోదర్

ఆంగ్లేయులు మనకు అధికార పాలనా పగ్గాలు అప్పగించినంత మాత్రాన స్వతంత్ర భారతం ఆవిష్కృతమైనట్లు కాదు. మన ప్రజాపాలనలో అధికార దుర్వినియోగాన్ని ఎదిరించగలిగే శక్తినిప్రజానీకం సముపార్జించుకున్న నాడే నిజమైన స్వరాజ్యం సిద్ధిస్తుంది. ప్రజలు ప్రభుత్వాలను ప్రశ్నించాలి. వాటి ఆగడాలను నిరసించాలి. అధికారమనే మత్తులో పాలకులు పెడతోవలు పట్టకుండా ప్రజలే చూసుకోవాలి. ప్రజాస్వామ్య ప్రభుత్వాలు పారదర్శకంగా పనిచేయాలి. చట్టసభల ద్వారా ప్రజలకుఅవి జవాబుదారీ కావాలి. అంటే పాలకులు ఏ నిర్ణయం, ఎందుకు తీసుకున్నారో ప్రజలకు తెలియాలి. సర్కారీ విధానాలు వెనుక వాస్తవాలు ఏంటో జనాలకు అవగతం కావాలి. 'పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో చట్టసభలు ప్రజావాణిని వినిపించాలి'. ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా పాలిస్తుందో లేదో కనిపెట్టుకొని ఉండాల్సింది పార్లమెంటే. మన పార్లమెంటు శీతాకాల సమావేశాలు నవంబర్ 25న ప్రారంభమైనవి. మొత్తం 26 రోజులకు గాను లోక్‌సభలో 20 రోజులు, రాజ్యసభలో 19 రోజులు కార్యాకలాపాలు జరిగాయి. లోక్‌సభలో 54.5 శాతం, రాజ్యసభలో 40 శాతం ఉత్పాదకత జరిగింది. కొత్తగా ఐదు బిల్లులను లోక్‌సభ ప్రవేశపెట్టగా లోక్‌సభలో నాలుగు, రాజ్యసభలో మూడు బిల్లులు ఆమోదం పొందాయి. 75 ఏళ్ల రాజ్యాంగంపై ప్రత్యేక కార్యక్రమం జరిగింది. దీనిపై చర్చలు జరిగాయి. లోక్‌సభలో 15.43 గంటలు చర్చలో 62 మంది ఎంపీలు పాల్గొన్నారు. రాజ్యసభలో 17.41 గంటల పాటు జరిగిన చర్చలో 80 మంది సభ్యులు పాల్గొన్నారు. అధికార విపక్షాలు రాజ్యాంగబద్ధ పాలన విస్మరించింది మీరంటే! కాదు మీరే అని వాదులాడారు. పై చర్చకు లోక్‌సభలో ప్రధానమంత్రి, రాజ్యసభలో అమిత్ షా చర్చలకు సమాధానం ఇచ్చిన సందర్భంలో డా॥బి.ఆర్ అంబేద్కర్‌ను అవమానించాడని తీవ్ర దుమారం రేగింది. అలాగే వివాదాస్పద జమిలి ఎన్నికల బిల్లు (ఒక దేశం, ఒకే ఎన్నికకు) సంబంధించిన రెండు రాజ్యాంగ సవరణ బిల్లులు 39 మందితో జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి)వేశారు. ప్రజాసమస్యలపై చర్చ లేకుండానే లోక్‌సభలో 20, రాజ్యసభ 19రోజులు కార్యాకలాపాలు జరిగాయి. రెండింటిలోనూ కలిపి కొత్తగా ఏడు బిల్లులు ఆమోదం పొందగ, వాయిదాలు అంతరాయాలతో విలువైన ప్రజాకాలం వృధా అయ్యింది. ప్రజాసమస్యలు చర్చించాల్సిన చోట రణరంగంగా మారింది. ప్రజాస్వామ్య దేశంలో చట్టసభలను దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే దేవాలయాలు అంటూనే కదనరంగంగా మార్చుచున్నారు. భరత జాతి తలరాతాలు మార్చాల్సిన అత్యున్నత విధాన నిర్ణేతలే



వ్యక్తిగత విమర్శలు, ద్వేషపూరిత వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రజల విలువైన కాలాన్ని వృధా చేస్తున్నారు. తమనుతాము పరిపాలించుకోవాలన్న ప్రజాభిష్టంలోంచి ఊపిరి పోసుకున్నదే ప్రజాస్వామ్యం, అది మేడిపండు చందం కాకూడదు. ప్రజాప్రతి నిధులుగా చట్టసభల సభ్యులందరూ శాసన నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలి. కానీ ప్రభుత్వ ప్రతిపాదిత బిల్లుల్లో అనేకం నిమిషాల వ్యవధిలో సభామోదం పొందుతున్నాయి. అధికారపక్షం పట్టు విడుపులు ప్రదర్శిస్తూ ప్రతిపక్ష స్వరాలను ఆలకించాలి. సర్కారును వ్యతిరేకించడమే పనిగా సభలను స్తంభింప చేయకుండా అర్థవంతమైన విమర్శలకు విపక్షాలు కట్టుబడాలి. అప్పుడే ప్రజాప్రయోజనాలకు రక్షణరేఖగా పార్లమెంటు ప్రతిష్ట ఇనుమడిస్తుంది. మన స్వాతంత్ర్య సముపార్జనకు సార్థకతమవుతుంది. ప్రజాస్వామ్య పాలనలో ప్రభుత్వ పనితీరును నిశితంగా పరిశీలించడం, శాసనాలను రూపొందించడం, చట్టసభల ప్రధాన కర్తవ్యం. ప్రజా సమస్యలపై లోతుగా చర్చించడంతోపాటు వాటికి పరిష్కార మార్గాలు అన్వేషించడం చట్టసభల సభ్యుల ముఖ్యబాధ్యత. ప్రభుత్వం ప్రవేశపెట్టే బిల్లులను కూలంకశంగా పరిశీలించి, చర్చించి వాటిలో తప్పొప్పులను గుర్తించాల్సింది ప్రజాప్రతినిధులే. అస్పష్టమైన రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమైన నిబంధన లేవి చట్టసభల్లోకి జొరబడకుండా చూడాల్సింది వారే. ఆ మేరకు బాధ్యతల నిర్వహణలో ప్రజా ప్రతినిధులు విజయవంతం కావాలంటే ముందు చట్టసభలు ఎక్కువ రోజులపాటు సమావేశం కావాలి. కానీ పార్లమెంటుతో పాటు రాష్ట్రాల శాసనసభలు భేటి అయ్యే రోజులు సంఖ్య క్రమంగా తగ్గిపోతుంది. మొదటి లోక్‌సభ(1952-57) సగటున ఏడాదికి 175 రోజులు పాటు భేటీ అయింది. 17వ, లోక్‌సభ(2019-24)కు వచ్చేసరికి ఆ సంఖ్య 55కు పడిపోయింది. ఆయా లోక్‌సభలు ఏడాదికి సగటున ఎన్ని రోజుల పాటు భేటీ అయ్యాయంటే..1వ, లోక్‌సభ 135రోజులు, 2వ,116, 3వ 117, 4వ లోక్‌సభ 123, 5వ,105, 6వ 110, 7వ93, 8వ,99, 9వ,85, 10వ86, 11వ 80, 12వ,78రోజులు 13వ 82, 14వ 66, 15వ 71, 16వ 66, 17వ 55 రోజులు మాత్రమే జరిగాయి. ప్రజాస్వామ్య పార్లమెంటరీ వ్యవస్థలో ప్రజా ప్రయోజనాలు ప్రజా ఆకాంక్షల మేరకు అర్థవంతమైన చర్చలే ప్రజాస్వామ్యానికి బలిమి. గత కొంత కాలంగా చట్టసభల్లో ప్రజాసమస్యల(చట్టాల)పై అర్థవంతమైన చర్చలు జరగడం లేదు. భేటీ వ్యవధి తగ్గుతోంది. అంతేకాదు వ్యక్తిగత (పార్టీల) ప్రతిష్టపై ప్రజల విలువైన కాలాన్ని వృధా చేస్తున్నారు. అంతేకాదు ప్రజాధనానికి కాపలా దారులం అంటూనే తగ్గేదే లేదంటూ? లూటీ చేయడంలో పోటీ పడుతున్నారు. ఈ పెడధోరణలు ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదమే! ఇలానే ప్రజా ప్రయోజనాల, ప్రజా ఆకాంక్షల మేరకు చట్టాల తయారీలో విస్మరిస్తూపోతే, నాటి స్వాతంత్ర్య సమరయోధుల బలిదానాలకు, సమసమాజ స్థాపన కోసం ఏర్పడిన రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలుగుతుంది. ఆర్థిక, రాజకీయ, సామాజిక, అంతరాలుపెరిగిపోతాయి. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమనే ఘనకీర్తికి భంగం కలుగుతోంది. ప్రజాప్రయోజనాలు, ఆకాంక్షలు పరిరక్షించబడిప్పుడే వారిత్యాగాలకు సార్థకతచేకూర్చిన వారవుతారు. రాబోవుతరం ముందు దోషులుగా నిలబడకండి. చట్టసభల్లోఅర్థవంత మైన చర్చలుజరపి అంతరాలులేని సమాజాన్ని నెలకొల్పండి. ●

# ఆర్టీఐ ద్వారా సమాచారం అడిగితే ఇవ్వాల్సిందే!

లకావత్ చిరంజీవి

దేశంలోని సామాన్యుడికి చేతిలో పాశుపతాస్త్రం సమాచార హక్కు చట్టం పాలనలో పారదర్శకత, అధికారులలో జవాబుదారీతనం కోసం కేంద్ర ప్రభుత్వం 2005లో ఈ చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులు, విద్యాలయాలలో, పురోగతి సమస్యలపై ప్రజాప్రతినిధులే కాకుండా సామాన్యులు సైతం ప్రశ్నించే విధంగా ఈ చట్టాన్ని రూపొందించారు. సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చి 18 ఏళ్లపూర్తి కావస్తున్నప్పటికీ నేటికీ గ్రామాలలో, పట్టణాలలో సామాన్యులకు అవగాహన కల్పించకపోవడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, అధికారులకు ఏం పట్టనట్టు వ్యవహరిస్తుంది. భారత రాజ్యాంగం గణతంత్ర ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పింది. ప్రజలతో ఏర్పడిన ప్రజాస్వామ్యం, అధికారులు పటిష్టంగా పనిచేయాలన్న ఆలోచనతో అవినీతిని అరికట్టాలన్నా, ప్రభుత్వాలు వాటిని ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలన్నా, ప్రజాస్వామ్యంలో పౌరులకు విషయపరిజ్ఞానం ఉండడం కోసం సమాచారంలో పారదర్శకత చాలాముఖ్యం. ఈ సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఏమి రహస్యంగా పని చేయకూడదు. దేశ రక్షణ వంటి కొన్ని అంశాల గురించి తప్ప సాధారణ పాలనావ్యవహారాలకు సంబంధించిన దరఖాస్తు అడిగినా ప్రతి వివరాలు అన్ని దరఖాస్తు దారునికి చెప్పి తీరాల్సిందే. ఏమి చేస్తున్నారు? ఎలా చేస్తున్నారు? ఏమి చేయబోతున్నారనే సమాచారాన్ని పాలకులు కచ్చితంగా జనానికి చెప్పాలి. అందుకు వీలు కల్పిస్తూ సమాచార హక్కు చట్టం కేంద్ర ప్రభుత్వం తీసుకురావడం జరిగింది. మొదట్లో కొన్ని సంవత్సరాల పాటు పద్ధతిగానే ఈ చట్టం అమలైంది. ఎన్నో అవినీతి భాగోతాలను అది బట్టబయలు చేసింది. దీని దెబ్బకు పార్టీలకతీతంగా పౌరులందరికీ సమాచార హక్కు చట్టం అంటే కంటగింపుగా అయింది. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఈ చట్టం గురించి వివరిస్తూ అప్పట్లో ఏర్పాటు చేసిన డిస్‌ప్లే బోర్డులను సైతం కొన్ని కార్యాలయాల్లో, విద్యాసంస్థలలో మూలనపడ్డాయి. ఈ కారణంగా సామాన్య జనాలకు ఇలాంటి చట్టం ఒకటుందనే విషయం కూడా తెలి యని పరిస్థితి నెలకొంది. దరఖాస్తు విధానం తెలియక కొం దరు, తెలిసిన ఎలాంటి సమాచారం అడగాలో తెలియక మరికొందరు, అన్ని సక్రమంగా దరఖాస్తు చేసినా నెల రోజులో సమాచారం ఇవ్వాల్సిందిపోయి గడువు దాటినా సమాచారం ఇవ్వడంలో అలస్యం అవుతుంది. వివిధ సమాచారం కోరుతూ అధికారులకు దరఖాస్తు చేస్తే నెలరోజులో సమాచారం ఇవ్వాల్సిపోయి ఏదో ఒకవంకతో దరఖాస్తు దారులకు తిప్పిపంపడం, సమాచారం లేదనిచెప్పడం, సమాచారానికి ఇన్ని పేజీలు అంటూ రుసుము వసూలు చేయడం, లేదంటే వారిని బెదిరించడం ఇలానే కొన్నిచోట్ల జరుగుతూనే ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు జిల్లాలలో సమీక్షా సమావేశాలు నిర్వహించినప్పుడు ఉన్నతాధికారుల సమావేశాలలో కూడా సమాచార హక్కుచట్టం అమలుపై చర్చించిన దఖలు లేదని స్పష్టంగా చెప్పవచ్చు. ఈచట్టం గురించి పాలకులకు, అధికారులకు పూర్తిగా అవగాహన లేదు. వివిధ కార్యాలయాలలో, విద్యాలయాలలో, సంస్థలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలు, అభివృద్ధి పనులు, ప్రైవేట్ విద్యాసంస్థలలో విద్యార్థుల దగ్గర నుండి ఏమేరకు ఫీజులు వసూలు చేస్తున్నారు? అర్హత కలిగిన ఉపాధ్యాయులున్నారా? పాఠశాలలో ఫైర్, విద్యార్థులకు ఆడుకోవడానికి ఆట స్థలం, సరిపోను మరుగుదొడ్లు, ప్రభుత్వ గురుకులాలలో విద్యార్థులకు భోజన సమయంలో ఏవిధంగా మెనూ పెడుతున్నారు? విద్యార్థులు లేకుండా ఉన్నట్లు రిజిస్టర్‌లో నమోదు చేసుకుంటునట్లు, వారి పేరు మీద బిల్లును డ్రా చేస్తున్నట్లు అవినీతిని నిర్మూలించడానికి సమాచారం కోసం దరఖాస్తు చేస్తే సంబంధిత అధికారులే అడిగిన సమాచారం ఇవ్వకుండా దరఖాస్తుదారులు తమను బ్లాక్‌మెయిల్ చేసున్నారని దరఖాస్తుదారులపై అసత్య ఆరోపణలుచేసి, వారిపై కేసులు పెడతామని అధికారులే తిరిగి బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు. ప్రభుత్వ ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం ప్రజలకు అవగాహన లేకపోవడంతో ఈ చట్టం రానురాను మరుగున పడిపోయే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. సామాన్యుడు అడిగిన సమాచారాన్ని ఇచ్చేందుకు అధికారులు మొండికేస్తే ప్రజలు కేంద్ర, రాష్ట్ర సమాచార కమిషన్‌లను ఆశ్రయిస్తారు. అలా దాఖలాలైతే రెండో ఫిర్యాదులను విచారించి సర్కార్ యంత్రాంగం నుంచి జనానికి సమాచారం ఇప్పించడం కమిషన్‌ల మొదటి కర్తవ్యం. ఈ చట్టం నిబంధనలను పాటించని అధికారులపై జరిమాన విధించే పని ఈ కమిషన్‌లదే. అంతటి కీలకమైన కమిషన్ పోస్ట్ ఖాళీగా ఉంటే మరి సామాన్యులు ఎవరికి ఫిర్యాదు చేయాలనే సందిగ్ధంలో ఫిర్యాదుదారులు ఉన్నారు. సమాచార హక్కు చట్టం ప్రజలచేతిలో ఒక వజ్రాయుధం లాంటిది. ●

# వినియోగదారులకు సత్వర న్యాయం అవసరం



రామ కిష్టయ్య సంగన భట్ల

వస్తువులు, సేవల నాణ్యత, సామర్థ్యం, స్వచ్ఛత, ధర, ప్రమాణం వీటికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకొనే హక్కును కలిగిఉండటమే వినియోగదారుల హక్కు అని అర్థం. భారత దేశంలో 1986లో వినియోగదారుల ప్రయోజనార్థం, వారి హక్కుల పరిరక్షణ కోసం వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం రూపొందించారు. భారత రాష్ట్రపతి ఆమోదంతో 1986 డిసెంబర్ 24న ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ చట్టం ప్రకారం వినియోగదారులకు ఆరు హక్కులు ప్రకటించింది. వినియోగ దారుల రక్షణ మానవ ప్రాణాలకు, ఆస్తికి ప్రమాదకారక వస్తువులు, సేవల నుంచి రక్షణ పొందే హక్కు, అవసరాలు తీర్చడమే కాకుండా, దీర్ఘకాలం మన్నే వస్తువులు, సేవలను పొందాలి. సమాచారం పొందే హక్కు, అవాంఛిత వ్యాపార కార్యకలాపాల నుంచి వినియోగదారులకు రక్షణ కల్పించేందుకు వస్తు నాణ్యత, బరువు, స్వచ్ఛత, పుష్టి, ప్రమాణం గురించి తెలియ జేయాలి. నాణ్యమైన సేవలు పొందే సమాచారాన్ని తెలుసుకునే హక్కు ఉంది. వస్తువులను, సేవలను ఎంపిక చేసుకునే హక్కు, వివిధ రకాల వస్తువులు, సేవలు పొందేటప్పుడు వాటి మధ్య రేటు తెలుసుకోవడం మంచిది. సముచిత రేటులో నాణ్యత, సేవలు పొందడం. ప్రాతినిధ్యం వహించే హక్కు, వినియోగదారుల ఆసక్తిని, వారి అవసరాలను సరైన వేదికలు, ఫోరంలలో వినిపించడం. వినియోగదారుల సంక్షేమార్థం ఏర్పాటుచేసిన వివిధ వేదికలలో ప్రాతినిధ్యం వహించడం. వినియోగ దారుల ఫోరంలో విజ్ఞప్తి చేయడం ద్వారా సేవాలోపాలు, వస్తు లోపాల నుండి పరిహారం పొందే హక్కు, వినియోగ దారులు మోసానికి గురైనప్పుడు ఫోరంలో కేసులు వేసి, తగిన పరిహారాన్ని పొందడం. వినియోగదారులు నిరంతరం తమ హక్కులను తెలుసుకుంటూ, తమ జ్ఞానాన్ని పెంచుకోవడం, నైపుణ్యాలను పెంపొందించుకోవడం ఎంతో అవసరం. గ్రామీణ ప్రాంతాలలో వినియోగ దారులు హక్కుల పట్ల అవగాహన లేక ఎంతో మోసపోతున్నారు. నూతన వ్యాపారాభివృద్ధి సంస్కరణల వల్ల ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో, ఈకామర్స్, టెలిషాపింగ్ విధానంలో వస్తువుల్ని కొనుగోలు చేస్తున్నారు. ప్రజలను మోసగించే సైబర్ నేరాలు దీని వల్ల చోటుచేసుకుంటున్నాయి. వినియోగదారులను తప్పుడు ప్రకటనలు, సందేశాలతో మోసగించడం పెరిగిపోతున్నది. దీంతో వినియోగదారుల హక్కుల రక్షణకోసం కొత్త చట్టాల ఆవశ్యకత ఏర్పడింది. 1986నాటి చట్టం స్థానంలో 2019లో మరో చట్టాన్ని రూపొందించారు. అది ఈ 2020 సంవత్సరంలో అమలులోకి వచ్చింది. వాణిజ్య వ్యాపారాల్లో, ప్రభుత్వ యంత్రాంగంలో, సేవా సంస్థల్లో పనిచేసే వారు





నిర్లక్ష్యంగా, మోస పూరితంగా వ్యవహరించినప్పుడు కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రపంచంలోని చట్టాలన్నింటి కన్నా మెరుగ్గా భారత దేశంలో తొలిసారి 1986లో వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టాన్నిరూపొందించారు. తక్కువ సమయంలో, అతి తక్కువ రుసుముతో, దళారుల ప్రమేయం లేకుండా జిల్లా, రాష్ట్ర, జాతీయ వినియోగదారుల ఫోరాల్ని, కమిషన్లను ఆశ్రయించి వ్యక్తిగతంగా సత్వర న్యాయం పొందే సౌలభ్యం దీని ద్వారా లభించింది. ఇప్పుడు సైబర్ నేరాల కారణంగా దాని స్థానంలో కొత్త చట్టాన్ని తెచ్చారు. ఈ నూతన చట్టాన్ని 2020 జూలై 20 నుంచి దేశవ్యాప్తంగా అమలు పరుస్తున్నారు. వినియోగదారులకు తక్కువ ఖర్చులో, ఇబ్బందులకు తావులేని రీతిలో, శీఘ్రంగా ఫిర్యాదులను పరిష్కరించే వెసులుబాటు కల్పించాలనే సంకల్పంతో దేశ వ్యాప్తంగా వేరువేరు స్థాయిలలో వినియోగదారు వేదికలను నెలకొల్పడం జరిగింది. వినియోగదారు రక్షణ చట్టంలోని 9వ సెక్షన్ మూడు అంచెల వివాద పరిష్కార సంస్థల ఏర్పాటుకు మార్గం సుగమం చేసింది. (ఎ) కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసే జాతీయ వినియోగదారు వివాదాల పరిష్కార సంఘం. ఈ కోర్టునే జాతీయ సంఘంగా వ్యవహరిస్తారు. (బి). కేంద్ర ప్రభుత్వం ముందస్తు అనుమతితో రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసే రాష్ట్ర వినియోగదారు పరిష్కార సంఘం. ఈ కోర్టునే రాష్ట్ర సంఘంగా కూడా వ్యవహరిస్తారు. (సి). రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఆ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోనూ ఏర్పాటు చేసే వినియోగదారు వివాదాల పరిష్కార వేదిక. ఈ కోర్టునే డిస్ట్రిక్ట్ ఫోరమ్‌గా కూడా వ్యవహరిస్తారు. ఈ ఏజెన్సీలన్నీ వాటి స్వభావం, అధికారాల పరంగా క్వాసీ జ్యుడీషియల్ యంత్రాంగంగా పని చేస్తాయి. జాతీయస్థాయిలో సెంట్రల్ కన్స్యూమర్ అథారిటీ అనే ప్రత్యేక వ్యవస్థను రూపొందించి తగిన విచారణాధికారాలు, విచక్షణాధికారాలు కల్పించారు. ఇందులో డైరెక్టర్ జనరల్ స్థాయి అధికారితో కూడిన కమిటీ ఉంటుంది. నేరాలకు పాల్పడినట్లు నిరూపితమైన వ్యక్తులపై, సంస్థలపై అవసరమైన చర్యలు తీసుకుంటారు. నూతన చట్టం ప్రకారం అరెస్టులు చేయించే అధికారం, మూడు సంవత్సరాల వరకు జైలు శిక్షను, పది లక్షల రూపాయల వరకూ జరిమానాను విధించే అధికారం సెంట్రల్ అథారిటీకి ఉంటుంది. జిల్లా కమిషన్లు ఇచ్చిన తీర్పులపై ఉన్నత రాష్ట్ర స్థాయి కమిషన్‌ను ఆశ్రయించేందుకు వ్యతిరేక పార్టీ కనీసం యాభైశాతం లేదా రూ.25వేలు రాష్ట్ర కమిషన్‌లో డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. గతంలో ఉన్న 30రోజులకు బదులుగా 45 రోజులుగా కాలవ్యవధిని నిర్ణయించారు. రాష్ట్ర కమిషన్‌లో ప్రెసిడెంట్‌తో పాటు విధిగా నలుగురు సభ్యులుండాలి. రెండు బెంచీలు నిర్వహించి వినియోగదారులకు సత్వర న్యాయం అందించేందుకు కృషిచేయాలి. ఈ మేరకు రాష్ట్రాలను కేంద్రం ఆదేశించింది. భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో అధ్యక్షులు, సభ్యుల నియామకం కాలాన్ని ఐదేండ్లకు బదులు నాలుగేండ్లకు కుదించారు. గరిష్ఠవయస్సు 65 ఏండ్లుగా నిర్ణయించారు. రాష్ట్ర లీగల్ సెల్ అథారిటీ ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కుల పరిరక్షణ గురించి విస్తృతంగా ప్రచారం చేయాలి. నూతన వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టంపై సమగ్ర అవగాహన కల్పించేందుకు పాఠశాలల్లో, కళాశాల, విశ్వవిద్యాలయాల్లో పాఠ్య పుస్తకాల్లో, పాఠ్యాంశాల్లో వినియోగదారుల విద్య, చట్టం ప్రాధాన్యం, అమలుపై గురించి తెలియ జేయాలి. ●

24-12Pg5.qxd:24-12Pg5.qxd 1/1/02 6:08 AM Page 1



# ముగ్గురు ఖలిస్తానీ మిలిటెంట్ల ఎన్‌కౌంటర్



## పంజాబ్-యుపి పోలీస్ జాయింట్ ఆపరేషన్

**ఛండీఘర్, డిసెంబరు 23:** పంజాబ్‌లోని గురుదాస్‌పూర్ పోలీస్ స్థావరాలపై దాడులకు పాల్పడినట్లు అనుమానిస్తున్న ఖలిస్తానీ ఉగ్రవాదులు ముగ్గురు పోలీస్ ఎన్‌కౌంటర్‌లో హతం అయ్యారు. యుపి, పంజాబ్ పోలీసుల జాయింట్‌ఆపరేషన్‌లో ఫిలిభిత్‌వద్ద వీరున్నట్లు గుర్తించి చుట్టుముట్టారు. ఆపై వీరు కాల్పులు జరపడంతో ఎదురుకాల్పుల్లో వీరుముగ్గురు చనిపోయారని యుపి పోలీస్‌ప్రకటించింది. రెండు ఎకె47 తుపాకులు, రెండు గ్లోక్ పిస్టళ్లు, భారీ ఎత్తున ఆయుధసామగ్రి వారినుంచి పట్టుకున్నట్లు తెలిపారు. చనిపోయిన ముగ్గురుని వారిందర్‌సింగ్ అలియాస్ రవి, భైని బనియా మొహల్లాకు చెందిన గుర్విందర్‌సింగ్, కాలనౌర్ లోని షుర్‌ఖుర్ద్ ప్రాంతానికి చెందిన జాషాన్ ప్రీత్‌సింగ్ అలియాస్‌ప్రతాప్‌సింగ్ అని గుర్తించారు. ఈ మాడ్యూల్‌నుఖలిస్తాన్ జిందాబాద్ ఫోర్స్ పర్యవేక్షిస్తోంది. ఆ సంస్థ చీఫ్ రంజీత్ సింగ్ నీతా గ్రీస్‌లో స్థిరనివాసం ఉంటూ అక్కడి నుంచి కార్యకలాపాలు పర్యవేక్షిస్తున్నాడు. జస్విందర్‌సింగ్ మన్ను కూడాఅగ్వాన్ గ్రామానికి చెందినవాడే అయితే గ్రీస్ వేదికగా వ్యూహాలు అమలుచేస్తున్నాడు.

ఈనెల 18వ తేదీ గురుదాస్‌పూర్‌జిల్లాలోని కాలానౌర్ పోలీస్ స్టేషన్‌పై గుర్తుతెలియని దుండగులు బక్షివాలా పోలీస్ పోస్టుపై చేతిగ్రేనేడ్ ఒకటి విసరడంతో ఉద్రిక్తతలు చెలరేగాయి. ఈ సంఘటనకు తామే బాధ్యులమంటూ కెజడ్‌ఎఫ్ సోషల్‌మీడియా వేదికగా ప్రకటించుకుంది. పంజాబ్ డిజిపి గౌరవ్ యాదవ్‌మాట్లాడుతూ ముగ్గురు సభ్యులు పోలీస్ పార్టీపై కాల్పులు జరపడంతో ఇక ప్రతిగా కాల్పులు జరపకతప్ప లేదన్నారు. తమకు అందిన సమాచారాన్ని వెంటనే యుపి పోలీస్‌లకు చేరవేసామని, జాయింట్ ఆపరేషన్ నిర్వహించి ముగ్గురినీ హతమార్చినట్లు తెలిపారు. ఈ సంఘటన వివరాలను బోర్డర్‌రేంజి డిఐజి సతీందర్‌సింగ్ మాట్లాడుతూ నిందితులు యుపికి పరారయి అక్కడ ఫిలిబిత్‌లో తలదాచుకుంటున్నట్లు తేలిందన్నారు. గురుదాస్‌పూర్‌పోలీసులు వెంటనే ఫిలిభిత్‌పోలీసులకు సమాచారం ఇచ్చారన్నారు. వెనువెంటనే గురుదాస్‌పూర్‌నుంచి పిలిభిత్‌కువెళ్లి జాయింట్ ఆపరేషన్ నిర్వహించామన్నారు. కాల్పులు ఎదురుకాల్పుల్లో ముగ్గురికీ తీవ్ర గాయాలయ్యాయని వారిని వెంటనే సిహెచ్‌సి పురాన్‌పూర్‌కు తరలించామని అక్కడ మృతిచెందినట్లు తేలిందన్నారు.

గురుదాస్‌పూర్ ఎస్‌ఎస్‌పి హరిష్ దాయమా మాట్లాడుతూ తదుపరి దర్యాప్తును వేగవంతం చేసామని, ఈ టెర్రర్ మాడ్యూల్‌లోని అందరిని పట్టుకుంటామన్నారు. రానున్న కాలంలో మరిన్ని అరెస్టులు, గాలింపులు ఉంటాయన్నారు. బిఎన్‌ఎస్ పరిధిలో సెక్షన్ 109, 324(4), ఆయుధ చట్టం సెక్షన్ 4(5)పరిధిలో కాలనౌర్‌లో కేసులునమోదు చేసామన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాల చట్టాన్ని కూడా నమోదుచేసినట్లు తెలిపారు. గతనెలలోనే రాష్ట్రంలోని విభిన్న పోలీసు స్టేషన్లపరిధిలో పేలుళ్లు సంభవించాయి. ఈపేలుళ్ల నిందితులను కూడా గుర్తించామని, ఐదు చోట్ల జరిగిన పేలుళ్లలో గుర్తించినవారిని అరెస్టుచేసామని, మరో రెండుకేసులు దర్యాప్తు కొనసాగుతున్నదన్నారు.

# హసీనాను అప్పగించండి



## భారత్‌కు దౌత్యపరంగా లేఖ ఇచ్చిన బంగ్లాదేశ్

**ఢాకా, డిసెంబరు 23:** దేశంలోని తాత్కాలిక ప్రభుత్వం తమ మాజీ ప్రధాని షేక్ హసీనాను తమకు అప్పగించాలని వివరిస్తూ దౌత్యపరమైన లేఖను భారత్‌కు అందచేసింది. 77 ఏళ్ల హసీనా గత ఆగస్టు ఐదో తేదీనుంచి భారత్‌లోనే నివసిస్తున్నారు. విద్యార్థులు ఉవ్వెత్తున నిర్వహించిన నిరసనలతో ఆమె ప్రధాని పదవికి రాజీనామా చేసి 16 ఏళ్ల ప్రధాన మంత్రిత్వానికిసైతం గుడ్‌బై చెప్పి భారత్‌కు వచ్చేసారు. బంగ్లాదేశ్‌లోని అంత ర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ ఇప్పటికే హసీనా, మరికొందరు కేబినెట్ మంత్రులు, సలహాదారులు, మిలిటరీ, సివిల్ అధికారుల కోసం లుక్‌ఔట్ నోటీసులు జారీచేసింది. మానావాళిపై జరిగిన నరమేధంలో వీరందరికి ప్రమేయం ఉందంటూ లుకౌట్ నోటీసులు జారీచేసింది. న్యాయప్రక్రియను కొనసాగించేందుకు హసీనాను తమ దేశానికి పంపించాలని ఇప్పటికే మౌఖిక విజ్ఞపినతని పంపించామని, విదేశాంగ సలహాదారు తౌహిద్ హుస్సేన్ మీడియాకు తెలిపారు. అంతకుముందు హోంశాఖ సలహాదారు జహంగీర్ ఆలమ్ మాట్లాడుతూ తమ కార్యాలయం ఇప్పటికే విదేశాంగశాఖకు లేఖను ఇచ్చిందని, ఉద్వాసనకు గురయిన ప్రధాని హసీనాను భారత్‌నుంచి రప్పించాలని కోరినట్లు తెలిపారు. ప్రస్తుతం ఈప్రక్రియ కొనసాగుతున్నదని హసీనాను దేశానికి రప్పించేందుకే తమవంతు ప్రయత్నాలుచేస్తున్నట్లు తెలిపారు. బంగ్లాదేశ్ భారత్‌ల మధ్య ఈఒప్పందం ఇప్పటికీ కొనసాగుతోందని, అందువల్లనే హసీనాను భారత్‌నుంచి తమ దేశానికి రప్పించగలమని ఆయన ధీమా వ్యక్తంచేసారు.

తాత్కాలిక ప్రభుత్వం 100 రోజులు పూర్తయిన సందర్భంగా బంగ్లాదేశ్ ముఖ్య సలహాదారు మహ్మద్‌యూనస్ మాట్లా డుతూ హసీనాను భారత్‌కు అప్పగించాలని ఒత్తిడి తెస్తామని ప్రకటించారు. ప్రతి హత్యకు మేం న్యాయం చేయాల్సిన బాధ్యత ఉన్నదని, ఏకపక్ష పోకడలతో పాలనచేసిన షేక్ హసీనాను తమకు అప్పగించాలని భారత్‌ను ఒత్తిడిచేస్తామని వెల్లడించిన సంగతి తెలిసిందే. యూనస్ బాధ్యతలు స్వీకరించినతర్వాత ఆయన మీడియాతో మాట్లాడుతూ 1500 మంది ఇప్పటివరకూ చనిపోయారని, 19,931మంది ఇతరులు కూడా తీవ్ర గాయాలపాలయ్యారని అన్నారు.



# బుల్లెట్‌రైలుకంటే వేగంగా దూసుకు పోతున్న ద్రవ్యోల్బణం

## మోడీ సర్కారుపై జైరామ్‌రమేష్ ధ్వజం

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** దేశంలో నిత్యావసరాల ధరలు భారీ స్థాయిలోపెరుగుతున్నాయని ఇందుకు మోడీప్రభుత్వ విధానాలే కారణమనికాంగ్రెస్ ఆరోపించింది. మోడీ ప్రభుత్వం ప్రకటించిన బుల్లెట్‌ట్రైన్ ఇంకా రాకపోయినా ద్రవ్యోల్బణం మాత్రం ఆరైలుకన్నా వేగంగా దూసుకుపోతోందని పార్టీ ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్ అన్నారు. దీనివల్ల సామాన్యుడి నడ్డి విరుగుతోందని ఈవిషయంపై ప్రజలకు సమాధానాలు చెప్పాలని పార్టీతరపున డిమాండ్ చేసారు. గడచిన పదిన్నరేళ్లలో ద్రవ్యోల్బణం రెండుమూడు రెట్లు పెరిగిందని, కూరగాయలు వంటనూనె, నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యులకు అందుబాటులో లేకుండా పోతున్నాయని అన్నారు. మోడీ ప్రభుత్వంలో ప్రతి ఒక్కటీ ఖరీదైపోతోందని టమాటాలనుంచి ఆలుగడ్డలవరకూ నూనెలు పాలు సామాన్యులకు దూరం అవుతున్నాయని జైరామ్ రమేష్ అన్నారు. మోడీ హామీ ఇచ్చిన అచ్ఛేదిన్ ఇవేనా అని ఎక్స్‌వేదికగా కేంద్రాన్ని ప్రశ్నించారు. ప్రజలు సమాధానం కోరుతున్నారన్నారు.

# బంగ్లా పాక్‌లమధ్య బలపడుతున్న బంధం



## చిట్టగాంగ్ రేవుకు చేరుతున్న పాక్ నౌకలు

**ఢాకా, డిసెంబరు 23:** షేక్ హసీనా పదవి కోల్పోయిన తర్వాత తాత్కాలిక సారథి నేతృత్వంలోని బంగ్లాదేశ్ విదేశాంగ విధానంలో మార్పు భారీగా కనిపిస్తోంది. భారత్‌కు దూరం జరుగుతూ పాకిస్థాన్ అనుకూల వైఖరితో ముందుకు వెళుతోంది. రెండు దేశాల మధ్య వాణిజ్యబంధం బలపడుతోంది. దానిలో భాగంగానే 53 ఏళ్లలో తొలిసారి గతనెల పాక్‌నుంచి నేరుగా బంగ్లాకు తొలి కార్గోషిప్ రాగా ఆదివారం మరో సరకురవాణా నౌక చిట్టగాంగ్‌పోర్టుకు చేరుకుంది. పనామా జెండాతో ఉన్న ఆ రెండో నౌక 811 కంటైనర్లలో సోడా యాష్; మార్బుల్ బ్లాక్, ముడివస్త్రాలు, షుగర్, ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల వంటి వాటిని మోసుకొచ్చిందని తేలింది ఈజిప్టులో పాక్‌ప్రధాని షహబాజ్‌షరీఫ్ బంగ్లా తాత్కాలిక సారథి మహ్మద్‌యూనస్ భేటీ జరిగిన గంటల వ్యవధిలోనే ఈ పరిణామం సంభవించింది. రెండుదేశాల మధ్య సంబంధాలు బలోపేతం చేసుకోవాలని ఇద్దరు నేతలు భేటీలో నిర్ణయించినట్లు తేలింది. బంగాళా ఖాతంలోని చిట్టగాంగ్‌పోర్టు ఎంతో కీలకమైనది. హసీనా నాయకత్వంలో గత బంగ్లా సర్కార్‌తో ఉన్న మైత్రికారణంగా ఆపోర్టు కార్యకలాపాలపై భారత్ ఓ కన్నేసి ఉంచేది. దానివల్లనే 2004లో 1500 బాక్సుల చైనా ఆయుధాలను స్వాధీనంచేసుకోగలిగింది.

ఆ సరకు రవాణా వెనక పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ సూత్రధారి అని వాటిని భారత్ లోని ఉగ్రసంస్థ ఉల్ఫాకు అందించడంకోసమనే ఆరోపణలు వచ్చాయి. ఇపుడు చిట్టగాంగ్ మోంగ్లా పోర్టులు వినియోగించేందుకు వీలు కల్పించేలా రెండుదేశాలమధ్య ఉన్న షిప్పింగ్ ఒప్పందాన్ని యూనస్ సర్కారు సమీక్షిస్తోంది. హసీనా ప్రభుత్వం ఉన్నపుడు పాక్‌కార్గోను భౌతికంగా తనిఖీ చేయాలనే నిబంధన ఉండేది. ప్రస్తుత ప్రభుత్వం ఆనిబంధన తొలగించింది. దాంతో కార్గో తరలింపు పాక్‌నౌకలకు సులువవుతోంది. అప్పట్లో పాక్‌నుంచి వచ్చే సరకు మలేషియా, సింగపూర్, శ్రీలంకల్లో అన్‌లోడ్‌చేసేవారు. తర్వాత ఆలోడ్‌ను వేరే నౌకల్లోకి ఎక్కించి బంగ్లాకు పంపేవారు. ప్రస్తుత నిబంధనలు సడలించడంతో సరకు రవాణా ముసుగులో ఈశాన్య రాష్ట్రాల్లోని వేర్పాటు గ్రూపులకు ఆయుధాలు అందవచ్చన్న అనుమానాలున్నాయి. బెంగాల్‌లోని శాంతినికేతన్‌లో ప్రతి ఏటా పౌస్ మేళా నిర్వహిస్తారు. దానికి మనదేశం వ్యాపారులు, బంగ్లా, నేపాల్, భూటాన్ వ్యాపారులు స్టాల్స్ ఏర్పాటుచేస్తారు. ఈసారి వాటికోసం ఎవరూ బంగ్లా వ్యాపారులు దరఖాస్తులు చేసుకోలేదు. 1892లో రవీంద్రనాథ్ ఠాగూర్ తండ్రి దేవేంద్రనాథ్ ఈమేళానుప్రారంభించారు. తర్వాత శాంతినికేతన్ ట్రస్ట్ ఈ మాసం నిర్వహిస్తోంది. వారంరోజులుజరిగే ఈమేళాలో సుమారు 20 లక్షలమంది సందర్శకులువస్తారు. బంగ్లాలో ప్రచురించిన పుస్తకాలు, అక్కడి చీరెలు, ఇతర దుస్తులను ఈస్టాల్స్‌లో ప్రదర్శిస్తారు. గతంలో పాక్,బంగ్లా, ఒకేదేశంగా ఉండేవి. నాటి పశ్చిమ పాకిస్థాన్ అణచివేతలను భారత్ సాయంతో ఎదిరించిన తూర్పు పాకిస్థాన్ 1971లో బంగ్లాదేశ్‌గా ఆవిర్భవించింది.

# ట్రంప్ కార్యవర్గంలో మరో భారతీయుడు!



**శాన్‌ఫ్రాన్సిస్కో, డిసెంబరు 23:** అమెరికాకు త్వరలో అధ్యక్షబాధ్యతలు స్వీకరిస్తున్న డొనాల్డ్ ట్రంప్ ఈసారి తన కార్యవర్గంలో భారత అమెరికన్లకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. పలువురు భారత సంతతికిచెందిన నేతలకు కీలక బాధ్యతలు అప్పగించినట్రంప్ తాజాగా తన పాలకవర్గంలో మరో భారత అమెరికన్ వ్యాపారవేత్తకు చోటుకల్పించారు. కృత్రిమ మేధపై వైట్‌హౌస్ సీనియర్ పాలసీ అడ్వయిజర్గా వెంచర్ క్యాపిటలిస్ట్ శ్రీరామ్‌కృష్ణన్‌ను నియమిస్తున్నట్లుప్రకటించారు.

వైట్‌హౌస్ ఆఫీస్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పాలసీలో సీనియర్ సలహాదారుగా శ్రీరామ్ కృష్ణన్ పనిచేస్తారు. శ్వేతసౌధం ఎఐ క్రిప్టో జార్ డేవిడ్ ఓ శాక్స్‌తో కలిసి ఆయన పనిచేస్తారు. కృత్రిమ మేధతో అమెరికన్ న్యాకత్వాన్ని మరింత ముందుకు తీసుకెళతారని ట్రంప్ తెలిపారు. శ్రీరామ్‌కృష్ణన్ స్పందిస్తూ అధ్యక్షుడికి తన కృతజ్ఞతలు తెలిపారు.

తమిళనాడు చెన్నైలో జన్మించిన శ్రీరామ్ కృష్ణన్ అన్నా యూనివర్సిటీలో ఇంజనీరింగ్ పూర్తి చేసారు. 2007లో మైక్రోసాఫ్ట్‌లో ప్రోగ్రామ్ మేనేజర్‌గా తన కెరీర్ ఆరంభించారు. ఆతర్వాత ఫేస్‌బుక్ యాహూ ట్విటర్ స్నాప్ వంటిసంస్థల్లో పనిచేసారు. 2022లో ఎలాన్ మస్క్ ట్విట్టర్‌ను కొనుగోలుచేసిన సమయంలో కృష్ణన్ అక్కడే ఉన్నారు. ఆసమయంలో సంస్థకానున్న సిఇఒగా కృష్ణన్ వస్తారన్న ప్రచారంకూడా జరిగింది.

# అసద్ నుంచి విడాకులు కోరిన భార్య



**డమాస్కస్, డిసెంబరు 23:** తిరుగుబాటు దారులు మొత్తం దేశాన్ని అక్రమించుకోవడంతో అధ్యక్షుడు బషర్ అల్ అసద్ సిరియాను వీడి రష్యాలో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. ఈ తరుణంలో అసద్ వ్యక్తిగత జీవితంగురించి ఆసక్తికర అంశాలు వెలుగులోకి వచ్చాయి. అసద్‌నుంచి ఆయన భార్య విడాకులు కోరినట్లు తెలుస్తోంది. అసద్‌భార్యపేరు అస్మా ఇంగ్లండ్ రాజధాని లండన్‌లో సిరియన్ తల్లితండ్రులకు జన్మించిన ఆమె అక్కడే పెరిగారు. 2000వ సంవత్సరంలో 25 ఏళ్లవయసులో సిరియాకు వచ్చారు. ఆ ఏడాదే అసద్‌ను వివాహంచేసుకున్నారు. తర్వాతనుంచి ఆదేశ మొదటి మహిళగా కొనసాగారు. ఇటీవలే అధికారం కోల్పోయిన అసద్ కుటుంబంతో సహా రష్యాలో ఆశ్రయం పొందుతున్నారు. ఈ తరుణంలో అస్మా భర్తనుంచి విడాకులు కోరుతూ రష్యాకోర్టులో దరఖాస్తు చేసుకున్నారు. తిరిగి లండన్‌కు వెళ్లిపోయేందుకు ప్రత్యేక అనుమతి కోరినట్లు తెలుస్తోంది. ఆమె అభ్యర్థనను రష్యా అధికారులు పరిశీలిస్తున్నారు. మాస్కోలోఆశ్రయం పొందడం ఇష్టంలేక ఈ విడాకులు ప్రస్తావించినట్లు ప్రచారం జరుగుతోంది. 24 ఏళ్లపాటు సిరియాను పాలించిన అసద్ పాలన ముగిసింది. డమాస్కస్‌ను తిరుగుబాటుదళాలు ఆక్రమించుకున్న సమయంలోనూ తాను దేశాన్ని వీడి వెళ్లిపోవాలని అనుకోలేదని ఇటీవల ఆయన వెల్లడించిన సంగతి తెలిసిందే. రష్యా బేస్‌నుంచే పోరాటం చేయాలనుకున్నానని చెప్పారు. అయితే ఆసైనిక స్థావరంపై డ్రోన్ల దాడులు జరగడంతో రష్యా సైన్యం తనను సురక్షిత ప్రాంతానికి తరలించిందని అన్నారు.

# జీతాలకోసం ఎమ్మెల్యేల ఎదురుచూపులు

**శ్రీనగర్, డిసెంబరు 23:** జమ్ముకాశ్మీర్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పడి రెండునెలలైనా ఎమ్మెల్యేలకు ఇప్పటివరకూ తొలినెల జీతాలు రాలేదు. ఇదే విషయమై స్పీకర్ అబ్దుల్ రహీమ్‌రాథర్‌దృష్టికి వెళ్లడంతో ఎమ్మెల్యేల వేతనాలకు సంబంధించిన చట్టపరమైన నిబంధనలపై వివరణ కోరుతూ ఆయన జమ్ముకాశ్మీర్ ప్రభుత్వానికి అధికారికంగా లేఖరాసారు. ఈ అంశంపై తక్షణ స్పష్టత ఇవ్వాలని పార్లమెంటరీ వ్యవహారాలశాఖ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీని కోరారు. ప్రస్తుత నిబంధనలు సరిపోవని భావించినట్లయితే ఎమ్మెల్యేల జీతభత్యాలు పెంచే బిల్లును ప్రవేశపెట్టే అధికారం శాసనసభకు ఉంటుందని అధికారులు తెలిపారు. జమ్ముకాశ్మీర్‌పునర్వ్యవస్థీకరణ చట్టంప్రకారం జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ స్వంత చట్టాన్ని రూపొందించేవరకూ లెఫ్టినెంట్ గవర్నర్ విధిగా ఎమ్మెల్యేల జీతాలను నిర్ణయించాల్సి ఉంటుంది,

# పుణేలో ఫుట్‌పాత్‌పై దూసుకెళ్లిన డంపర్ లారీ

## నిద్రిస్తున్న పసిపిల్లలు సహా ముగ్గురు మృతి

**ముంబై, డిసెంబరు 23:** ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న వారిపైకి డంపర్ లారీ దూసుకెళ్లింది. ఇద్దరు పసిపిల్లలుసహా ముగ్గురు మృతి చెందారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. మద్యం మత్తులో డంపర్ లారీని నడిపిన డ్రైవర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. మహారాష్ట్రలోని పుణే జిల్లాలో ఈ సంఘటన జరిగింది. వాఘోలీలోని కేస్నంద్ ఫాటా సమీపంలో ఫుట్‌పాత్‌పై 12 మంది నిద్రించారు.

సోమవారం తెల్లవారుజామున మద్యం మత్తులో డంపర్ లారీని నడిపిన డ్రైవర్ వారి మీదుగా దూసుకెళ్లాడు. వీరిలో 9 మంది ఆ డంపర్ కింద నలిగిపోయారు. ఇద్దరు పసిపిల్లలుసహా ముగ్గురు మరణించారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు.

కాగా, ఈ ప్రమాదం గురించి తెలిసిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతులను 22 యేళ్ల విశాల్ వినోద్ పవార్, యేడాది వయసున్న వైభవి రితేష్ పవార్, రెండేళ్ల వయసున్న వైభవ్ రితేష్ పవార్‌గా గుర్తించారు. గాయపడిన ఆరుగురిని సాసూన్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని పోలీసు అధికారి తెలిపారు. మద్యం మత్తులో డంపర్‌లారీని నడిపిన 26 యేళ్ల డ్రైవర్ గజానన్ శంకర్ టోత్రేను అరెస్టు చేసినట్లు చెప్పారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# నేడు సీమ మీదుగా క్రిస్మస్ ప్రత్యేక రైలు సర్వీసులు

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 23,ప్రభాతవార్త:** క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే శాఖ రాయలసీమ జిల్లాల మీదుగా బెంగళూరు- గుల్బర్గా- బెంగళూరుల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెంగళూరు నుంచి గుల్బర్గా వెళ్లే నెంబర్ 06589ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 24న రాత్రి 9.15గంటలకు బెంగళూరు నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 7.40గంటలకు గుల్బర్గా చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో గుల్బర్గా నుంచి బెంగళూరు వెళ్లే నెంబర్ 06590ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 25న బుధవారం ఉదయం9.35గంటలకు గుల్బర్గా నుంచి బయలుదేరి అదేరోజు రాత్రి 8గంటలకు బెంగళూరు చేరుకుంటుందన్నారు. ఈ రైలు మార్గమధ్యలో యలహంక, ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు, ఆదోని, రాయచూరు, యాద్గీర్, షాహాబాద్ స్టేషన్లలో నిలుస్తాయి.

# ఏరియల్ లైట్ షోలో పరస్పరం ఢీకొన్న డ్రోన్లు!

## ఫ్లోరిడా క్రిస్మస్ వేడుకల్లో ఊహించని ప్రమాదం



**వాషింగ్టన్, డిసెంబరు 23:** క్రిస్మస్ వేడుకల సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో ఊహించని ప్రమాదం జరిగింది. వేడుకల్లో భాగంగా నిర్వహించిన ప్రదర్శనలో డ్రోన్లు పరస్పరం ఢీకొన్న ఘటన అమెరికాలోని ఫ్లోరిడాలో చోటుచేసుకుంది. అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం.. క్రిస్మస్ వేడుకల్లో భాగంగా ఫ్లోరిడాలోని ఇయోలా సరస్సుపై పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఏరియల్ లైట్ షోలో భాగంగా డ్రోన్ల ప్రదర్శన సైతం ఏర్పాటు చేశారు. దీంతో వాటిని చూడడానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చారు. ప్రదర్శన జరుగుతున్న సమయంలో అనుకోకుండా గాలిలో ఎగురుతున్న వందలకొద్దీ డ్రోన్లు పరస్పరం ఢీకొట్టుకున్నాయి. అవి వేగంగా వచ్చి కార్యక్రమాన్ని తిలకిస్తున్న ప్రేక్షకులపై పడడంతో ఏడేళ్ల బాలుడితోపాటు పలువురు గాయాలపాలయ్యారు. గాయపడిన పిల్లాడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు స్థానిక వార్తా సంస్థలు వెల్లడిస్తున్నాయి. డ్రోన్లుకూలిపోతున్న దృశ్యాన్ని ఓ నెటిజన్ సోషల్ మీడియా 'ఎక్స్'లో పోస్టు చేయడంతో వైరల్‌గా మారింది. ఓర్లాండో సిటీ భాగస్వామ్యంతో స్కై ఎలిమెంట్స్ సంస్థ డ్రోన్ల ప్రదర్శనను నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు. ఈకార్యక్రమానికి ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్ఎఎ) అనుమించిందని తెలిపారు. ప్రమాదానికి గల కారణాలు ఏమై ఉంటాయి అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.

# మాజీ ఐఎఎస్ పూజా ఖేడ్కర్‌కు ఢిల్లీ హైకోర్టు షాక్



**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** మాజీ ఐఎఎస్ ప్రొబేషనరీ అధికారిణి పూజా ఖేడ్కర్‌కు ఢిల్లీ హైకోర్టు షాక్ ఇచ్చింది. ఆమెపై నమోదుచేసిన ఫోర్జరీ కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని ఖేడ్కర్ దాఖలుచేసిన పిటిషన్‌ను సోమవారం ఢిల్లీ హైకోర్టు కొట్టివేసింది. పూజాఖేడ్కర్ ముందస్తు బెయిల్‌ను తిరస్కరిస్తూ ఆమెను అరెస్టుచేయకుండా ఆగస్టులో ఇచ్చిన మధ్యంతర రక్షణను కూడా రద్దుచేస్తున్నట్లు వెల్లడించింది. ఖేడ్కర్ నకిలీపత్రాలు ఉపయోగించి ఐఎఎస్ క్లియర్‌చేసినట్లు బలమైన ఆధారాలున్నాయని సర్టిఫికేట్ వెరిఫికేషన్ సమయంలో సమర్పించిన రిజర్వేషన్లకు ఆమె అర్హురాలు కాదని న్యాయస్థానంపేర్కొంది. ఖేడ్కర్ తన చర్యలతో ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన పనరీక్షల్లో ఒకటైన యుపిఎస్‌సీ వ్యవస్థనే తారుమారుచేయడానికి ప్రయత్నించారని ఇపుడు ముందస్తు బెయిల్ మంజూరుచేస్తే దర్యాప్తును సైతం ప్రభావితంచేసే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తంచేసింది. ఈకేసులో దర్యాప్తు పరిధిని విస్తృతంచేయాలని న్యాయబద్ధంగా విచారణ జరపాలని దర్యాప్తుసంస్థను ఆదేశించింది. పుణెలో ట్రైనీ సహాయ కలెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న సమయంలో పూజా ఖేడ్కర్‌పై అధికార దుర్వినియోగంతోపాటు యుపిఎస్సీలో తప్పుడు అఫిడవిట్‌పత్రాలు సమర్పించారనే అరోపణలు వచ్చాయి.

ఈవ్యవహారంపై దర్యాప్తు చేసినయుపిఎస్సీ ఆమెను ముస్సోరిలోని లాల్‌బహదూర్‌శాస్త్రి జాతీయ అకాడమీకి తిరిగి రావాలని ఆదేశించింది. నకిలీపత్రాలతో పరీక్షను క్లియర్ చేసినట్లు గుర్తించిన యుపిఎస్‌సీ వివరణ ఇవ్వాలని షోకాజ్ నోటీసులిచ్చింది. ఆమెపై ఫోర్జరీ కేసు నమోదుచేయడంతో పాటు అభ్యర్థిత్వాన్ని రద్దుచేసింది. దీనితో ఆమె హైకోర్టును ఆశ్రయించారు. తాను ఏపత్రాలను ఫోర్జరీ చేయలేదని తెలిపారు. యుపిఎస్సీకి తనపై అనర్హత వేటువేసే అధికారం లేదని వాదించారు.

# హెజ్‌బొల్లా చుట్టూ కృత్రిమ ప్రపంచం సృష్టి




**జెరూసలేం, డిసెంబరు 23:** లెబనాన్‌లో హెజ్‌బొల్లాను అంతం చేయడానికి ఇజ్రాయెల్ దాదాపు పదేళ్ల క్రితమే పక్కా ప్రణాళికను సిద్ధం చేసుకొందట. అందులో భాగంగా ఆ గ్రూపు చుట్టూ ఏకంగా ఓ కృత్రిమ ప్రపంచాన్నే సృష్టించిందట. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ నిఘా విభాగంలో పనిచేసి ఇటీవల రిటైరైన ఇద్దరు అధికారులు స్వయంగా వెల్లడించారు. దీంతో హెజ్‌బొల్లాపై వాకీటాకీల ఆపరేషన్‌కు సంబంధించి మరిన్ని కీలక విషయాలు బయటకొచ్చాయి. తాము లక్ష్యాలకు గురిపెట్టి యేళ్ల తరబడి సిద్ధమైనట్లు పేర్కొన్నారు. అమెరికాలోని ఓ ఛానెల్ నిర్వహించిన 60 మినిట్స్ కార్యక్రమంలో ఈ విషయాలను వెల్లడించారు. పేలుడు పదార్థాలు నింపిన వాకీటాకీలను హెజ్‌బొల్లా కేడర్‌లోకి చొప్పించాలన్న ప్లాన్ దాదాపు 10 యేళ్ల క్రితమే ఊపిరి పోసుకొందని వారిలో ఒక ఏజెంట్ తెలిపాడు. ఇజ్రాయెల్ నుంచి తాము వాకీటాకీలు కొంటున్నామన్న విషయాన్ని అసలు హెజ్‌బొల్లా గ్రహించలేకపోయిందన్నారు. ఆ సంస్థ చుట్టూ ఏకంగా కృత్రిమ ప్రపంచాన్నే సృష్టించినట్లు పేర్కొన్నారు. ఇక పేలుడు పదార్థాలు అమర్చిన పేజర్లను కూడా హెజ్‌బొల్లాలోకి చేర్చే పనిని 2022లోనే మొదలు పెట్టామన్నారు. తైవాన్ నుంచి ఆ సంస్థ కమ్యూనికేషన్ పరికరాలు కొనాలని నిర్ణయించగానే.. ఒక్కసారిగా మొస్సాద్ అప్రమత్తమైంది. తాము మిలిటెంట్ గ్రూప్‌నకు అంటగట్టాల్సిన పేజర్ల సైజును.. తగిన మొత్తంలో పేలుడు పదార్థాలు అమర్చేలా స్వల్పంగా పెద్దగా ఉండేటట్లు చూసుకొంది. అది కేవలం దానిని వాడే హెజ్‌బొల్లా ఫైటర్‌ను మాత్రమే గాయపరిచేలా పలుమార్లు డమ్మీలను పరీక్షించింది. ఆ పేజర్లలో ఎలాంటి రింగ్‌టోన్ మోగితే తక్షణమే దానిని జేబులోంచి తీసి లిఫ్ట్ చేస్తారనే దానిపైనా ప్రయోగాలు చేసింది. హెజ్‌బొల్లాతో ఆ పేజర్లను కొనుగోలు చేసేందుకు ఒప్పించేలా యూట్యూబ్‌లో వాణిజ్య ప్రకటనలను ఇవ్వడం మొదలుపెట్టింది. ఈ సరికొత్త పేజర్లు డస్ట్‌ప్రూఫ్, వాటర్ ప్రూఫ్, లాంగ్ బ్యాటరీ లైఫ్‌ను ఇస్తాయని నమ్మబలికింది.

# పర్భణీ దళితుని కస్టడీ హత్య పోలీసులదే!: రాహుల్

**ముంబయి, డిసెంబరు 23:** మహారాష్ట్ర పోలీసులపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలతో ధ్వజమెత్తారు. పర్భణీలో జరిగిన అల్లర్లలో అరెస్టయిన వ్యక్తి మరణించడానికి పోలీసులే కారణమంటూ ఆయన ఆరోపించారు. ఆతడు ఒకదళితుడని రాజ్యాంగాన్ని పరిరక్షిస్తున్న ఆ వ్యక్తిని హత్యచేసారంటూ కీలక వ్యాఖ్యలు చేసారు. మహారాష్ట్రలోని పర్భణీలో సిమెంట్‌తో తయారుచేసిన రాజ్యాంగ ప్రతినమూనాను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసంచేసారు. దీనితో అల్లర్లు చెలరేగాయి. ఈ ఘటనకు సంబంధించి ఒక వ్యక్తిని పోలీసులు అరెస్టుచేసారు. అయినా నిరసనలు ఆగలేదు. పరిస్థితులు ఆందోళనకరంగా మారాయి. హింసాకాండకు పాల్పడ్డారని 50 మందిని పోలీసులు అరెస్టుచేసారు. వీరిలో న్యాయవిద్య చదువుతున్న సోమ్‌నాథ్ సూర్యవంశీ కూడా ఉన్నారు. కస్టడీలో ఉన్న ఆతడికి ఛాతిలో నొప్పిరావడంతో ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆతడుమృతిచెందాడు. తాజాగా బాధిత కుటుంబాన్ని రాహుల్ పరామర్శించి ఇది పోలీసులు చేసిన హత్యేననిఆరోపించారు. సోమ్‌నాథ్‌ది కస్టోడియల్ డెత్ పోలీసులే ఆతడిని చంపేసారు. ఆతడు రాజ్యాంగాన్ని పరిరక్షిస్తున్నాడని ఆ వ్యక్తిని హత్యచేసారు. అసెంబ్లీలోనూ సిఎం ఫడ్నవిస్ ఈఘటనగురించి అవాస్త వాలు మాట్లాడారు. రాజ్యాంగాన్ని నాశనం చేయడమే ఆర్ఎస్ఎస్ సిద్ధాంతం. దీనికి సీఎం ఫడ్నవిస్ కూడా బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

24-12Pg6exHMNWJQE.qxd:24-12Pg6exHMNWJQE.qxd 1/1/02 6:56 AM Page 1






శ్రీకాళహస్తీశ్వరాలయంలో దళారులకు చెక్‌పెడుతూ గేట్లకు బీగాలు తగిలించిన దృశ్యం

## ధనుర్మాసం అభిషేకాలకు రద్దీ: కొత్త సంస్కరణలకు శ్రీకారం

**శ్రీకాళహస్తి,డిసెంబరు 23 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిటలాడింది.ఆలయం నిత్యకళ్యాణం పచ్చతోరణంలా మారింది. ధనుర్మాసం సందర్భంగా ఆలయంలో రద్దీ చోటు చేసుకుంది.ముఖ్యంగా సోమవారం అభిషేకాలకు సంబంధించి మొదటి రెండు కాలాల్లో భక్తులకు అనుమతి లేదు కాబట్టి మూడవ కాలం అభిషేకానికి లెక్కకు మించి భక్తులు హాజరు కావటంతో రెప్పపాటు దర్శనానికి పరిమితమౌతున్నారు. ఉదయం నుంచి భక్తుల సంబరం కనబడింది. ఉదయం నుంచి ఆలయంలో స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పునీతం కాగా,రాహుకేతుదోష నివారణ పూజలతో ఉపశమనం కల్గింది.ఆలయానికి వచ్చిన భక్తులకు సుదర్శనం కోసం ఇఒ టి.బాపిరెడ్డి కొత్త సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. దళారులను అరికట్టుటకు సంస్కరణలు అమలు చేస్తున్నారు.దాంతో సిబ్బంది పరుగులు తీస్తున్నారు. ఆలయాధికారులు అందించిన సమాచారంమేరకు స్వామి అమ్మవార్లకు అభిషేకాలు ఒకే కాలంలో 128 జరిగాయి.సాయంత్రం మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 42 జరిగినట్లు వివరించారు. రాహుకేతు దోష నివారణ పూజలు 4వేలు జరిగాయి. ప్రత్యేక దర్శనం టిక్కెట్లు 5వేలు విక్రయించారు.

**మృత్యుంజయునికిషోడశాభిషేకాలు:** ఈ నేపథ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడశాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పచ్చకర్పూరంతో అభిషేకాలు నిర్వహించారు.ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనంతరం పలు రకాల సుగంధ పరిమళపుష్పాలు,గజమాలలు, వెండి నాగాభరణలతోశోభాయమానంగా అలంకరించి ధూప, దీప నైవేద్యాలను మహామంగళ హారతులిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.ఏర్పాట్లను ఆలయఇఒ టి. బాపిరెడ్డి,డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఎఇఒ లోకేష్‌రెడ్డి,టెంపుల్‌ఇన్స్పెక్టర్ హరియా దవ్, ఎస్ఓనాగభూషణం యాదవ్ పర్యవేక్షించారు.

## 17 కేజీల గంజాయి స్వాధీనం, ఇద్దరు అరెస్ట్

**పుత్తూరు, డిసెంబరు 23 ప్రభాతవార్త :** ముందస్తు సమాచారం మేరకు శ్రీకాకుళం జిల్లా పలాస నుంచి తమిళనాడులోని ఈరోడ్‌కు గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకుని వారి నుంచి 17 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్న సంఘటన పుత్తూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. సిఐ సురేంద్రనాయుడు తెలిపిన మేరకు వివరాలిలా వున్నాయి. తిరువళ్లూరు జిల్లా కుత్తంబాకం తాలూకా ఇరులపాళ్యం గ్రామానికి చెందిన ఎం.ప్రభాకరన్ (25), తమిళనాడు రాష్ట్రంలోని తిరుపూరు జిల్లా అవనాశి తాలూకాలోని చెన్నమలైపాళ్యం గ్రామానికి చెందిన సి.మణి మేఖలై (35)లు ఇద్దరూ శ్రీకాకుళం జిల్లా పలాస నుంచి ఈరోడ్‌కు గంజాయి అక్రమ రవాణా చేస్తున్నారు. ముందుగా అందిన సమాచారం మేరకు వీరిని పట్టణంలోని పున్నమి సర్కిల్ వద్ద కాపు కాసి పట్టుకుని వీరి నుంచి సుమారు రూ. 2,55,000 లక్షల విలువైన 17 కేజీల గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వీరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించారు. మణిమేఖల గతంలో మూడు సార్లు గంజాయి అక్రమ రవాణా చేసినట్టు పోలీసుల ఎదుట అంగీకరించగా, ప్రభాకరన్‌కు ఇదే తొలిసారి. తిరువళ్లూరు జిల్లాలో ఆన్‌లైన్ మార్కెటింగ్ కంపెనీలకు చెందిన గోదాముల్లో పనిచేస్తున్నపుడు ప్రభాకరన్‌కు సహచరుల వల్ల గంజాయి సేవించడం అలవాటైంది. మణిమేఖల తిరుపూరులోని బనియన్ల ఫ్యాక్టరీ ఔట్‌లెట్ నుంచి బనియన్లు కొనుగోలు చేసి రిటైల్‌గా వీధుల్లో విక్రయిస్తూ జీవనం సాగించేది. ఈ నేపథ్యంలో కొన్ని రోజుల క్రితం గంజాయి స్మగ్లింగ్ ఛైన్‌లోని ఒక వ్యక్తి వీరిద్దరనీ ఫోన్ ద్వారా కాంటాక్ట్ అయి ఈరోడ్ రైల్వే స్టేషన్‌కు పిలిచి అక్కడ మరో వ్యక్తి ద్వారా ఈ డీల్ అప్పగించాడు. ఆ మేరకు వీరిద్దరూ శ్రీకాకుళం జిల్లాలోని పలాసకు వెళ్లగా అక్కడ గుర్తు తెలియని వ్యక్తి వచ్చి వీరికి గంజాయి ప్యాకెట్లు అప్పగించాడు. అక్కడ నుంచి వీరు బస్సులో ప్రయాణించి రేణిగుంట వద్ద దిగి, అక్కడ నుంచి చెన్నైకు బస్సులో వెళుతుండగా పోలీసులకు పట్టుబడ్డారు. శ్రీకాకుళం నుంచి గూడూరు మీదుగా చెన్నైకు నేరుగా పలు రైళ్లు వుండగా స్మగ్లర్లు బస్సు మార్గం ఎంచుకోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. అదే సమయంలో తిరుపతి నుంచి కూడా నేరుగా ఈరోడ్‌కు వెళ్లే అవకాశం వున్నప్పటికీ పుత్తూరు రోడ్డు మార్గాన్ని ఎంచుకోవడం వెనుక పలు అనుమానాలు తలెత్తుతున్నాయి.

గత రెండు, మూడు సంవత్సరాలుగా పుత్తూరు, నగరి పట్టణాల్లో గంజాయి రవాణా, వినియోగం యదేచ్ఛగా జరుగుతోందన్న విషయం బహిరంగ రహస్యమే. ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ సైతం గంజాయి వినియోగంపై ఒక సమీక్ష సమావేశంలో పోలీసు అధికారులను గట్టిగా ప్రశ్నించారు. తమ వద్ద వున్న గంజా యిలో కొంత భాగాన్ని పుత్తూరు, నగరి పట్టణా ల్లో కొంత మందికి సరఫరా చేసేందుకు పుత్తూరు రోడ్డు మార్గాన్ని స్మగ్లర్లు ఎంచుకున్నారా అనే సందేహాలు వ్యక్తమవు తున్నాయి.

## హెడ్మాస్టర్ ఆత్మహత్య

### స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టి నష్టపోయారు
### స్నేహితులు మోసం చేశారని ఫిర్యాదు

**అనంతపురం, డిసెంబరు 23, (ప్రభాతవార్త బ్యూరో)** తక్కువ కాలంలో సునాయాసంగా డబ్బులు సంపాదించేందుకు స్టాక్ మార్కెట్ వైపు యువకులు, వ్యాపారస్తులు, ఉద్యోగులు ఎగబడుతూ తీవ్రంగా నష్టపోతున్నారు. అప్పులు చేసి స్టాక్ మార్కెట్ లో పెట్టుబడులు పెట్టి ఎక్కువ శాతం మంది నష్టపోతు అప్పుల ఊబిలో కురుకు పోతున్నారు . చివరకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.. అందుకు ఉదాహరణ అనంతపురం జిల్లాకూడేరు మండలం కమ్మూరులో అప్పుల బాధ తాలలేక హెడ్మాస్టర్ భాస్కర్ రాజు(57) ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. కూడేరు మండలం బ్రాహ్మణపల్లి వద్ద ఉన్న అగ్రిగోల్డ్ వెంచర్ సమీపంలో క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలియ వచ్చింది. డి. హీరె హాల్ మండలంలో ఒక ప్రభుత్వ పాఠశాలలో హెడ్మాస్టర్‌గా పనిచేసే భాస్కర్ రాజు ఆత్మహత్య చేసుకోవడం ఉద్యోగుల్లో ముఖ్యంగా ఉపాధ్యాయుల్లో చర్చనీయాంశంగా మారింది. స్టాక్‌మార్కెట్‌లో నష్టపోయిన భాస్కర్ రాజు. సుమారు రూ. 60 లక్షలు అప్పు చేసినట్లు తెలుస్తోంది. స్నేహితులు మోసం చేశారంటూ మనస్తాపంతో పురుగుల మందు తాగినట్లు భాస్కర్ రాజు ఒక స్నేహితునికి ఫోన్ ద్వారా తెలియజేసినట్లు తెలియ వచ్చింది. శ్రీనివాసులు, నరేష్ అనేవారు తనను మోసం చేశారని , పెట్టుబడులు పెట్టించి ఇబ్బందులు గురి చేశారని, బ్యాంకులో తెచ్చిన రుణాలకు వడ్డీలు కట్టలేక భాస్కర్ రాజు ఇబ్బంది పడినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసారు.

పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మహారాష్ట్ర 420 పరుగులకు ఆల్ అవుట్

### మహారాష్ట్ర బ్యాట్స్‌మెన్ సుశ్రుత్ సావంత్ అద్భుత సెంచరీ
### 34 ఓవర్లులో 3 వికెట్లు కోల్పోయి 69 పరుగులు చేసిన ఆంధ్రా జట్టు



132 పరుగులు చేసిన సూరత్ సవంత్

**అనంతపురం, డిసెంబరు 23(ప్రభాత వార్త బ్యూరో)** బీసీసీఐ, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సంయుక్తంగా అనంతపురం ఆర్డీటీ స్పోర్ట్స్ విలేజ్‌లో నిర్వహిస్తున్న అండర్ - 19 కూచ్ బెహర్ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో భాగంగా రెండో రోజైన సోమవారం బ్యాటింగ్ బరిలో దిగిన మహారాష్ట్ర జట్టు గడిచిన 143.4 ఓవర్లలో 420 పరుగులు చేసి అల్ అవుట్ అయ్యింది. మిడిల్ ఆర్డర్ దిగిన సుశ్రుత్ సావంత్ 372 బంతుల్లో 18 ఫోర్లుతో 130 పరుగులు చేసి సెంచేరి పూర్తి చేసి వికెట్ కోల్పోయాడు. దీనితో రెండో రోజు జరిగిన మ్యాచ్లో మహారాష్ట్ర జట్టు గడిచిన 143.4 ఓవర్లలో 420 పరుగులు చేసి అల్ అవుట్ అయ్యింది. తర్వాత బౌలింగ్ బరిలో దిగిన ఆంధ్ర జట్టు బౌలర్ ఎం యువన్, ఆదిత్య రెడ్డిలు తలొక మూడు వికెట్లు తీసుకున్నారు. ఎన్ రాజేష్ రెండు వికెట్లు కైవసం చేసుకోగా బి యశ్వంత్, ఎ. ఎన్. వి లోహిత్ తలొక వికెట్లు కైవసం చేసుకున్నారు. భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఆంధ్రా జట్టు అంతగా రాణించలేకపోయింది. కేవలం 34 ఓవర్లులో 3 వికెట్లు కోల్పోయి 69 పరుగులు చేసిన పరిస్థితి నెలకొంది. వరుణ్ సాత్విక్ 33 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు, లోహిత్ లక్ష్మినారాయణ 28 పరుగులు చేశారు.

# క్రైస్తవ, మైనారిటీలకు ప్రభుత్వం అండ

### గుంటూరులోని క్రిస్టియన్ భవనం త్వరలో పూర్తి
### విజయవాడలో సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు



క్రిస్మస్ క్యాండిల్ లైటింగ్‌లో సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** శాంతి సహనం,పొరుగువారి పట్ల ప్రేమ అత్యుత్తమ మానవీయ లక్షణాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.హింసను అహింసతో ఎదుర్కొవడం ఎంతో గొప్ప విషయమన్నారు.ఇవి ప్రబోధించడమే కాకుండా ఆచరించి చూసించిన మహనీయుడు ప్రభువైన క్రీస్తు అన్నారు. ప్రపంచమంతా పెద్ద ఎత్తున జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అన్నారు. విజయవాడలోని ఏ ప్లస్ కన్వెన్షన్ హాలులో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలకు సీఎం చంద్రబాబు సోమవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేక్ కట్ చేసి పాస్టర్లకు ముఖ్యమంత్రి తినిపించారు. అనంతరం వేడుకలకు వచ్చిన వారిని ఉద్దేశించి సీఎం చంద్రబాబు మాట్లాడారు. ప్రభువు త్యాగాన్ని ఎల్లప్పుడూ స్మరించుకోవాలిప్రేమ, కరుణ, సేవకు ప్రతీక క్రిస్టియానిటి. సంక్షేమం, భద్రతకు అండగా ఉంటాం సమైఖ్య రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సెమీ క్రిస్మస్, క్రిస్మస్ వేడుకలు జిల్లాల్లో కూడా చేయాలని ఆదేశాలు ఇచ్చాం. మైనారిటీ వర్గాల సంక్షేమానికి, భద్రతతకు ఎప్పుడూ అండగా ఉంటాము. రాష్ట్ర విభజన తర్వాత కూడా క్రిస్టియన్ సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చామని, చర్చిల నిర్మాణానికి ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం తరపున అందించామని అన్నారు. సేవా కార్యక్రమాలు చేసే ఒక్కో సంస్థకు రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సాయం చేశాం. గుంటూరులో క్రిస్టియన్ భవనానికి 2 ఎకరాలు కేటాయించి రూ.10 కోట్ల నిధులు కేటాయించాం. కానీ తర్వాత వచ్చిన ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నిర్మాణం నిలిచిపోయింది. త్వరలోనే ఈ భవనాన్ని పూర్తి చేసి క్రిస్టియన్‌లకు అంకితం చేస్తాం. విజయవాడలోని సీఎస్ఐ సెయింట్ బాసిలికా చర్చికి రూ.1.5 కోట్లు ఇచ్చాం. క్రైస్తవ స్మశానవాటికల కోసం నిధులు మంజూరు చేశాం. ఇదే విధంగా రాబోయే రోజుల్లో కూడా అండగా నిలుస్తాం. జెరూసలెం వెళ్లే వారికి మొట్టమొదటిసారి ఆర్థిక సాయం అందించే విధానానికి శ్రీకారం చుట్టాం.

**క్రిస్టియన్ మిషనరీస్ ప్రోపర్టీస్ డెవలెప్మెంట్ బోర్డు ఏర్పాటు:** రాష్ట్రంలో క్రిస్టియన్ మిషనరీస్ ప్రోపర్టీస్ డెవలెప్మెంట్ బోర్డు ఏర్పాటు చేస్తాం. చర్చిల నిర్మాణానికి, పునరుద్ధరణకు ఆర్థిక సాయం అందిస్తాం. ముఖ్యమంత్రిగా పని చేసిన మూడుసార్లు లేని ఇబ్బందులు ప్రస్తుతం ఉన్నాయని తెలిపారు.

గత 6 నెలల నుంచి రాత్రి పగలు ఆలోచిస్తూ పట్టుదలగా పరిశోధిస్తున్నా జరిగిన విధ్వంసానికి మాత్రం దారి క్రైస్తవులకు కూటమి ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.విజయవాడలో జరిగిన ఈ సెమీ క్రిస్మస్ వేడుకల్లో మంత్రులు సవిత, కొల్లు రవీంద్రతో పాటు స్థానిక ఎంపీ కేశినేని శివనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల నాణ్యత లోపిస్తే చర్యలే

### కంకిపాడు బస్టాండు నుంచి రొయ్యూరు రోడ్డును పరిశీలించిన డి.సిఎం పవన్



రోడ్డు నాణ్యతను పరిశీలిస్తున్న ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** రోడ్లలో నాణ్యత లోపిస్తే చర్యలు ఉంటాయని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.అందుకు బాధ్యులు ఎవ్వరైనప్పటికి కఠినచర్యలు తప్పవన్నారు. పెనమలూరు నియోజకవర్గం కంకిపాడు బస్టాండ్ నుంచి గొడవర్రు మీదుగా రొయ్యూరు రోడ్డు. రెండు నెలల క్రితం నడిచేందుకు కూడా అనువుగా లేని పరిస్థితి నుంచి ఇప్పుడు సాఫీగా ప్రయాణం చేసేలా నిర్మాణం అవుతోంది. పాలకుడు మాటిస్తే కలలో కూడా మర్చిపోకూడదు అంటారు. గత రెండు నెల క్రితం కంకిపాడులో పల్లె పండుగ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అదే వేదికపై పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ గొడవర్రు రొయ్యూరు రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని నివేదించారు. ప్రజలు కనీసం ఆ రోడ్డు నుంచి నడవలేకపోతున్నారనే విషయాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకువచ్చారు. దానిపై అప్పట్లోనే సభా వేదిక నుంచి రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దానికోసం వెంటనే నిధుల సమీకరణ చేసి ఐదు కిలోమీటర్ల రోడ్డుకు మోక్షం కలిగించారు. కంకిపాడు, రొయ్యూరు, గొడవర్రు పంచాయతీల్లో ఉన్న 21 వేల మంది ప్రజలకు ఈ రోడ్డు ద్వారా ప్రయోజనం కలగనుంది. కేవలం రెండే నెలల్లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు ఇచ్చిన హామీ మేరకు రోడ్డు నిర్మాణం పూర్తి కావొచ్చింది. రోడ్డు నిర్మాణ పనుల నాణ్యతా ప్రమాణాల పరిశీలన కోసం సోమవారం పవన్ కళ్యాణ్‌గొడవర్రు గ్రామంలో పర్యటించారు.

**స్వయంగా రోడ్ల నాణ్యత పరిశీలన:** పల్లె పండుగ కార్యక్రమం ద్వారా కంకిపాడు, గొడవర్రు, రొయ్యూరు రోడ్డును వేస్తున్న తీరును అడిగి తెలుసుకున్న తర్వాత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రోడ్డు నాణ్యతను స్వయంగా పరిశీలించారు. అధికారులు చెప్పిన లేయర్లకు తగ్గట్లుగా రోడ్డు వేస్తున్నారా లేదా? అన్నది రోడ్డును తవ్వించి మరీ పరిశీలించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర , పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ, కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఇక రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ప్రవన్ కళ్యాణ్ కృష్ణా జిల్లా, గుడివాడ నియోజకవర్గం పరిధిలోని మల్లాయపాలెం గ్రామంలో పర్యటించారు. గ్రామీణ రక్షిత మంచినీటి పథకం ద్వారా సరఫరా చేస్తున్న నీటిని పరిశీలించారు.

# అమరావతి అభివృద్ధి వ్యయాన్ని ప్రజలపై మోపం

### మంత్రి పొంగూరు నారాయణ



**విజయవాడ, డిసెంబరు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏ దేశానికైనా, రాష్ట్రానికి కైన ఒక రాజధాని తప్పని సరిగా ఉంటుందని ఏపీ పురపాలన.పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ సోమవారం సాయంత్రం మీడియా సమావేశంలో వ్యాఖ్యానించారు.అదే విధంగా అంధ్రప్రదేశ్‌కు అమరావతిని రాజధానిగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతిని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి పర్చేందుకు తమ ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరుగుచున్నదన్నారు. అందులో భాగంగా రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధికి అయ్యే వ్యయా భారాన్ని ప్రజలపై ఒక్క పైసా కూడా వేయడం లేదని మంత్రి స్పష్టం చేశారు. పూలింగ్ ద్వారా రైతుల నుండి సేకరించిన భూములు అమ్మగా వచ్చే సొమ్ముతోనే అమరావతి అభివృద్ధికై తీసుకున్న రుణాలు తీర్చేందుకు చర్యలు చేపట్టడం జరుగుచున్నదన్నారు. ఈ విషయంలో ఎటువంట అపోహలకు తావులేదని, ఎవరు ఎటు వంటి వివర్శలు చేసిన ప్రజలు నమ్మవద్దని ఆయన కోరారు. రాష్ట్రంలోని 26 జిల్లాలను సమానం అభివృద్ధి పర్చేందుకు 2014-19 మధ్య కాలంలోనే తమ ప్రభుత్వం ప్రణాళికాబద్దంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. విజయనగం జిల్లాకు గిరిజన విశ్వవిద్యాలయాన్ని, విశాఖ జిల్లాకు ఐఐఎం, ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అనర్జీ ను, కాకినాడకు ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఫారెన్ ట్రేడ్ ను, తాడేపల్లి గూడానికి నిట్ ను, మంగళగిరికి ఎయిమ్స్ ను, విజయవాడకు నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ డిజైన్, తిరుపతికి ఐఐటి, ఐజర్ లను, కర్నూలుకు ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, డిజైన్ మ్యాన్యుఫ్రాక్చరింగ్ సంస్థను, అనంతపురానికి సెంట్రల్ యూనివర్సిటీని కేటాయించడం జరిగిందన్నారు. ఇదే విధంగా విశాఖపట్నంలో టిసిఎస్, గుగూల్ వంటి సంస్థలతో పాటు గత ప్రభుత్వం తరమేసిన లూలూ గ్రూప్‌ను మళ్లీ వెనక్కు తీసుకువస్తున్నామన్నారు. కర్నూలులో 350 ఎకరాల్లో డ్రోన్ హబ్ ను ఏర్పాటు చేస్తున్నట్లు, రాయలసీమ జిల్లాల్లో మ్యాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్లను ఏర్పాటు చేయడం జరుగు చున్నదన్నారు.

**వైకాంగ్రెస్‌పార్టీ నేతలకు ఇంకా అమరావతిపై కక్ష తీరలేదు:** రాష్ట్రంలోని 26 జిల్లాలనూ సమానంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఏపీ మంత్రి నారాయణ తెలిపారు. అమరావతిలోని రాష్ట్రానికి, దేశానికైనా రాజధాని అవసరమన్నారు. అమరావతి రాజధానిని అభివృద్ధి చేస్తామని చెప్పారు. దీంతో పాటు అన్ని ప్రాంతాలపై దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. రుణాలు తీసుకొచ్చామని వాటి భారం ప్రజలపై మోపేది లేదని స్పష్టం చేశారు. భూముల విలువ పెరిగాక రుణాలు తిరిగి చెల్లిస్తామన్నారు. ప్రజలపై భారం లేకుండా పనులు సాగుతాయని చెప్పారు. గతంలో మేం తీసుకొచ్చి పరిశ్రమలను వైకాపా ప్రభుత్వం తరిమేసింది. మళ్లీ పరిశ్రమలను తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నాం. జనవరి 15 కల్లా రాజధాని నిర్మాణ పనుల టెండర్ల ప్రక్రియ పూర్తి చేస్తాం. కటని ఇళ్లకు గత ప్రభుత్వం రుణం తీసుకొని అనేక సమస్యలు తెచ్చింది. బ్యాంకులకు రూ.102 కోట్లు చెల్లిస్తే గానీ ముందుకు కదలని పరిస్థితి, ఆ నిధుల విడుదలకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. భూముల అమ్మకం, సంపద సృష్టితోనే రుణాలు చెల్లిస్తాం. వైకాపా నేతలకు ఇంకా అమరావతి రాజధానిపై కక్ష తీరలేదు. అందుకే ఆ పార్టీ విష ప్రచారం చేస్తోంది అని నారాయణ విమర్శించారు.

# జనవరి 2 నుంచి విజయవాడ పుస్తక మహోత్సవం

### వేదిక ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ క్రీడా మైదానం

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ బుక్‌ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే 35వ పుస్తక మహోత్సవం నగరంలోని ఇందిరాగాంధీ నగర పాలక సంస్థ క్రీడా మైదానంలో జనవరి 2 నుంచి నిర్వహించనున్నట్లు సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు పి.లక్ష్మయ్య, టి.మనోహర్ నాయుడు తెలిపారు. సోమవారం గవర్నరుపేటలోని విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ కార్యాలయంలో ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో వారు మాట్లాడుతూ.. జవవరి రెండు నుంచి 12 వరకు ఈ పుస్తక మహోత్సవం జరుగుతుందన్నారు. తొలుత నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించాలని అనుకున్నామని, ఆ తర్వాత ఎం.జి.రోడ్డులో నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకువెళ్లగా ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించుకునేలా అనుమతులు ఇప్పించారని తెలిపారు. సొసైటీ తరపున పవన్ కల్యాణ్‌కు ధన్యవాదాలు తెలిపారు. మొత్తం 200 స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని, దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున పబ్లిషర్స్ తరలి రానున్నారన్నారు. పుస్తక మహోత్సవ్ ప్రాంగణానికి పిడికిటి రామకోటేశ్వర రావు (సాహితీ నవజీవన్ బుక్‌లింక్స్), ప్రధాన సాహిత్య వేదికకు ప్రముఖ పత్రిక సంపాదకులు చెరుకూరి రామోజీరావు (ఈనాడు గ్రూప్స్ ఛైర్మన్ ), ప్రతిభా వేదికకు ప్రముఖ పారిశ్రామిక వేత్త రతన్ టాటా పేరు పెట్టినట్లు తెలిపారు.

రెండవ తేదీ సాయంత్రం ఐదు గంటలకు రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ పుస్తక మహోత్సవాన్ని ప్రారంభిస్తారని చెప్పారు. ప్రారంభోత్సవం అనంతరం సాయంత్రం ఏడు గంటలకు చెరుకూరి రామోజీరావు సంస్మరణ సభ జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ఈనాడు ఎడిటర్ ఎం.నాగేశ్వర రావు హాజరవుతారని తెలిపారు. జనవరి ఆరవ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు పుస్తక ప్రియుల పాదయాత్ర ఉంటుందని, ఈ కార్యక్రమం మొగల్‌రాజపురం సిద్దార్థ ఆడిటోరియం నుంచి పుస్తక మహోత్సవ్ ప్రాంగణం వరకు జరుగుతుందని తెలిపారు. ప్రతిభా వేదికపై ప్రతిరోజూ పాఠశాల, కళాశాల విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించనున్నట్లు వివరించారు. జనవరి 12న ముగింపు సభ ఉంటుందని తెలిపారు.

పుస్తక మహోత్సవ్‌లో ప్రతిరోజూ సాయంత్రం నాలుగు గంటల నుండి ఐదు గంటల వరకు 'నాకు నచ్చిన పుస్తకం నన్ను ప్రభావితం చేసిన పుస్తకం, నన్ను మార్చిన పుస్తకం' అనే అంశంపై ఎవరైనా మాట్లాడవచ్చని తెలిపారు. అయితే ముందుగా పేర్లను నమోదు చేసుకోవాలని చెప్పారు.

ఈ సమావేశంలో విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ గౌరవాధ్యక్షులు బి.బాబ్జి, ఉపాధ్యక్షులు జె.ప్రసాద్, జాయింట్ సెక్రటరీ కె.రవి, ట్రెజరర్ జి.లక్ష్మి. గోళ్ల నారాయణరావు పాల్గన్నారు.

# 2వ రోజు దుర్గమ్మను దర్శించుకున్న 86వేలమంది భవానీలు



**ఇంద్రకీలాద్రి, డిసెంబరు 23, ప్రభాతవార్త:** ఇంద్రకీలాద్రి ప్రాంగణం, ఆలయ పరిసరాలన్నీ దుర్గమ్మ నామస్మరణతో ఆధ్మాత్మిక శోభలీనుతున్నాయి. ఇంద్రకీలాద్రికి వెళ్ళే దారులన్నీ భవానీలతో నిండిపోయాయి. రాష్ట్రం నుండే కాక పక్క రాష్ట్రాలం యన తమిళనాడు తదితర ప్రాంతాల నుండి అశేషంగా తరలివస్తున్న భవానీలు జై భవానీ, జై దుర్గా అని భక్తితో బెజవాడ దుర్గమ్మ ఆలయానికి చేరుకుంటున్నారు. క్యూలైన్లన్నీ భవానీలతో నిండిపోయాయి. మాల విరమణలకోసం అశేషంగా తరలివస్తున్న భవానీలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఓ కెఎస్ రామారావు, డిపూ ్యటి ఇఓ ఇతర ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటున్నారు. పలు ప్రాంతాలనుండి నగరానికి చేరుకున్న భవానీలు గిరి ప్రదక్షణ చేస్తూ తరువాత దుర్గమ్మను దర్శించుకున్నారు. తదుపరి మాల విరమణలు గురుభవానీల నేతృత్వంలో చేశారు. దుర్గమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న శతచండీయాగం ను భక్తులు దర్శించుకుంటున్నారు. భవానీ మాలధారుల దీక్షవిరమణ ల సందర్భంగా తీసుకున్న చర్యలను ఇఓ సోమవారం పోలీస్ అధికారులతో చర్చించారు. పరిశీలించారు. ఇఓ కెఎస్ రామారావు ఆలయ ప్రాంగణమంతా కలియ తిరుగుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకున్నారు. భవానీ మాలధారులు దుర్గమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఇరుముడి పాయింట్ల వద్ద ఇరుముడులను గురుస్వాములకు సమర్పించారు. అనంతరం శ్రీ అమ్మవారి పవిత్ర అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. కేశఖండనశాల, క్యూలైన్లు, ప్రసాదాల కౌంటర్లు, అన్నప్రసాద వితరణ తదితర అన్ని ప్రాంతాలు భవాణీలతో నిండిపోయాయి. కనకదుర్గానగర్‌లోని కౌంటర్లలో భక్తులు శ్రీ అమ్మవారి లడ్డూ, పులిహోర ప్రసాదాలను కొనుగోలు చేశారు. అధికారులు, సిబ్బంది అందరూ కమాండ్ కంట్రోల్‌రూం నుండి వచ్చే సమాచారం మేరకు చర్యలు తీసుకునేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఇఓ మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం దుర్గమ్మ ఆలయం భవానీ దీక్ష 2024 యాప్‌ను అందుబాటులోకి తెచ్చామని భక్తులు వినియోగించాలన్నారు.

**2వ రోజు 86వేల మందికి దర్శనం:** దుర్గమ్మను భవానీ మాలదీక్షల విరమణల సందర్భంగా రెండవరోజైన ఆదివారం నాడు 86వేల మంది దర్శించుకున్నట్లు ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. రెండవరోజు 21వేల మందికి అన్నప్ర సాదం (పులిహోర, దద్దోజనం) అందించినట్లు ఇఓ తెలిపారు. మొదటిరోజైన శనివారం 42వేల మంది భక్తులు దర్శించుకున్నారన్నారు.


**భవానీల సేవలో బ్యాటరీకార్లు :** భవానీ దీక్షల విరమణలకు తరలివస్తున్న భవానీల సేవలో బ్యాటరీ కార్లు విశేష సేవలందిస్తున్నాయి. వృద్దులు, వికలాంగులను దుర్గమ్మవారి ఆలయానికి ఈబ్యాటరీకార్ ద్వారా చేరుస్తున్నారు.



బంగాళాఖాతంలో దిశ మార్చుకున్న అల్పపీడనం

వివరాలు 8పేజీ..





పెన్సిల్ ముల్లుపై జీసస్ రూపం.. గెట్టం వెంకటేష్ ప్రతిభ...

వివరాలు 8పేజీ..



## పరవాడ ఫార్మాలో..
# మళ్లీ విష వాయువులు

**నలుగురికి అస్వస్థత... ఇద్దరి పరిస్థితి విషమం**

**విచారణకు మళ్లీ ఆదేశించిన జిల్లా కలెక్టర్**



**అనకాపల్లి, డిసెంబర్, 23, ప్రభాతవార్త**

ఫార్మా కంపెనీలో మళ్లీ విష వాయువులు చిమ్మాయి. పరవాడ మండలం ఫార్మాసిటీలో రక్షిత్ డ్రగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో తెల్లవారుజామున 5:30 గంటలకి సోమవారంప్రొడక్షన్ బ్లాక్ 1 హైడ్రోజన్ సల్ఫేడ్ వాయువులు విడుదల అయ్యాయి. దీంతో నలుగురు అస్వస్థతకు గురయ్యారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన దేవ్ బాగ్ 38, ఉగ్రేస్ గౌడ్ 26 ఇద్దరు కార్మికులు తీవ్ర అస్వస్థతకి గురయ్యారు. వీరు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఫార్మా కంపెనీలలో భద్రత ప్రమాణాలు పాటించడం లేదని ఎపుడో రుజువైంది. తరచూ ప్రమాదాలు జరుగుతుండడం, కార్మికులు మృతి చెందడం, దీనిపై ఉన్నత స్థాయి విచారణ జరుపుతామనే ప్రకటనలు ప్రతిసారీ ఆనవాయితీ గా మారింది తప్ప పరిస్థితులలో ఎటువంటి మార్పు కనిపించడం లేదు. ఎందుకు అధికారులు చర్యలు చేపట్టడం లేదు. ప్రమాదం జరిగిన ప్రతిసారీ ఉన్నత స్థాయి విచారణ జరుగుతోంది. మరి ఆ నివేదికలు ఏవీ ? ఎందుకు ప్రమాదాలు జరుగకుండా కట్టడి చేయలేకపోతున్నారు ?

- తరువాయి 8లో..

# భూముల ధరలకు రెక్కలు..



- విశాఖలో భారీగా పెరగనున్న ధరలు..
- జనవరి 1 నుంచి అమలు
- నిర్మాణరంగంపై తీవ్ర ప్రభావం

**విశాఖపట్నం, డిసెంబర్, 23, ప్రభాతవార్త**

విశాఖ నగరంలో భూములు ధరలు గణనీయంగా పెరగబోతున్నాయి భూముల విలువలను సవరిస్తూ జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. చదరపు గజానికి కనిష్టంగా 5000 రూపాయల నుంచి 20వేల రూపాయలు వరకు భూముల ధరలు పెరగనున్నాయి. సీతమ్మధార విఐపి రోడ్ ఆసిల్మెట్ట ఎంపీ కాలనీ బీచ్ రోడ్ విఐపి రోడ్ సంపత్ వినాయక ఆలయం ప్రాంతం సిబిఎం కాంపౌండ్, దస్పల్ల హిల్స్ రాంనగర్ లాసెన్సుబే కాలనీ చిన్న వాల్తేరు పెద్ద వాల్తేరు మద్దిలపాలెం వెంకోజి పాలెం శివాజీ పాలెం పిఠాపురం కాలనీ ప్రాంతాలలో భూముల విలువలు గణనీయంగా పెరిగాయి. మధురవాడ గాజువాక భీమిలి ఆనందపురం పెందుర్తి

- తరువాయి 8లో..

## యేసు క్రీస్తు ఆశీస్సులు జిల్లాపై
# మెండుగా ఉండాలి

**జాయింట్ కలెక్టర్ ఎమ్.జాహ్నవి**



వివరాలు 8పేజీ..

## ప్రజలకు అందుబాటులో
# ఋషికొండ రోడ్డు



**విశాఖపట్నం, డిసెంబర్, 23, ప్రభాతవార్త**

టిడిపి ప్రభుత్వ హయాంలో రెండు కోట్లతో నిర్మించిన రోడ్డును వైసీపీ ప్రభుత్వం హయాంలో మూసివేసి రుషికొండలో నిర్మించిన ప్యాలెస్ అవసరాలు కోసం మాత్రమే వినియోగించబడినది, దీనివలన స్థానికులు మరియు పర్యాటకులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు, కూటమి ప్రభుత్వం వచ్చాక విశాఖపట్నం ఎంపీ శ్రీ భరత్ చొరవతో ఈ రోడ్డును మరమ్మత్తులు చేపట్టి తిరిగి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు ఈ రోడ్డు పునః ప్రారంభంతో ఋషికొండకు పర్యాటకులకు ప్రయాణం మరింత సౌకర్యవంతంగా మారడంతో పాటు ప్రస్తుతం ఉన్న ట్రాఫిక్కు గణనీయంగా ఊరట లభించునుంది, అలాగే ఈ రోడ్డు పునః ప్రారంభంతో ఋషికొండ

8 లో..



## ఢిల్లీ గణతంత్ర దినోత్సవ కవాతుకు
## ఏటికొప్పాక శకటం
# ఎంపిక




**ఎలమంచిలి, డిసెంబర్, 23, ప్రభాతవార్త**

:ఢిల్లీలో జనవరి 26వ తేదీన నిర్వహించే గణతంత్ర దినోత్సవ కవాతుకు యలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామానికి చెందిన హస్తకళ శకటం



ఎంపికైందని స్థానిక కళాకారుడు సంతోష్ అన్నారు. ఈ శకటం నమూనాను ఐ అండ్ పిఆర్ అధికారుల సూచనలతో తాను

వివరాలు 8లో..

# గీతం పాలక మండలి సభ్యులుగా జస్టిస్ విజయలక్ష్మి, సిహెచ్.పద్మజ

**విశాఖపట్నం, డిసెంబర్, 23, ప్రభాతవార్త**



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులుగా విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ కె.విజయలక్ష్మి, ప్రముఖ అంతర్జాతీయ బ్యాంకింగ్ రంగ నిపుణురాలు పద్మజా చుండూరి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. వీరిలో జస్టిస్ కె.విజయలక్ష్మి ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ హైకోర్టులో జడ్జిగా సేవలందించారు. అమె ఆంధ్రవిశ్వవిద్యాలయం నుండి బి.ఎల్.డిగ్రీ, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఎం.ఎల్.డిగ్రీ పొందారు. అమె రెండు తెలుగు రాష్ట్రాలలలో ప్రభుత్వ ప్లీడర్‌గా కూడా పనిచేశారు. ఆంధ్రప్రదేశ్ రహదారులు, భవనాల శాఖ తరపున ఆర్బిట్రేషన్ కేసుల్లో కూడా వాదించారు. 2017 సెప్టెంబర్ 21న తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టుల నిరంతర జడ్జిగా బాధ్యతలు చేపట్టారు. 2022 సెప్టంబర్ 19న పదవీ విరమణ చేసారు. పద్మజా చుండూరి భారతదేశంలో, అమెరికాలో 37 సంవత్సరాల బ్యాంకింగ్, క్యాపిటల్ మార్కెట్స్ అనుభవం కలిగిన ప్రముఖ ఆర్థిక సేవలు నిర్వాహకురాలుగా పనిచేశారు. అమె ఎన్ఎస్‌డిఎల్ (నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్) మరియు ఇండియన్ బ్యాంక్‌కు ఎమ్‌డి అండ్ సిఇఓగా నేతృత్వం వహించారు. ఎస్‌బిఐ (స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) లో డిప్యూటీ మేనేజింగ్ డైరక్టర్‌గా డిజిటల్ బ్యాంకింగ్ సేవలకు నేతృత్వం వహించారు. అమెరికాలో బ్యాంక్ కార్యకలాపాలు చీఫ్‌గా మూడు సవత్సరాల పాటు పనిచేశారు. ఎన్ఎస్‌డిఎల్ లో పనిచేసేటప్పుడు అమె సెటిల్మెంట్ సైకిల్‌ను టి%+%2 నుండి టి%+%1 మరియు ఆతరువాత టి%+%0కు చేర్చడంలో ప్రాథమికంగా కీలక పాత్ర పోషించారు. అమె భారత దేశంంలో తొలి డిఎల్‌టి బ్లాక్‌చైన్ ఆధారిత ప్లాట్‌ఫారమ్‌ను అభివృద్ధి చేసి కార్పొరేట్ డెట్ సెక్యూరిటీ మరయు మానిటరింగ్‌ను నిర్వహించడంలో ప్రముఖ పాత్ర పోషించారు. ఇండియన్ బ్యాంక్ ఎమ్‌డి, సిఇఓగా అమె రెండు పిఎస్‌యు బ్యాంక్‌ల విలీనం విజయవంతంగా నిర్వహించారు. ఎల్ఐసి (లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ఎన్‌పిసిఎల్ (నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) బోర్డుల సభ్యురాలిగా ఉన్నారు. ప్రస్తుతం అమె ఐఆర్‌డిఏఐ (ఇన్సూరెన్స్ రెగ్యులేటర్ అండ్ డెవలప్మెంట్ అథారిటి ఆఫ్ ఇండియా) ఇన్సూరెన్స్ అడ్వైజరీ కమిటీ, ఐఐఎమ్‌బి (ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ బెంగళూరు) సిసిజిఎస్ అడ్వైజరీ కౌన్సిల్ సభ్యురాలిగా

వివరాలు 8లో..

## భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ
# పనులను వేగవంతం చేయాలి: సిఎస్

**విశాఖపట్నం, డిసెంబర్, 23, ప్రభాతవార్త**

భోగాపురం అంతర్జాతీయ నిర్మాణ పనులను నిర్దిష్ట కాలపరిమితికి లోబడి సకాలంలో పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ సంబంధిత శాఖలు,ఏజెన్సీలకు సూచించారు.ఈమేరకు సోమవారం రాష్ట్ర సచివాలయం నుండి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి సంబంధించిన మొదటి కోఆర్డినేషన్ కమిటీ సమావేశం సిఎస్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన ఈఅంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణ పనులను వేగవంతంగా సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.విమానాశ్రయ నిర్మాణంతో పాటు అక్కడ వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థలు,ఏజెన్సీల




ద్వారా ఏర్పాటు చేయాల్సిన ఏర్పాట్లను కూడా సిఎస్ సమీక్షించారు.ముఖ్యంగా కస్టమ్స్,బ్యూరో ఇమిగ్రేషన్, సిఐఎస్ఎఫ్ భద్రత,ఆరోగ్య తదితర శాఖల పరంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. అదే విధంగా విశాఖపట్నం నగరం నుండి భోగాపురం విమానాశ్రయానికి మెరుగైన కనక్టవిటీ తదితర అంశాలపై కూడా సిఎస్ నీరబ్

వివరాలు 8లో..

## ఐదు అంతస్తుల నిర్మాణాలకు
# ఆన్లైన్లోనే అనుమతులు

**మున్సిపల్ మంత్రి నారాయణ వెల్లడి**



**విశాఖపట్నం, డిసెంబర్ 23, ప్రభాతవార్త:**

ఐదంతస్తుల వరకు భవనాలు నిర్మించే వారు అనుమతుల కోసం మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని పురపాలక శాఖ మంత్రి నారాయణ చెప్పారు. ఆన్లైన్లో దరఖాస్తులు చేస్తే సరిపోతుందని వెల్లడించారు. లేఅవుట్, భవనాలకు సంబంధించి

వివరాలు 8లో..

# భూముల ధరలకు రెక్కలు

గోపాలపట్నం ప్రాంతాలలో ఒక మోస్తరుగా ధరలు పెరిగాయి. పెంచిన ధరల వివరాలు ఇలా ఉన్నాయి.

### పెరిగిన అపార్ట్మెంట్ ధరల వివరాలు

| ఏరియా. | పాత ధర. (ఎస్ ఎఫ్ టి లలో ) | ప్రతిపాదిత ధర (రూపాయలలో) |
|---|---|---|
| ఎంవిపి కాలనీ | 4,500 | 5,300 |
| బీచ్ రోడ్డు. | 5,000 | 6,000 |
| కిర్లంపూడి లేఅవుట్. | 5,000 | 6,000 |
| చిన్న వాల్తేరు. | 4,800 | 5,500 |
| పెద్ద వాల్తేరు | 3,500 | 3,800 |
| మాధవధార | 4,600 | 5,400 |
| కంచరపాలెం | 4600 | 4,900 |
| ద్వారకా నగర్ | 5,000 | 5,400 |

**గాజువాక పరిధిలో**

| | | |
|---|---|---|
| సింహగిరి కాలనీ | 2,500 | 3,000 |
| పాత గాజువాక. | 2,500 | 3,000 |
| పారిశ్రామిక వాడ. | 2,200 | 2,400 |
| పాత తుంగలాం | 2,200 | 2,300 |

**గోపాలపట్నం పరిధిలో**

| | | |
|---|---|---|
| పాత గోపాలపట్నం | 2,600 | 2,900 |
| సింహపురి కాలనీ | 2,400 | 2,700 |
| నాయుడు తోట | 2,600 | 2,900 |
| పురుషోత్తపురం | 2,400 | 2,700 |
| ప్రహ్లాదపురం | 3,200 | 3,600 |
| **మధురవాడ ప్రాంతం** | | |
| పాత మధురవాడ. | 3,000 | 3,300 |
| మధురవాడ హైవే. | 4,500. | 4,700 |
| పిఎం పాలెం | 4,000 | 4,200 |
| సైబర్ వ్యాలీ | 4,000 | 4,200 |
| ఎండాడ | 3,500 | 3800 |

**కాగా మరి కొన్ని ప్రాంతాలలో చదరపు గజం చొప్పున విలువలను నిర్ధారించారు. వాటి వివరాలు ఇవి. ((రూపాయలలో)**

| | | |
|---|---|---|
| ఆసిల్ మెట్ట. | 72,000. | 1,20,000 |
| ఆర్టీసీ కాంప్లెక్స్ | 1,05,000. | 1,12,000 |
| పాండురంగపురం | 75,000 | 1,00,000 |
| ఎంవిపి కాలనీ | 75,000 | 90,000 |
| ప్రకాష్ రావు పేట | 67, 000 | 90,000 |
| మరిపాలెం | 55,000 | 65,000 |
| మురళి నగర్ | 59,000 | 67, 000 |
| మధురవాడ. | 45,000 | 54, 000 |
| బుచ్చిరాజుపాలెం | 35,000. | 40,000 |
| ఋషికొండ | 25,000 | 32,000 |
| షీలా నగర్ | 16,000 | 22,000 |
| గాజువాక | 22,000 | 32,000 |


### నిర్మాణరంగం భవిష్యత్తు ప్రశ్నార్థకం

**బిల్డర్లకు కోలుకోలేని దెబ్బ**

**నగరంలో ఖాళీగా పడుకున్న మూడు లక్షల ఫ్లాట్స్**

విశాఖ నగరంలో గత కొంతకాలం కిందటి వరకు నిర్మాణరంగం పరుగులు పెట్టింది. అయితే గడచిన ఆరు నెలల నుంచి భవన నిర్మాణాలు తగ్గుముఖం పట్టాయి. అనేక కారణాలవల్ల ఫ్లాట్ల కొనుగోలుకు చాలామంది ముందుకు రాకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో జనవరి ఒకటో తేదీ నుంచి ఫ్లాట్లు, భూముల విలువలు పెరగడం బిల్డర్లకు ఆశనిపాతంగా మారింది. ఇప్పటికే నగరంలో పూర్తిస్థాయిలో నిర్మాణాన్ని పూర్తి చేసిన సుమారు మూడు లక్షల ఫ్లాట్లు అమ్ముడుపోక ఖాళీగా పడి ఉన్నాయి. ఈ సమయంలో భూముల విలువలు పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల నిర్మాణరంగం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. దీనికి సంబంధించి విశాఖ నగరానికి చెందిన పలువురు బిల్డర్లు 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ గత కొంతకాలంగా అపార్ట్మెంట్లను కొనుగోలు చేసే వారి సంఖ్య తగ్గిపోయిందని రూపాయి పెట్టుబడి పెడితే 75 పైసలు వస్తే చాలనె పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పెద్ద వెంచర్లు వేసిన వారు ఇప్పుడు చిన్న చిన్న వెంచర్లతో సరిపెట్టుకుంటున్నారని, బ్యాంకు రుణాల మంజూరు లో కూడా కఠిన నిబంధనలను విధించడం వలన బిల్డర్లు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. భూములు విలువలు పెంచే విషయంలో ప్రభుత్వం పునరాలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు.

## పెన్సిల్ ముల్లుపై జీసస్ రూపం.. గెట్టం వెంకటేష్ ప్రతిభ...



**నక్కపల్లి, డిసెంబర్, 23, ప్రభాతవార్త**

క్రిస్మస్ సందర్భంగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ జాతీయ అవార్డు గ్రహీత మండలంలోని చిన్నదొడ్డిగల్లుకు చెందిన సూక్ష్మ కళాకారుడు గెట్టం వెంకటేష్ పెన్సిల్ ముల్లు పై జీసస్ ను తయారు చేశాడు. సార్క్ పెన్సిల్ ముల్లుపై మూడు గంటలకు కష్టపడి 18 మిల్లి మీటర్ల పొడవు, 8 మిల్లీమీటర్ల వెడల్పు తో తయారు చేశారు. చికాగోలో ఉద్యోగం చేస్తున్న గెట్టం వెంకటేష్ క్రిస్మస్ సందర్భంగా తయారుచేసి శుభాకాంక్షలు తెలిపారు.

## భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ పనులను వేగవంతం చేయాలి: సిఎస్

(మొదటి పేజీ నుంచి)

కుమార్ ప్రసాద్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈసమావేశంలో కార్యదర్శి డా.ఎన్.యువరాజ్, ఎపి మారిటైం బోర్డు సిఇఓ ప్రవీణ్ ఆదిత్య పాల్గొన్నారు. అలాగే వర్చువల్ గా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణ సంస్థల ప్రతినిధులు, పౌర విమానయాన సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బంగాళాఖాతంలో దిశ మార్చుకున్న అల్పపీడనం

## ఈసారి దక్షిణకోస్తాపై ప్రభావం - 27వ తేదీ వరకు ఏపీలో పలుచోట్ల వర్షాలు

**విశాఖపట్నం, డిసెంబర్, 23, ప్రభాతవార్త**

పశ్చిమ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఇంకా కొనసాగుతోంది. ఇది పశ్చిమ నైరుతి దిశగా ప్రయాణించి మంగళవారం నాటికి ఉత్తర తమిళనాడు ఏపీలోని దక్షిణకొస్తా తీర%శీ% వైపు కదులుతుందని విశాఖపట్నం తుఫాను హెచ్చరికల కేంద్రం తెలియజేసింది. దీని ప్రభావం వలన సోమవారం నుంచి గురువారం వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. దక్షిణ కోస్తాపై దీని ప్రభావం అధికంగా ఉంటుందని తెలిపింది. సముద్రంలో గంటకు 55 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయి. ఉత్తరకొస్తా నుంచి దక్షిణకొస్తా వరకు ఉన్న అన్ని పోర్టులలోను మూడవ నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. గురువారం వరకు అధికారులు వేటకు వెళ్ళవద్దని వాతావరణ హెచ్చరికల కేంద్రం అధికారులు సూచించారు.

**అలజడి సృష్టిస్తున్న అల్పపీడనం**

గడచిన నాలుగైదు రోజులుగా బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాతావరణ శాఖ అధికారులు అంచనాలకు అందకుండా కదులుతోంది. ఇది చాలా అరుదైన సంఘటనని అధికారులు పేర్కొంటున్నారు. ఆదివారం సాయంత్రానికి ఈ అల్పపీడనం బలహీన పడుతుందని ముందుగా అంచనా వేశారు. అల్పపీడనం బలహీన పడినప్పటికీ ఉత్తర తమిళనాడు దక్షిణ కోస్తా తీరం వైపు ప్రయాణిస్తుందని వాతావరణ శాఖ గుర్తించింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అనుకూల పరిస్థితులు లేకపోవడంతో వాయుగుండం దిశలు మార్చుకుంటుందని భావిస్తున్నారు. ఈ వాయుగుండం తీరం దాటే సమయాన్ని ఇప్పటికీ అధికారులు నిర్ధారించలేకపోతున్నారు. ఉత్తర భారతదేశం నుంచి వస్తున్న పశ్చిమ గాలుల ప్రభావం వలన ఈ పరిస్థితి ఏర్పడిందని చెప్తున్నారు. ఏది ఏమైనప్పటికీ గురువారం వరకు ఉత్తరకొస్తాలో కొన్ని ప్రాంతాలు దక్షిణకొస్తాల్లో అనేక చోట్ల తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలుస్తోంది.

## గీతం పాలక మండలి సభ్యులుగా జస్టిస్ విజయలక్ష్మి, సి.హెచ్.పద్మజ

వ్యవహరిస్తున్నారు. 2021లో బిజినెస్ టుడే ద్వారా బెస్ట్ సిఇఓ (బిఎఫ్ఎస్ఐ) అవార్డు, ఎకనామిక్స్ టైమ్స్ నుండి 2021లో బెస్ట్ సిఇఓ (మహిళా నాయకత్వం) అవార్డు అందుకున్నారు. పద్మజా చుండూరిను ఫార్చ్యూన్ ఇండియా, బిజినెస్ టుడే 2022, 2023లో అత్యంత శక్తివంతమైన మహిళగా గుర్తించాయి. ఇద్దరు శక్తివంతమైన మహిళల నాయకత్వం మార్గదర్శకత్వం గీతం విశ్వవిద్యాలయం ప్రగతికి, మానవ వనరుల అభివృద్ధికి ఉపయోగపడగలదన్న ఆశాభావాన్ని గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్ వ్యక్తం చేశారు.

## ఢిల్లీ గణతంత్ర దినోత్సవ కవాతుకు ఏటికొప్పాక శకటం ఎంపిక

రూపొందించినట్లు సంతోష్ తెలిపారు. ఈ సకటం నమూనాలో తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా అధికారులు రూపకల్పన చేయడం విశేషం అని అన్నారు. ఢిల్లీలో జరగనున్న గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ లోని, అనకాపల్లి జిల్లా, యలమంచిలి మండలం, ఏటికొప్పాక హస్త కళాఖండం శకటం నమూనాలో దర్శనం ఇవ్వటం ఏటికొప్పాక ఖ్యాతికి మరో ప్రసిద్ధి అని ఆనందం వ్యక్తం చేశారు. ఈ శకటం నమూనాలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచేలా దేవదేవుడు శ్రీ వెంకటేశ్వర స్వామి వినాయక దేవతామూర్తుల ప్రతిరూపాలతోపాటు మహిళలు చిన్నారుల సాంస్కృతిక విన్యాసాలు ఇందులో పొందుపరిచారు. జాతీయ ప్రసిద్ధి చెందిన ఏటికొప్పాక హస్తా కళాఖండం దేశ రాజధానిలో గణతంత్ర వేడుకల్లో దేశ ప్రజలకు కనువిందు చేయడం తమ గ్రామానికే గర్వకారణమని సంతోష్ ఆనందం వ్యక్తం చేశారు. ఏటికొప్పాక హస్త కళాకారుల ఖ్యాతి గురించి ఇప్పటికే దేశ ప్రధాని నరేంద్ర మోడీ పలుమార్లు మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రస్తావించారని, ఇటీవల రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి ఏటికొప్పాక హస్తకళకారుల సమస్యను తీసుకెళ్లడం జరిగిందని సంతోష్ తెలిపారు.

## పరవాడ ఫార్మా లో.. మళ్లీ విష వాయువులు

జిల్లా అధికార యంత్రాంగం ఏం చేస్తుంది ? భద్రతా ప్రమాణాలు పాటించని కంపెనీలపై చర్యలు ఏవీ ? ఫార్మా కంపెనీల వెనుక ఉన్న పెద్ద తలకాయలను చూసి అధికారులు ఏమీ చేయలేకపోతున్నారా? లేక ఫార్మా కంపెనీలు అందిస్తున్న కానుకలు అధికారుల చేతులు కట్టేసాయా ? కారణాలు తెలియవు కానీ తరచూ ప్రమాదాలు మాత్రం జరుగుతున్నాయి.

**ఫార్మాసిటీలో ప్రమాదం పై విచారణకు ఆదేశం**

పరవాడ ఫార్మసిటీలో సోమవారం ఉదయం రక్షిత్ డ్రగ్స్ ఫార్మా కంపెనీలో హైడ్రోజన్ సల్ఫైయిడ్ వాయువులు విడుదలై తీవ్ర అస్వస్థతకు గురైన కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆదేశించారు.

ఈ సంఘటనపై విచారణ జరిపి నివేదిక అందించాల్సిందిగా పరిశ్రమలు, పొల్యూషన్ కంట్రోల్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# యేసు క్రీస్తు ఆశీస్సులు జిల్లా పై మెండుగా ఉండాలి

## జాయింట్ కలెక్టర్ ఎమ్.జాహ్నవి

**అనకాపల్లి, డిసెంబర్, 23, ప్రభాతవార్త**

ప్రభుత్వం తరపున, అందరికీ ముందస్తు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలుపుతూ, యేసు క్రీస్తు ఆశిస్సులు జిల్లా పై ఉండాలని జాయింట్ కలెక్టర్ ఎమ్.జాహ్నవి తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన " హై టీ హోలీ క్రిస్టమస్ – 2024" కార్యక్రమ%శీ% లో జాయింట్ కలెక్టర్ ఎమ్.జాహ్నవి, మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యన్నారాయణ మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రిస్టమస్ హై టీ కి విచ్చేసిన క్రిస్టియన్లకు ముందస్తుగా క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్టమస్ సందర్భంగా చర్చిల వద్ద భద్రత, పారిశుధ్యం, తాగునీరు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించనున్నట్లు పేర్కొన్నారు. క్రిస్టియన్లు సమస్యలపై దృష్టి సారిస్తామన్నారు. ఒకరితో ఒకరు శాంతి, సమాధానం, ప్రేమతో జీవించాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం కేండిల్ వెలిగించిన జాయింట్ కలెక్టర్ క్రిస్టమస్ కేక్ కట్ చేశారు. మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యన్నారాయణ మూర్తి మాట్లాడుతూ క్రిస్టియన్ల వేడుకలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. పాస్టర్లకు గౌరవ వేతనం కింద నెలకు ఐదు వేల రూపాయలు ప్రభుత్వం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. క్రిస్టియన్ విద్యార్థులు విదేశాల్లో చదువుకునేందుకు అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని క్రిస్టియన్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. శాంతి, ప్రేమలతో అందరూ ముందుకు వెళ్లి ప్రజలకు మంచి సందేశం ఇవ్వాలని కోరుతూ అందరికీ ముందస్తు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. హై టీ హోలీ క్రిస్టమస్ కార్యక్రమంలో క్రిస్టియన్లు ఒకరికొకరు గౌరవంగా పలుకరించు కోవాలన్నారు. మన పాపాలను పారద్రోలడానికి ప్రభువు ఎన్నో శ్రమలు అనుభవించారన్నారు. శాంతి, సమాధానాలతో అందరమూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పాస్టర్ జాన్ పౌల్ మాట్లాడుతూ జననాన్ని గూర్చిన వార్త క్రిస్టమస్ సందేశమన్నారు. సర్వోన్నతమైన స్థలములో దేవునికి మహిమయు ఆయన కిస్టులైన మనుష్యులకు భూమి మీద సమాధానం కలుగును గాక అనే వాక్యాలుతో సందేశాన్ని అందించారు. పాపులు పొందవలసిన కష్టాలను యేసు క్రీస్తు అనుభవించి చనిపోయి మూడవ దినమున తిరిగి లేచినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ తిమోతి క్రాంతి పౌల్ ప్రారంభ ప్రార్ధనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యనారాయణ రాజు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి రామారావు, ఉమ్మడి విశాఖ జిల్లా ఎస్ సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మైనారిటీ సంక్షేమ శాఖ (ఇంచార్జి ) ఎమ్. సత్య పద్మ, జిల్లా పంచాయితీ అధికారి ఆర్ శిరీష రాణి, జిల్లా విద్యా శాఖ అధికారి అప్పారావు నాయుడు, జిల్లా ఖజానా శాఖ అధికారి వి ఎల్ సుభాషిణి, ఎ పి ఈ పి డి సి ఎల్ ఎస్ ఈ ప్రసాద్, ఇతర జిల్లా అధికారులు, జిల్లాలోని ఆయా సంఘాలకు సంబంధించి పాస్టర్లు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఋషికొండ రోడ్డు

పరిసర ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధికి మరింత ఊతం అందిస్తుంది, ఈ కార్యక్రమంలో ఎంపీ భరత్ మాట్లాడుతూ ప్రజల అవసరాలు మరియు విశాఖపట్నం పర్యాటక అభివృద్ధి మా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం, వైసీపీ ప్రభుత్వ హయాంలో మూసివేసిన ఈ రోడ్డు మరల తెరవడం ఒక కీలక ముందడుగు ఇది పర్యాటకులకు మరింత సౌకర్యవంతమైన అనుభవాన్ని అందిస్తుంది అని అన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్ల శ్రీనివాసరావు, దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, వి ఎం.ఆర్.డి.ఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, ఏ పి సి ఓ ఎస్ జి ఎఫ్ ఎల్ చైర్మన్ గండి బాబ్జి ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ సీతారామరాజు సుధాకర్ జనసేన భీమిలి ఇన్చార్జి పంచకర్ల సందీప్ తదితరులు పాల్గొన్నారు

# ఐదు అంతస్తుల నిర్మాణాలకు ఆన్లైన్లోనే అనుమతులు

## మున్సిపల్ మంత్రి నారాయణ వెల్లడి

(మొదటి పేజీ నుంచి)

మున్సిపాలిటీకి రుసుము చెల్లిస్తే అన్ని అనుమతులు ఇస్తామని తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ పట్టణాలలో రోడ్లు, తాగునీరు వీధి దీపాలు, వరద నీరు, ఘన వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలపై 15 రోజుల్లో డి.పి.ఆర్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల బకాయిల వసూళ్ల చర్యలు వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. నెల్లూరు కాకినాడ, రాజమండ్రిలో ఘన వ్యర్థాలు నిర్వహణకు అనుమతి వచ్చిందని తెలియజేశారు. 2014-19 మధ్య మున్సిపల్ శాఖ పనితీరు అద్భుతంగా ఉండేదని ఆ సమయంలో ఒక రూపాయి కూడా పనులు పెంచలేదని నారాయణ వెల్లడించారు. ఆ తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం మున్సిపల్ నిధులను పక్కదారి పట్టించిందని, ఆ దెబ్బకు కాంట్రాక్టర్లు పనులు చేసేందుకు ముందుకు రావట్లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సీ.ఎం.ఎఫ్.ఎస్ తో సంబంధం లేకుండా నిధులు కేటాయిస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు విశాఖలో వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని ఆయన తెలియజేశారు .

## ఏపీ తెలంగాణలో కేవీబీ నూతన శాఖలు ప్రారంభం

**విశాఖపట్నం, డిసెంబర్, 23, ప్రభాతవార్త**

కరూర్ వైశ్యా బ్యాంక్ (కేవీబీ) ఈరోజు ఆంధ్రప్రదేశ్ %ఽ% తెలంగాణల్లో 2 కొత్త శాఖలను ప్రారంభించింది. ఏపీ అనంతపురం జిల్లాలో కళ్యాణదుర్గం మెయిన్ రోడ్ లో ఏర్పాటుచేసిన కెవిబి శాఖను జిల్లా రెవెన్యూ అధికారి మలోలా ప్రారంభించగా, హైదరాబాదులోని నిజామాబాద్ వినాయక్ నగర్ లో ఏర్పాటుచేసిన కేవీబీ శాఖను రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మోటూరి దయానంద్ గుప్తా ప్రారంభించారు. రెండు రాష్ట్రాల్లో ఒక్కో శాఖను ప్రారంభించడం ద్వారా బ్యాంకు మొత్తం బ్రాంచ్ నెట్వర్క్ 864కి పెరిగింది. ఈ శాఖలు ఖాతాలు, డిపాజిట్లు, పొదుపులు, కరెంట్ ఖాతాలు మరియు లాకర్ సౌకర్యాలతో సహా రుణాలు వంటి సమగ్రమైన బ్యాంకింగ్ సేవలను అందిస్తాయి. కరూర్ వైశ్యా బ్యాంక్కు ఏపీ %ఽ% తెలంగాణలో 209 శాఖలు ఉన్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో, బ్యాంక్ భారతదేశం అంతటా 26 కొత్త శాఖలను తెరిచింది. కొత్త శాఖలు అన్ని ప్రాథమిక బ్యాంకింగ్ లావాదేవీలను వినియోగదారుల నిర్దిష్ట అవసరాలను కూడా తీర్చగలవు. రిటైల్, సంస్థాగత వినియోగదారుల రుణాలను కవర్ చేసే మొత్తం బ్యాంకింగ్ ఉత్పత్తులు మరియు ఆర్థిక సేవలను అందిస్తాయి. కెవిబి డిలైట్ మొబైల్ యాప్ ద్వారా ఇంటర్నెట్ బ్యాంకింగ్ మొబైల్ బ్యాంకింగ్ సౌకర్యాలను అందిస్తుంది. ఇది 150కు పైగా ఫీచర్ల ద్వారా ఆర్థిక మరియు ఆర్థికేతర సేవలను అందిస్తుంది.

## తలారివానిపాలెం రైల్వే ట్రాక్ అండర్ బ్రిడ్జి విస్తరణ చేయాలి జిల్లా కలెక్టర్ కి వినతి

**అగనంపూడి, డిసెంబర్, 23, ప్రభాతవార్త**



ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో విశాఖ జిల్లా కలెక్టర్ ఎం ఎస్ హరేంధిర ప్రసాద్ ని ఏడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ జనసేనపార్టీ నాయకులు మోటూరు వెంకటరమణ కలిసి జీవీఎంసీ 85 88 వార్డుల మధ్యలో తలారివనిపాలెం రైల్వే ట్రాక్ క్రింద కేవలం టూ వీలర్ వాహనాలు వెళ్ళేటకు చిన్న వంతెన ఉన్నది అవతల టీడ్కో గృహాలు జేఎన్ఎంయుఆర్ ఎన్టీఆర్ గృహాలు రాజీవగృహాలు మగలపాలెంలో సుమారు పాతికి వేల జనాభా ఉన్నారని వారు అగనంపూడి కి బ్యాంకులో ఏరియా ఆసుపత్రి పోస్ట్ ఆఫీస్ హైస్కూలకు రావాలంటే చుట్టూ తిరిగి 8 కిలోమీటర్లు ఉంటుంది. తలారవానిపాలెం రైల్వే ట్రాక్ అండర్ బ్రిడ్జి ఆటోలు కార్లు మినీ వ్యాన్లు అంబులెన్స్ వెళ్లే ఎంత వెడల్పు చేసినట్టయితే కేవలం ఒక కిలోమీటర్లు అగనంపూడి కి రావచ్చని కావున ప్రజా శ్రేయస్సు గురించి బ్రిడ్జి వెడల్పు చేయుటకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నాము. అగనంపూడి టాటా హోమి బాబా క్యాన్సర్ ఆసుపత్రిలో స్థానిక యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని. అగనంపూడి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సోలార్ పవర్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగినది.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతలు స్వీకరించిన విశాఖ సిటీ పోలీస్ కమిషనర్



**విశాఖపట్నం, డిసెంబర్, 23, ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమ వివరాలు ప్రతీ సోమవారం పోలీసు కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఈ రోజు 99 ఫిర్యాదులు రావడం జరిగినది ప్రజా సమస్యల ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి అని అధికారులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేసిన నగర పోలీసు కమీషనర్ అడిషనల్ డి.జి.పి, కమీషనర్ ఆఫ్ పోలీస్ %ఽ% అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్ శంఖబ్రత భాగ్చి, ఐ.పీ.ఎస్., ఆధ్వర్యంలో ప్రతీ సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఈ రోజు నగర పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించినారు ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ సమక్షంలోనగర సబ్-డివిజన్ ఏ.సి.పి లు మరియు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొనీ, ఫిర్యాదులు స్వీకరించారు. ఈ రోజు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 99 మంది ఫిర్యాదుదారులు వచ్చి తమ తమ సమస్యలను ఫిర్యాదులు ద్వారా పోలీసు ఉన్నతాధికారులకు అందజేసినారు. పోలీసు ఉన్నతాధికారులు ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదిదారులతో స్వయముగా మాట్లాడి, వారి వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించవలసినదిగా ఆదేశాలు ఇవ్వడమైనది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి మరియు సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు


## నిరాశ్రయ పిల్లలకు దుప్పట్లు పంపిణీ




**గాజువాక, డిసెంబర్, 23, ప్రభాతవార్త**

బిజెపి మైనారిటీ మోర్చా నాయకులు మనోహర్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు హెచ్ బి కోలనీ బెథెస్థా ఇవాంగికల్ చర్చి ప్రాంగణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న గాజువాక బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పిల్లలతో కలిసి కేక్ కోసి క్రిష్టియన్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేఎన్ఆర్ సౌజన్యంతో అనాధ పిల్లలకు దుప్పట్లు పంపిణీ చేసారు. కార్యక్రమంలో పాస్టర్ రెవరెన్ శ్రీనివాసరావు , చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి మూర్తి ,శ్రీను , ప్రసాద్,శేఖర్, సుమన్,ఇనోస్,రామకృష్ణ,అనిల్,జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.


## ఎమ్జిఏమ్సిలో నాలుగవ ఐఎస్ఎంపిఒ ప్రిసెప్టర్షిప్ కోర్స్ విజయవంతంగా నిర్వహణ




**జగదాంబ, డిసెంబర్, 23, ప్రభాతవార్త**

మహాత్మా గాంధీ కాన్సర్ ఆసుపత్రి అండ్ రీసెర్చ్ ఇనిస్టిటీట్యూట్ ఆధ్వర్యంలో నాలుగవ ISMPO ప్రిసెప్టర్షిప్ కోర్స్ విజయవంతంగా నోవోటెల్ లో శనివారం నిర్వహించారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో వందమంది ప్రతినిధులు పాల్గొనగా, గ్యాస్ట్రో ఇంటెస్టినల్ కాన్సర్ అంశాలలో ప్రవీణ్యం కలిగిన 30 మంది ప్రముఖ నేషనల్ ఫాకల్టీ సభ్యులు తమ విలువైన పాఠాలు అందించారు. ఈ కార్యక్రమం గ్యాస్ట్రో ఇంటెస్టినల్ కాన్సర్ నిర్ధారణ, చికిత్స, నిర్వాహన లో తాజా పురోగతులు పై వైద్య విద్యార్థులకు అవగాహనా కలిపించడమే లక్ష్యంగా మారింది. ఈ కోర్సులు కేసు- ఆధారిత చర్చలు, ఇంటరక్టివ్ లెక్చర్లు, తాజా పరిశోదనలు వైద్య రంగం లో జరిగిన అభివృద్ధుల పై లోతైనా విశ్లేషణలు అందించబడ్డాయి. మహాత్మా గాంధీ కాన్సర్ ఆసుపత్రి అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ వైద్య రంగం లో ఉన్నత ప్రమాణలు విద్యార్థుల శిక్షణలో అంకితభావంతో దేశంలోనే అగ్రగామిగా నిలుస్తోంది విశాఖపట్నం లోని నోవోటెల్ వేదికగా నిర్వహించిన ఈ కార్యక్రమం రాబోయే ఆంకాలజీ నిపుణుల అభివృద్ధికి ఆసుపత్రి చేస్తున్న కృషిని మరింత బలపరిచింది.

## వృత్తిపరమైన ప్రమాణాలు పాటించి పట్టణ ప్రణాళికలకు సహకారం




**విశాఖపట్నం, డిసెంబర్, 23, ప్రభాతవార్త**

భవన నిర్మాణాలకు సంబంధించి త్వరలో రానున్న ప్రభుత్వ ఉత్తర్వుల సవరణలను పురస్కరించుకుని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆర్కిటెక్ట్స్ (IIA) విశాఖపట్నం సెంటర్ ప్రతినిధుల బృందం వారు సోమవారం DTCP ఉన్నత అధికారులను కలవటం జరిగినది. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆర్కిటెక్ట్స్ (IIA) విశాఖపట్నం సెంటర్ చైర్మన్ ఆర్కిటెక్ట్ రాజేష్ నాగుల ప్రాతినిధ్యంలో ఆంధ్రప్రదేశ్కి చెందిన ఆర్కిటెక్టల బృందం డైరెక్టరేట్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ (DTCP), మంగళగిరి వద్ద నున్న అదనపు డైరెక్టర్ శ్రీ బి. శ్రీనివాసులు గారితో సమావేశమయ్యి చర్చలు జరిపారు. ఈ సందర్బంగా నగరాభివృద్ధిలో ఆర్కిటెక్ట్ ల కీలక పాత్రను వివరించటానికి సంబంధించి భవన నిర్మాణాల ఉప చట్టాలు (బై లాస్ ) పైన ప్రభుత్వ ఉత్తర్వుల ముసాయిదాకు సంబంధించి కొన్ని ముఖ్యమైన సూచనలు మరియు అభ్యర్ధనలను ప్రతినిధి బృందం సమర్పించారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆర్కిటెక్ట్స్ (IIA) విశాఖపట్నం సెంటర్ ప్రతినిధుల బృందం చేసిన పలు ప్రతిపాదనల పట్ల బి. శ్రీనివాసులు అదనపు డైరెక్టర్ DTCP వారు సానుకూలంగా స్పందించారు. వారి సలహాలు సూచనలు పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ చర్చల అనంతరం ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆర్కిటెక్ట్స్ చైర్మన్ ఆర్కిటెక్ట్ రాజేష్ నాగుల మాట్లాడుతూ ,తాము చేసిన ప్రతిపాదనలు ఆర్కిటెక్ట్ల పాత్రను కాపాడటమే కాక ఆంధ్రప్రదేశ్లో సుస్థిరమైన పట్టణాభివృద్ధికి దోహదపడతాయన్నారు. ఇందుకోసం వృత్తిపరమైన ప్రమాణాలు, పట్టణ ప్రణాళికా పద్ధతులను మెరుగుపర్చేందుకు ప్రభుత్వంతో సహకరించేందుకు కట్టుబడి ఉంటామన్నారు.

## పక్కా సమాచారం ఇవ్వండి ఎండిఓరికు వినతి..!



నక్కపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త

మండలంలోని రాజయ్యపేట గ్రామ పంచాయతీకి సంబంధించిన పూర్తిస్థాయి అభివృద్ధి పనులకు సంబంధించి గతంలో పనిచేసిన అధికారులు వివరాలు పక్కా సమాచారం ఇవ్వాలని ఆ గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు పిక్కి స్వామి ఎండిఓ దెందుకూరు సీతారామరాజుకు వినతిపత్రం అందజేశారు. పూర్తిస్థాయిలో పరిశీలించి పక్క సమాచారం అందజేస్తామని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు తెలిపారు.

## చైర్మన్ వీరబాబును సత్కరించిన తోట నగేష్



నక్కపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త

ఏలేరు ప్రాజెక్ట్ డిస్ట్రిబ్యూషన్ కమిటీ చైర్మన్ ఎన్నికైన పెద్దాపురం సీనియర్ నాయకులు వీరబాబు ను మర్యాదపూర్వకంగా మాజీ గ్రంథాలయ సంస్థ ఉమ్మడి విశాఖ జిల్లా చైర్మన్, జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు తోట నగేష్ మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భం గా అభినందనలు తెలిపిన అనంతరం జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ లను మర్యాదపూర్వకంగా కలిశారు.

## జాతీయస్థాయి హాకీ పోటీలకు నక్కపల్లి డిగ్రీ కళాశాల విద్యార్థినులు

నక్కపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త



నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థినులు ఆంధ్ర యూనివర్సిటీ మహిళల హాకీ జట్టుకు ఎంపికయ్యారు వారిలో కె.జ్యోతిశ్రీ, కె.వరలక్ష్మి, షేక్ హుస్సేన్ బీబీ, డి కౌసల్య ఉన్నారు. డిసెంబర్ 26 నుండి తమిళనాడులోని దాసన్ భారతి యూనివర్సిటీ లో నిర్వహించే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఉమెన్స్ హాకీ పోటీల్లో ఆడనున్నారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన వారిని ప్రిన్సిపాల్ డా.ఎం.శివయ్య, పీడి కె.దుర్గారావు అభినందించారు.

## దీక్ష విరమించిన దుర్గ భవానీ భక్తులు..



నక్కపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త

విజయవాడ దుర్గ భవానీ చండీ దీక్షల విరమణలు ప్రారంభమయ్యాయి. దుర్గా మాత మండల, అర్థ మండల దీక్షలు చేపట్టిన నక్కపల్లి మండలం భవానీ భక్తులు సోమవారం ఇరముడులు (బంధాలు) ధరించి విజయవాడకు బయలుదేరారు. ఈ మండలంలోని రాజయ్యపేట, అమలాపురం, ఉద్దండపురం, గ్రామాలకు చెందిన భవానీ దీక్షా పరులు, దీక్ష విరమణ లకు ఇరుముడులు ధరించి అమ్మవారి ఆలయానికి బయలుదేరారు. అమ్మవారి శరణు ఘోషతో ఆయా ప్రాంతాలు పులకించాయి.

## సిపిఎం జిల్లా కార్యవర్గంలో నక్కపల్లికి చోటు

నక్కపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త





సిపిఎం జిల్లా కార్యవర్గంలో నక్కపల్లి, ఎస్, రాయవరం మండలాలకు చోటు దక్కింది. నర్సీపట్నంలో రెండు రోజులు పాటు జరిగిన జిల్లా మహాసభల్లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా ఏం. అప్పలరాజు, జిల్లా కమిటీ సభ్యులుగా ఎం. సత్యనారాయణ, మనబాల రాజేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీనవర్గాల సమస్యల పైన పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని చెప్పారు.

## అశ్వ వాహనంపై ఆపద్బాంధవుడు



నక్కపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త

ఉపమాక క్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం అశ్వ వాహనంపై స్వామి వారి తిరువీధి సేవ నేత్ర పర్వంగా సాగింది. ముందుగా ఆలయంలో ప్రధాన ర్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, అర్చకులు భాగవతం సాయి గోపాలా చార్యులు, సందూరి గోపాల చార్యులు నిత్య హోమాలు పూజలు చేశారు. అనంతరం అశ్వ వాహనంపై ఉభయ దేవేరులతో కూడిన స్వామివారిని, పల్లకిలో గోదాదేవి అమ్మవారిని అలంకరించి మాడవీధులలో తిరువీధి సేవను నిర్వహించారు. తదుపరి ఆలయంలో గోదాదేవి అమ్మవారి మూల విరాట్ సన్నిధి వద్ద తిరుప్పావై పాశుర విన్నపం చేశారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ ఇన్స్పెక్టర్ కుర్మేశ్వరరావు, సింగరాచార్యులు, తాతాజీ కృష్ణ ప్రసాద్, గురుభగవాన రాంబాబు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కార వేదిక ఈ రెవెన్యూ సదస్సు





నక్కపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త

కార్యాలయాలు చుట్టూ తిరగకుండా నేరుగా గ్రామంలోనే వీలైనంత మేరకు సమస్య పరిష్కరించే విధంగా కృషి చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని ఆ విధంగా సమస్యలు పరిష్కార వేదికగా ఈ సదస్సు ఉపయోగపడతాయని తాసిల్దార్ ఆర్ నరసింహమూర్తి అన్నారు. మండలంలోని చినదొడ్డి గళ్ళు గ్రామంలో సోమవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తాసిల్దార్ నరసింహమూర్తి మాట్లాడుతూ రెవెన్యూ సదస్సు ద్వారా వీలైనంత మేరకు సమస్యను పరిష్కరిస్తామని లేని ఎడల వచ్చిన వినతి పత్రాలను పూర్తిస్థాయిలో పరిశీలించి 15 రోజుల్లోగా పరిష్కరించే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామానికి చెందిన మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షులు వెలగా సుధాకర్ ,మాజీ సర్పంచ్ వెలగ శ్రీనివాసరావు లతోపాటు సర్పంచ్ చంద్ర రావు, ఎంపీటీసీ తోట సత్తిబాబులు గ్రామంలో ఎప్పటినుండో ఉన్న బర్డ్ వీధిలో ఉన్న డ్రైనేజ్ సమస్యను తాసిల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. పూర్తిస్థాయిలో బౌండరీ పరిశీలించి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు పట్టాదారు పాస్ పుస్తకాలకు, భూములు సర్వేలకు సంబంధించి పలు వినతి పత్రాలను అందజేశారు. సర్వేర్ సత్తిబాబు, వీఆర్వో తదితరులు ఉన్నారు.

## గంజాయి కేసులో ముద్దాయికి 20సం.లు కఠిన కారాగార శిక్ష

అనకాపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త



గంజాయి కేసులో ముద్దాయికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష లక్ష రూపాయలు జరిమానా ను అనకాపల్లి గౌరవ 10 వ అదనపు జిల్లా కోర్టు జడ్జ్ ఎన్ శ్రీవిద్య విధించినట్లు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. ముద్దాయిలలో వంతల రాజు అల్లూరి జిల్లా జి. మాడుగుల మండలంకు చెందిన వారని అన్నారు. రెండవ ముద్దాయి వశపాలి రాంప్రసాద్ చింతపల్లి మండలంకు చెందిన వారని అన్నారు. కసింకోట మండలం తాళ్ళపాలెం జంక్షన్ వద్ద 20 కేజీల గంజాయిని కారులో తరలిస్తుండగా ఇద్దరు ముద్దాయిలు పట్టుబడ్డారని అన్నారు. కసింకోట ఎస్సై సిబ్బంది గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి ముద్దాయి లను అరెస్ట్ చేయడం జరిగిందని అన్నారు.

## అధికారులకు అభినందనలు..

### శిరీష రాణి, రెడ్డి, దెందుకూరిలను అభినందించిన ఎంపీ సీఎం రమేష్



నక్కపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లాకు జాతీయస్థాయిలో ఉత్తమ పంచాయతీలగా ఒక న్యాయం పూడి మరో తగరంపూడి పంచాయతీల వల్ల దక్కిందని ఆ విధంగా కృషిచేసిన జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులను అనకాపల్లి ఎంపీ, కేంద్ర రైల్వే స్టాండింగ్ కమిటీ కమిటీ చైర్మన్ సీఎం రమేష్ అభినందించారు. ఉత్తమ పంచాయతీలు గా రాష్ట్రపతి చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న న్యాయం పూడి సర్పంచ్ రెడ్డి వరహాలు, జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి, ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, కార్యదర్శి నరసింహ రాజులను ఆయన అభినందించారు. ముందుగా అవార్డులు వచ్చిన సందర్భంగా ఏ ప్రాతి పదికన అవార్డులు వచ్చాయి అనేది ఎంపీ రమేష్‌కు డిపిఓ శిరీష రాణి వివరించారు. సంతోషం వ్యక్తం చేసిన ఆయన ఇదే స్ఫూర్తితో జిల్లాలో అధికారులందరూ జాతీయస్థాయిలో గుర్తింపు వచ్చేటట్లు కృషి చేయాలని అన్నారు. అనకాపల్లి జిల్లాలో ఈ విధంగా కష్టపడి గ్రామాల అభివృద్ధికి పనిచేసే అధికారులు ఉండడం సంతోషదాయకమన్నారు. ఎండిఓ దెందుకూరు సీతారామరాజు న్యాయం పూడి పంచాయతీని ఒకసారి పర్యటించడానికి రావాలని కోరారు. అవార్డు గోల్డ్ ఫీల్డ్‌లను చూపించారు సంతోషం వ్యక్తం చేసిన ఆయన జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చారని జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రతి ఒక్కరిని అభినందించారు.

## మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన కొప్పిశెట్టి

నక్కపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త



నక్కపల్లి పట్టణంలో ఉన్న బాలికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ సోమవారం తనిఖీ చేశారు విద్యార్థులతో కలిసి భోజనం రుచి చూసినా ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయనతో పాటు తనిఖీ చేసిన వారిలో స్కూల్ చైర్మన్ పెద్దిరెడ్డి రమేష్, టిడిపి నాయకులు మీగడ సత్యనారాయణ మూర్తి, అల్లాడ తాతారావు, కొప్పిశెట్టి వీరబాబు, కర్రి వెంకట సత్యనారాయణ(కేవీ), నడిగట్ల రమణ, సకురు సత్యనారాయణ, అడ్డూరి పెద్ద తదితరులు ఉన్నారు.

## స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు చొరవతో చీడిగుమ్మల పంచాయతీకి రూ.కోటి నిధులతో అభివృద్ధి పనులు



గొలుగొండ డిసెంబర్ 23, ప్రభాతవార్త

శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు చొరవతో చీడిగుమ్మల పంచాయతీలో కోటి రూపాయలు నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు మాజీ ఎంపీటీసీ భీమిరెడ్డి సత్యనారాయణ గ్రామ పార్టీ అధ్యక్షుడు కామరెడ్డి గోవిందా తెలిపారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లోనే కోటి రూపాయలు నిధులు పంచాయతీకి పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంజూరుకు అయ్యన్న కృషి చేశారని అన్నారు. అలాగే అయ్యన్న సతీమణి పద్మావతి దళిత కాలనీలో ఆలయం వద్ద జరిగే నిర్మాణ పనులకు సొంత నిధులను నాలుగు లక్షల కేటాయించారని తెలియజేశారు. పంచాయతీని విధాల అభివృద్ధి చేసేందుకు అయ్యన్నపాత్రుడు, పద్మావతి ప్రత్యేక దృష్టి సాధించారని అన్నారు. మొదటి విడతలో 14 లక్షలు మంజూరు కాగా ఈ పనులు ఇప్పటికే పూర్తయ్యాయన్నారు. మరో 35 లక్షలు మంజూరు అయ్యాయని అన్నారు. వీటితోపాటు హైస్కూల్‌కు ప్రహరీ నిర్మాణంకు పది లక్షలు, ఆటస్థలం ఆధునీకరణకు పది లక్షలు కేటాయించారన్నారు. ఆరు నెలల్లోనే సుమారు కోటి రూపాయలు నిధులు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఐదేళ్లలో పంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు అయ్యన్న దంపతులు సహాయ సహకారాలు అందిస్తారని తెలియజేశారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటివ్ భీమిరెడ్డి రాంబాబు పార్టీ కార్యకర్తలు కామిరెడ్డి శ్రీరామ మూర్తి మెండం శ్రీను బొట్ట శ్రీను భీమిరెడ్డి బాబులు భీమిరెడ్డి గంగునాయుడు మజ్జి ప్రసాద్ భీమిరెడ్డి సత్తిబాబు పాల్గొన్నారు.

## గంజాయి అరికట్టడానికి ప్రభుత్వం గట్టి చర్యలు

కసింకోట, డిసెంబర్ 23, ప్రభాతవార్త



రాష్ట్రంలో గంజాయిని అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుందని అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. మండల కేంద్రమైన కసింకోటలో శ్రీ అన్నపూర్ణ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే కొనాతాల రామకృష్ణ, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పిల్లా గోవింద సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావుతో కలిసి 4.53 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. కసింకోట నుండి శ్రీ పడటమ్మ లోవకు వెళ్లే రోడ్డు 1.10 కోట్ల రూపాయలు, గోపాలపురం నుండి చిన్న ముసిడివాడ వెళ్లే రోడ్డు 1. 47 కోట్ల రూపాయలు, కసింకోట నుండి సంపతిపురం వెళ్ళు రోడ్డు 1.96 కోట్ల రూపాయల విలువగల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ యువత గంజాయి జోలికి వెళ్లొద్దని హిందూ పలికారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గంజాయిని నిర్మూలించడానికి పటిష్ట చర్యలు తీసుకుందని చెప్పారు. గత వైసిపి పాలన రాష్ట్రమంతా గంజాయి పాలన సాగిందని విమర్శించారు. నేటి కూటమి ప్రభుత్వం గంజాయి రహిత ప్రభుత్వంగా అడుగులు వేస్తుందన్నారు. గతంలో తాను మంత్రిగా ఉన్నప్పుడు కసింకోటకు మంచినీటి సరఫరాకు 65 కోట్లు నిధులు మంజూరు చేశానని ఈ సందర్భంగా తెలిపారు. గతంలో కసింకోటలో పెద్ద గుమ్మం వద్ద శాతనాదిపై వంతెనకు శంకుస్థాపన చేశానని అనివార్య కారణాలవల్ల బ్రిడ్జి నిర్మాణం చేపట్లేదని అన్నారు. పక్కనే ఉన్న ఎమ్మెల్యే కొనతాలను పిలిచి కసింకోట లో శారదా నదిపై గల వంతెనను నిర్మించాలని కోరారు. అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ మాట్లాడుతూ కొత్తూరు నుండి నర్సీపట్నం వెళ్లే రోడ్డు ఆరు లైన్లుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. అనకాపల్లి జిల్లాకు పరిశ్రమలు తెచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని అన్నారు. రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొంతుని శ్రీనివాసరావు, మండల టిడిపి అధ్యక్షుడు కాయల మురళి, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉగ్గిన రమణ మూర్తి, మాజీ వైస్ ఎంపీపీ వేగి గోపికృష్ణ, జిల్లా టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే బాబా, రాష్ట్ర కార్యదర్శి కోటిని బాలాజీ, రాష్ట్ర తెలుగు రైతునాయకులు పెంచుకోవడం రాము, మాజీ డిసిసిబి డైరెక్టర్ సిదిరెడ్డి శ్రీనివాసరావు, తెలుగు మహిళా అధ్యక్షురాలు సీరం వెంకటలక్ష్మి, సంపతిపురం సర్పంచ్ నంబారు శ్రీనివాసరావు, టిడిపి యువ నాయకులు కాండ్రేగుల సతీష్, నేను శెట్టి రమణారావు పాల్గొన్నారు.

## జాబ్ మేళాను జయప్రదం చేయండి: కొప్పిశెట్టి

నక్కపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఉపాధికల్పన సంస్థ సీడాప్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీ శనివారం పాయకరావుపేట నియోజకవర్గంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సారధ్యంలో మెగా జాబ్ ఫెయిర్ నిర్వహిస్తున్నట్లు ఆ జాబ్ మేళా ను జయప్రదం చేయాలని టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ సోమవారం స్థానిక విలేకరులకు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మెగా జాబ్ ఫెయిర్ జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా అధికారులు పాల్గొంటారని చెప్పారు. ఈ మెగా జాబ్ ఫెయిర్‌కు సుమారుగా 50 జాతీయ బహుళ జాతీయ కంపెనీలు హాజరై సుమారు రెండు వేల ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేసుకోనున్నట్లు అది కూడా పాయకరావుపేట నియోజకవర్గం జరుగుతుందని తెలిపారు. జాబ్ ఫెయిర్ ఎస్.ఎస్.సి, ఇంటర్మీడియట్, డిగ్రీ, బి.టెక్, పోస్ట్ గ్రాడ్యూయెట్, డిప్లొమా, ఐ.టి.ఐ కోర్స్‌లలో ఉత్తీర్ణత సాధించి 18 నుండి 40 సంవత్సరములు మధ్య వయస్సు ఉన్నటువంటి నిరుద్యోగ యువతి, యువకులకు డిసెంబర్ 28 తేది శనివారం ఉదయం 9గంటలు నుండి పాయకరావుపేట, శ్రీప్రకాష్ డిగ్రీ కాలేజీ నందు మెగా జాబ్ మేళాలో పాల్గొనవచ్చునని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ, యువకులు తమ వివరములను వెబ్‌సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకొని, అడ్మిట్ కార్డ్‌తో పాటుగా ఆదార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు జెరాక్స్‌లతో ఉదయం 9 గంటలకు జాబ్ మేళా జరుగు ప్రదేశానికి హాజరు కావాలన్నారు. పాయకరావుపేట నియోజవర్గంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఆ కంపెనీలో ఉద్యోగాలు వచ్చే విధంగా కృషి చేసేందుకే రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఈ మెగా జాబ్ మేలని ఏర్పాటు చేశారని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు దార్ల కృష్ణ ,పిక్కి సత్తయ్య, గంగరాజు, రాంబాబు, సూరకాసుల పెద్ద గోవిందు, పెదపూడి శంకర్రావు ఉన్నారు.





## లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

అనకాపల్లి, అక్టోబరు 23, ప్రభాతవార్త

గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ప్రోగ్రాం అధికారులను ఆదేశించారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టంపై జిల్లా స్థాయి కమిటి సమావేశం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టరు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం 1994 చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని తెలిపారు. ప్రోగ్రాం అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్కానింగ్ సెంటర్ల తనిఖీకి మండల స్థాయిలో శిశు సంక్షేమ శాఖ, తహసిల్దారు, పోలీసు అధికారులతో ప్రత్యేక కమిటీని నియమించినట్లు తెలిపారు. జిల్లా లో ప్రస్తు తం లింగనిష్పత్తి 1000మంది బాలురు, 981 బాలికలుగా ఉందని, లింగ నిష్పత్తి సమానంగా ఉండాలన్నారు. స్త్రీ పురుష లింగ నిష్పత్తి ఇకపై సచివాలయ పరిధిగా సేకరించాలని ఆదేశించడం అయినది. బాలికలను కాపాడుకోవాలని, వారిపై వివక్ష చూపకూడదని తెలిపారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నేరమన్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారు రెండోసారి గర్భం దాల్చిన మహిళల పట్ల శ్రద్ధ ఎక్కువగా చూపించి గర్భనిర్ధారణ జరగకుండా వాళ్లకి అవగాహన కల్పించాలి. చట్టం క్రింద గర్భం ధరించడానికి ముందుగాని తర్వాత గాని లింగ ఎంపికను నేరంగా పరిగణించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఏ లేబరేటరీగాని, స్కానింగ్ కేంద్రం గాని గర్భస్థ పిండం లింగాన్ని తెలిపే ఉద్దేశ్యంతో చేయరాదని ఆయన స్పష్టం చేశారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారికి మూడు సంవత్సరాల జైలు శిక్ష, పదివేల రూపాయిల జరిమానా విధించడం జరుగుతుందని జిల్లా కలెక్టరు తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షల ద్వారా ఆడశిశువు అని తెలిసి గర్భస్రావాలు చేయించడం వంటి సమాచారం తెలిస్తే 102, 104 టోల్ ఫ్రీ నంబరుకు లేదా ఆన్లైన్ గ్రీవియన్స్ ద్వారా తెలియజేయవచ్చని చెప్పారు. లింగ నిర్ధారణ పరీక్షలకు ఎవరూ వెళ్లవద్దని ఆడపిల్లలను మగ పిల్లలతో సమానంగా చూడాలని ఆమె కోరారు. ఆడపిల్ల విలువ అపారమని, మనమంతా కలిసికట్టుగా లింగ వివక్షతకు చరమగీతం పాడుదామని, ఆడపిల్ల రక్షణ బాధ్యత మనదే అని అన్నారు. ఎఎన్ఎమ్, ఆశాలు గృహ సందర్శనాలు, తదితర విధాలుగా ఆడపిల్లల సంరక్షణ ప్రాముఖ్యతను తెలియజేయాలని సూచించారు. నూతన వధూవరులకు, గర్భవతికి, అత్త మామలకు దీనిపై అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. బాల్య వివాహాలను ముందుగానే గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి, తొలి ప్రయత్నాలలోనే నిలువరించాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా ఎంఎస్‌వి కె.బాలాజీ మాట్లాడుతూ జిల్లాలో 73స్కానింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. స్కానింగు కేంద్రాలను మూడు నెలలకు ఒకసారి తనిఖీలు చేస్తున్నట్లు చెప్పారు. బాలికలు సంరక్షణపై ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. డిప్యూటీ డిఎంహెచ్వో జ్యోతి, గైనకాలజిస్ట్ శోభా దేవి ఇతర కమిటీ సభ్యులు హాజరయ్యారు.

## భూ సమస్యలపై తహశీల్దార్‌కు వినతి

నక్కపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త



నక్కపల్లి మండలం అమలాపురం పంచాయతీ శివారు పాటిమీద గ్రామంలో ఉన్న రైతులకు డి ఫామ్ భూమిలో ఉన్న సమస్యలపై మండల టిడిపి అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో తహశీల్దార్ ఆర్ నరసింహమూర్తిని కలిసి బాధిత రైతులు వినతిపత్రం సోమవారం అందచేశారు. ఈ సందర్బంగా కొప్పిశెట్టి వెంకటేష్ ఆయా రైతుల సమస్యలను తహసీల్దార్‌కి వివరించారు. కాగిత నుండి ఏపీఐసికి వెళ్లే మార్గంలో రావి నాగేశ్వరరావు,రావి చిన్నా, రావి సత్తిబాబులకి సంబంధించి 3.40 సెంట్ల భూమి 338 మరియు 340 సర్వే నెంబర్లలో భూమి రెవెన్యూ రికార్డుల్లో ఒకలాగా, రైతుల దగ్గర ఉన్న పట్టాల్లో ఒకలాగా ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని, వాటిని సరిచేసి సాగు హక్కుకి నష్టపరిహారం ఇవ్వడమే కాకుండా భూములు కోల్పోతున్న బాధిత రైతులకి నష్టపరిహారం ఇవ్వాలని తహసిల్దార్‌ని కోరారు. బాధిత రైతులకు నష్టం జరగకుండా చూడాలని ఆయన కోరారు. అమలాపురం సర్పంచ్ పెదపూడి శంకర్రావు, సూరకాసుల పెద్ద గోవిందు ఉన్నారు.

## భవన నిర్మాణ కార్మిక రంగానికి టీడీపీ సభ్యత్వం చాలా కీలకం




### జిల్లా టిడిపి మాజీ ఉపాధ్యక్షులు గొర్రెల రాజబాబు

పాయకరావుపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త

భవన నిర్మాణ కార్మిక రంగానికి టిడిపి సభ్యత్వం చాలా కీలకమని జిల్లా టిడిపి మాజీ ఉపాధ్యక్షులు గొర్రెల రాజబాబు అన్నారు.రాష్ట్ర హోం వ్యవహారాల శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు, తుని, పాయకరావుపేట భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు నారాయణరావు ఆధ్వర్యంలో పట్టణంలోని సూర్య మహల్ జంక్షన్ వద్ద సోమవారం జరిగిన మన సభ్యత్వం,మన భద్రత, మన భరోసా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు గొర్రెల రాజబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్క భవన నిర్మాణ కార్మికునికి భద్రతతో పాటు భరోసా కల్పించే విధంగా టిడిపి అధినాయకత్వం రూపొందించిన పార్టీ సభ్యత్వం కార్మిక లోకానికి ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. టిడిపి సభ్యత్వం పొందిన ప్రతి ఒక్క కుటుంబాలకు బీమా సదుపాయం భరోసాగా నిలుస్తుందన్నారు. కనుక ప్రతి ఒక్క భవన నిర్మాణ కార్మికుడు తమ కుటుంబ సభ్యులకు విధిగా టిడిపి సభ్యత్వం తీసుకోవడం ద్వారా కుటుంబాలకు భరోసా కల్పించాలని జిల్లా టిడిపి మాజీ ఉపాధ్యక్షులు గొర్రెల రాజబాబు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు, తుని, పాయకరావుపేట భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు నారాయణరావు మాట్లాడుతూ మన సభ్యత్వం, మన భద్రత,మన భరోసా కార్యక్రమం భవన నిర్మాణ కార్మికులకు ఓ వరం లాంటిదని అన్నారు. ఈ సదవకాశాన్ని కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబులకు భవన నిర్మాణ కార్మికుల తరపున తాపీ మేస్త్రీల సంఘం అధ్యక్షులు నారాయణరావు ధన్యవాదాలు తెలిపారు. టిడిపి యువ నాయకులు గొల్లపల్లి నాగు, పెదిరెడ్డి శివ, ఆ పార్టీ నాయకులు గంట థామస్, విశ్వనాధుని బాబ్జి, ఎల్లపు భద్రం,గంట అప్పారావు,పెద్ద మేస్త్రులు కోసిరెడ్డి నరసింహమూర్తి, మేడిశెట్టి కృష్ణ,పడాల నారాయణరావు, మేడిశెట్టి శ్రీను,చందా శ్రీను, ఓలేటి రాజు, పడాల ఎరకయ్య, తర దొరబాబు, నిట్ల నానాజీ దండా లవరాజు సహా కార్మికులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 22 ఫిర్యాదులు

అనకాపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త



జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక 22 ఫిర్యాదులు వచ్చాయని జిల్లా అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్ తెలిపారు. వీటిలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయని తెలిపారు. ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా అదనపు ఎస్పీ నేరుగా ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై డి.వెంకన్న పాల్గొన్నారు.





## బాల కార్మిక నిర్మూలన ర్యాలీ

చోడవరం, డిసెంబర్ 23, ప్రభాతవార్త

చోడవరం కోర్టు న్యాయవిజ్ఞాన వేదిక మండల న్యాయ సేవాధికారి సంస్థ చోడవరం పోలీస్ ఆధ్వర్యంలో సోమవారం చోడవరంలో బాల కార్మిక వ్యతిరేక ర్యాలీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ నుంచి పట్టణ వీధుల్లో ర్యాలీ నిర్వహించి చిన్న చిన్న దుకాణాల వారికి అవగాహన కల్పించారు. 14సం.ల లోపు పిల్లల్ని పనిలో పెట్టుకోకూడ దని, వారిని చదువుకోమని చెప్పాలని దుకాణదారులకు సూచించారు. అలాగే ఎవరినైనా బాల కార్మికులు నీ గుర్తిస్తే గమనించి పోలీసు వారికి గానీ ఐసిడిఎస్ అధికారులకు గాని ఫిర్యాదు చేయాలని సూచించారు. బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్యానెల్ అడ్వకేట్ బి.రాజు, చోడవరం పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పలరాజు, హెడ్ కానిస్టేబుల్ కృష్ణ బాబు, సియద్రి శ్రీనివాస్, చిన షాప్‌ల యజమానులు పాల్గొన్నారు.

## అధికారమొచ్చి ఆరునెలలు-అభివృద్ధి పనులు కోకొల్లలు



కొయ్యూరు, డిసెంబర్ 23 ప్రభాతవార్త

రాష్ట్రంలో టిడిపి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చి ఆరు నెలలే కావస్తున్నా అభి వృద్ధి పనులు మాత్రం ఎన్నో జరిగాయని జిసిసి మాజీ చైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎంవివి ప్రసాద్ అన్నారు. మం డలంలోని అంతాడ పంచాయతి, కొత్తపల్లిలో సోమవారం రూ.22 లక్షల సి సి రోడ్, డ్రైనేజీ పనుల ప్రారంభంలో పాల్గొన్న జిసిసి మాజీ చైర్మన్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎంవివి ప్రసాద్, స్థానిక సర్పంచ్ సుర్ల చంద్రరావు, ఎంపిటిసి ఇరువాడ సత్యవేణితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంవివి ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే పాడేరు నియో జకవర్గంలో సంక్షేమ కార్యక్రమాలతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగిందన్నారు. ఎటువంటి రాజకీయ బేషజాలకు పోకుండా అభివృద్దే లక్ష్యంగా అన్ని పార్టీల ప్రజాప్రతినిధులను కలుపు కుంటూ ముందుకు వెళ్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోతు న్నామని తెలిపారు. స్థానిక సర్పంచ్ సుర్ల చంద్రరావు మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధికి గత నాలుగు సంవత్సరంల నుండి కృషి చేసి దాదాపుగా చాలా పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. కాకపోతే కొత్తపల్లి గ్రామంలో పంట కాలువ ఉరి మధ్యనుండి ఉండటం వలన చిన్నపాటి వర్షం వచ్చిన కొన్ని ఇళ్లలోకి నీరుచేరడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. సర్పంచ్‌తో పాటు స్థానిక ఎంపిటిసి సత్యవేణి ఈ విషయాన్ని ఎంవివి ప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమస్యపై ఎంవివి ప్రసాద్ జలవనరుల అధికారి రామకృష్ణతో ఫోన్లో మాట్లాడి త్వరగతిన పంట కాలువ నిర్మించడానికి చర్యలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలుతో పాటు తెలుగుదేశం పార్టీ మండల నాయకులు కాకూరు చంద్రరావు, బంగారంపేట రాజు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సు సద్వినియోగం చేసుకోవాలి: జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు

పాడేరు, డిసెంబర్ 23 ప్రభాతవార్త



పాడేరు మండలం సలుగు పంచాయితీ రెవెన్యూ సదస్సు పాడేరు తహసిల్దార్ వి.త్రినాథ్ నాయుడు సారధ్యంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జి సి సి డైరెక్టర్ బొర్రా నాగరాజు పాల్గొని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం మేరకు రెవెన్యూ సమస్యలు గ్రామంలో అధికారి రెవెన్యూ యంత్రాంగం వద్ద సమస్యలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు అయన కోరారు. సర్పంచ్ గెమ్మెలి అప్పలకొండ, ఎంపీటీసీ సిహెచ్ మీనా, గ్రామ పెద్దలు ఆర్ కృష్ణారావు, దూసూరు గంగరాజు,టిడిపి యువ నాయకులు సురేంద్ర,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పారదర్శకంగా పెసా కమిటీ ఎన్నికలు నిర్వహణ..



పాడేరు,డిసెంబర్23, ప్రభాతవార్త

పాడేరు ఐటీడీఏ పరిధిలోని 239 పంచాయతీలు, మైదాన ప్రాంతమైన నాతవరం మండలములోని ఐదు పంచాయతీలు మొత్తం కలిపి 244 పంచాయతీలలోని 1026 పెసా గ్రామాలలో ఉపాధ్యక్ష, కార్యదర్శి పదవులకు 2025 జనవరి మూడవ తేదీ నుండి ఏడవ తేదీ వరకూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిం చనున్నట్లు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ తెలిపారు. సదరు ఎన్నికల నిర్వహణ నిమిత్తం మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, తహాశీల్దార్లు, ఈ.ఓ.ఆర్డీలు, మండల ప్రత్యేక అధికారులకు శిక్షణా కార్యక్రమాన్ని ఐటిడిఎ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. పార్టీ రహితంగా జరుగుతున్న సదరు ఎన్నికలలో పీసా గ్రామాలకు చెందిన గిరిజనులు ఎవరైనా పోటీ చేయవచ్చని, ప్రత్యేక గ్రామసభ సమావేశంలో చేతులెత్తే విధానం ద్వారా ఎన్నికలు నిర్వహిస్తారని, గెలచిన అభ్యర్థులకు ఐదు సంవత్సరాల పదవీ కాలం ఉంటుందని ప్రాజెక్టు అధికారి తెలిపారు. తహాశీల్దార్లు తక్షణమే ఓటర్ల జాబితాలు రూపొందించాలని పీఓ ఆదేశించారు. శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించడానికి స్థానిక స్టేషన్ హౌస్ అధికారులను సమన్వయం చేసుకోవాలని సూచించారు. అనంతరం డివిజనల్ పంచాయతీ అధికారి పి.యస్.కుమార్ మాట్లాడుతూ యం.పీ.డి.ఓలు వారి మండల పరిధిలో వున్న అన్ని పీసా గ్రామాలకు ఎన్నికల అధికారులను, సహాయ సిబ్బందిని తక్షణమే నియమించాలని, ఆయా గ్రామాలలోని ప్రభుత్వ భవనాలలో మాత్రమే ఎన్నికలకు నిర్వహణకు అవసరమైన గ్రామసభలు నిర్వహించాలని సదరు ఎన్నికల నిర్వహణకు ముందుగా అన్ని గ్రామాలలో అవగాహనా సదస్సులు నిర్వహించాలని కోరారు. ఎన్నికల నిర్వహణ,ఫలితాలతో విభేదించిన వారు 60 రోజుల్లోగా గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు వద్ద అప్పీలు చేసుకోవచ్చని అయన స్పష్టం చేసారు. అనంతరం డి.ఎల్.పి.ఓ కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మండల అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారులు ప్రభాకర రావు, వేంకటేశ్వర రావు, గిరిజన సంక్షేమ శాఖ డి. డి రజినీ పాల్గొన్నారు. ఆర్.ఓ.ఎఫ్.ఆర్ డిప్యూటీ తహాశీల్దార్ ఈశ్వరరావు మండల అధికారులకు ఎన్నికల నిర్వహణకు అవసరమైన మెటీరియల్ అందచేసారు.

## రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు ప్రత్యేక డ్రైవ్ విస్తృతం..

పాడేరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా కలెక్టర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యవర్గం సభ్యత్వ నమోదు ప్రత్యేక డ్రైవ్ విస్తృతం చేస్తుంది. ఇందులో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో సభ్యత్వ నమోదు కొరకు కార్యవర్గం విస్తృతంగా పర్యటించి అవగాహన కల్పించి సభ్యత్వ నమోదు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలు,కళాశాలలు,ప్రభుత్వ శాఖల కార్యాలయాల ఉద్యోగులందరూ రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యత్వం తీసుకుని సహకరించాలని కోరారు. రెడ్ క్రాస్ సొసైటీ సేవలను సద్వినియోగం చేసుకొని సొసైటీకి తమవంతు ఆర్థిక సాయం అందించాలని ఆయన కోరారు. పాఠశాలల్లో విద్యార్థినిలకు ఆరోగ్య భద్రత వారి లక్ష సాధన తదితర అంశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అలాగే రక్తపు నిలువలు పూర్తిగా లేకపోవడంతో జిల్లాలోని రోగులకు అత్యవసర పరిస్థితుల్లో మైదాన ప్రాంతాలకు కేజీహెచ్ లో తరలించే పరిస్థితి నెలకొందని దానిని అధిగమించేందుకు స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. అత్యవసర పరిస్థితిలో శుక్రవారం స్థానిక కాఫీ హౌస్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామని దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తం దానం చేసి సహకరించాలని కోరారు. అంతకముందు నూతనంగా ఎన్నికైన కార్యవర్గం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిని కలిసి గతంలో మాదిరిగానే రెడ్ క్రాస్ కార్యకలాపాలకు సహకరించాలని విన్నవించారు. దానికి ప్రాజెక్టు అధికారి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎస్ గంగరాజు, కార్యదర్శి జి గౌరీ శంకర్, కోశాధికారి పి సూర్యారావు, జిల్లా కోఆర్డినేటర్ వి లోహిత్, కార్యవర్గ సభ్యులు టి ప్రసాద్ నాయుడు, సంజీవరావు, గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.

## ఆ అక్రమ కట్టడాన్ని నిలుపుదల చేయండి..

కొయ్యూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త



1/70చట్టానికి విరుద్ధంగా మండలం లోని ఎం.మాకవరం పంచాయతీ, పిట్టలం గ్రామంలో గిరిజనేతరులు నిర్మిస్తున్న అక్రమ కట్టడాన్ని నిలుపుదల చేయాలంటూ మండల ఆదివాసి జేఏసీ నేతలు సోమవారం ఎం. మాకవరం రెవెన్యూ సదస్సులో అధికారులకు వినతి అందించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ గిరిజనచట్టాలకు తూట్లు పొడిస్తే సహించేది లేదని జేఏసీ మండల నాయకులు హెచ్చరించారు. మండలంలోని ఎం.మాకవరం పంచాయతీ పిట్టలం గ్రామంలో ఆటికి వీరరాఘవ, సాయి అనే గిరిజనేతరులు, గిరిజన చట్టాలను ఉల్లంఘించి, అక్రమంగా చేపడుతున్న పక్కా ఇల్లు నిర్మాణాన్ని వెంటనే నిలిపివేసి, వారిపై ఎల్టీ ఆర్ కేసు నమోదు చేసి, ఆ నిర్మాణాన్ని వెంటనే కూల్చివేయాలని ఆదివాసీ ప్రజా చైతన్య సంఘం అధ్యక్షులు, ఆదివాసీ జేఏసీ జిల్లా కమిటీ సభ్యులు పాడి లోవరాజు, జిల్లా ప్రధాన కమిటీ సభ్యురాలు శ్యామల వరలక్ష్మి డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం ఆదివాసీ జేఏసీ మండల కమిటీ సభ్యులు సాసం వాణి ప్రకాష్, కోదా రమణ, లోతా రాజు శ్రీనివాస్ తో కలిసి ఎం.మాకవరం పంచాయతీ గ్రామ సచివాలయంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మండల రెవెన్యూ అధికారులు, స్థానిక సర్పంచ్ కోడా చింతల్లి రాజుబాబు, ఎంపీటీసీ సభ్యులు పోదుగు రత్నంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ... తూర్పు గోదావరి జిల్లా మైదాన ప్రాంతం నుండి ఆటికి వీరరాఘవ, సాయి తదితర వారి కుటుంబీకులు గిరిజన ప్రాంతమైన పిట్టలం గ్రామంలోకి అక్రమంగా చొరబడి, తమ ఆర్థిక, అంగ, రాజకీయ బలాన్ని ఉపయోగించి, గ్రామంలో తిష్టవేశారని అన్నారు. అంతేకాకుండా ఇక్కడ నివసిస్తున్న అమాయక గిరిజన ప్రజలను మాయమాటలతో లోబర్చుకుని గ్రామంలోని గ్రామ కంఠం భూమిలో 9 సెంట్లలో అంతస్తుల పక్కా భవన నిర్మాణం చేపడుతున్నారని ఆరోపించారు. 5వ షెడ్యూల్ ప్రాంతంలో 1/70 చట్టాన్ని ఉల్లంఘించి వారు చేపడుతున్న అక్రమ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా వారిపై ఎల్టీ ఆర్ కేసు నమోదు చేసి, వారు చేపట్టిన అక్రమ నిర్మాణాన్ని కూల్చి వేయాలని డిమాండ్ చేశారు.

## కాఫీ కొనుగోలుకు ప్రత్యేక చర్యలు..



డుంబ్రిగుడ రూరల్, డిశంబర్ 23ప్రభాతవార్త

కాఫీ కొనుగోలుకు జిసిసి ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని నాణ్యమైన కాఫీను విక్రయించాలని పాడేరు జీసిసి డిఎం సింహాచలం అన్నారు. సోమవారం మండలం లోని మారుమూల పంచాయతీలైన గేదల బంధ, లైగండ, ఇసుక గరువు గ్రామాల్లో సందర్శించి కాఫీను ప్రైవేట్ మార్కెట్లో విక్రయించకుండా జీసిసి కార్పొరేషన్ కు విక్రయిస్తే గిట్టుబాటు ధర లభిస్తుందని పాడేరు జిసిసి డిఎం సింహాచలం అన్నారు. గ్రామల్లో పర్యటించిన ఆయన కాఫీ పై రైతులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ డిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు గతంలో కాఫీ (పాచ్ పెంట్) రూ, 285ఉండేది,ఇప్పుడు,రూ 320కు, కాపీ (చెర్రీ) గతంలో రూ, 150కు ఉన్నది. ఇపుడు రూ,170కు, కాఫీ (రోబట్రా) గతంలో రూ.80ఉన్నాదాని రూ, 100 కొనుగోలు చేస్తున్నామని ఆయన అన్నారు. ప్రస్తుతం తేమ శాతం ఎక్కువగా ఉండడంతో కొనుగోలు చేయడం ఆపి ఉన్నామని వాతావరణం అనుకూలిస్తే కాఫీ కొనుగోలు చేస్తామని ఆయన అన్నారు. ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించి దళారుల చేత మోసపోవద్దని జీసిసి కార్పొరేషన్ కు విక్రయిస్తే మంచి గిట్టుబాటు ధర వస్తుందని ఆయన రైతులకు అవగాహన కల్పించారు. 10.5% తేమ ఉండాలని, కానీ గ్రామాల్లో 22% తేమ ఎక్కువగా ఉండడంతో కొనుగోలును తాత్కాలికంగా నిలుపుదల చేసి ఉన్నామని వాతావరణం అనుకూలిస్తే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి కాపి కొనుగోలు చేస్తామని రైతులకు సూచించారు.

## పేదలను, దీనులను కరుణించాలన్నది ఆ ప్రభు మార్గం

చింతపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త



దీనుల పట్ల, పేతుల పట్ల కరుణతో ఉండాలన్నదే భగవంతుడు నేర్పిన మంచి మార్గమని స్థానిక ఆసుపత్రి నర్సింగ్ సూపరింటెండెంట్ పద్మావతి అన్నారు. తన కుమారుడు హేమంత్ కుమార్ జన్మదినాన్ని మరియు క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని పిజె స్టీఫెన్ పాల్ ఫౌండేషన్ ప్రోత్సాహంతో ఆసుపత్రిలోని సెక్యూ రిటీ సిబ్బందికి దుస్తులు, రోగులకు పండ్లు, రొట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చావు బతుకుల మధ్య ఉన్న తన కుమారుడు హేమంత్ కుమార్ పరిస్థితి విషమంగా ఉన్న సమయంలో తాను యేసు ప్రభువును నమ్ముకున్నానన్నారు. నాటి నుంచి కుమారుని జన్మదినం, అదే క్రమంలో యేసుక్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పర్వదినాలను పురస్కరించుకొని పిజె స్టీఫెన్ పాల్ ఫౌండేషన్ వారి సహకారంతో నేడు ఆసుపత్రిలోని సెక్యూరిటీ సిబ్బందికి బట్టలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, రొట్టెలు అందించడం జరిగిందన్నారు. అందరికీ ప్రభువైన యేసు క్రీస్తు చూపిన సన్మార్గంలో నడుస్తూ నిరు పేదలు, నిర్భాగ్యులు, దీనులైన ఎంతోమంది ప్రజలకు ప్రతినెల తనకు తోచిన సహాయంగా తోచిన విధం గా సహాయపడాలన్న తన కుమారుని కోరిక మేరకు గడచిన కొన్నేళ్లుగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నానన్నారు. ప్రస్తుతం తన కుమారుడు ఆరోగ్యంగా ఉండడానికి తాను నమ్ముకున్న యేసుక్రీస్తు నిజమైన దేవుడని నమ్ముతున్నానన్నారు. ప్రతి ఒక్కరూ సన్మార్గాన్ని ఎంచుకుని ముందుకు సాగాలని ఆమె సూచించారు. ఆసుపత్రి వైద్యులు చంద్రశేఖర్, రమేష్, సాయికృష్ణ, సుచిత్ర, రుక్మిణి, సరోజినీలతోపాటు ల్యాబ్ టెక్నీషియన్ అనిల్, ఆసుపత్రిలోని వైద్యారోగ్య సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## 26 27 తేదీల్లో బీజేపీ మండల అధ్యక్ష ఎన్నికలు

కొయ్యూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త



అల్లూరి జిల్లాలోని 22 మండలాల్లో ఈనెల 26, 27 తేదీల్లో బిజెపి మండల అధ్యక్ష ఎన్నికలు నిర్వహించనున్నట్టు సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన బిజెపి కోర్ కమిటీ సమావేశంలో నేతలు నిర్ణయించారు. జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా రిటర్నింగ్ అధికారి పుట్టా గంగయ్య, ఆంధ్ర ప్రదేశ్ టైగర్ డైరెక్టర్ కూడా కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యా రు. సమావేశంలో పలు ముఖ్యంశాలపై చర్చించారు. ఇందులో భాగంగా మండల కమిటీ ఎన్నిక జిల్లా కమిటీ ఎన్నిక గురించి పార్టీ ఇచ్చిన సూచనలు మేరకు 26 తారీకు నుండి 27 వరకు మండల అధ్యక్ష ఎన్నికలు 22 మండలాల్లో నిర్వహించాలని, మండల రిటర్నింగ్ అధికారులను నియమించి, ఆయా మండలాలకు జిల్లా రాష్ట్ర బాధ్యత కలిగిన నాయకులకు అప్పగించాలని నిర్ణయించారు. పార్టీ యొక్క బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. స్థానికంగా పార్టీ బలోపేతం చేయుటకు పోలింగ్ బూత్ స్థాయిలో కమిటీలు, మండల కమిటీలు అన్ని మోర్చ కమిటీలు ఏర్పాటు చేసి రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేసే విధంగా ఎన్డీఏ కూటమి పార్టీలతో కలిసి ముందుకు వెళ్లాలని నిర్ణయించారు. జిల్లా అభివృద్ధి కోసం పనిచేయాలని సూచనలు అందించారు. ఈనెల 26న కొయ్యూరు మండల అధ్యక్ష కార్యవర్గ ఎన్నికకై కోర్ కమిటీ నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పార్లమెంట్ సంయోజకులు జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, బుజ్జి రెడ్డి, బుల్లి కొండల దొర, శెట్టి రాజు, పాడేరు అసెంబ్లీ కన్వీనర్ కూడా కృష్ణారావు మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జిల్లా ఉపాధ్యక్షులు రీమల చంద్రరావు ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులుఅ రీమల రాజు, కుడుముల వెంకటరమణ, మండల అధ్యక్షులు అప్పలరాజు, మండలనేత మేడిబోయిన చక్రరావు, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గాలిదేవుడు, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు నెల్లి సత్తిబాబు, మహిళా మోర్చా మండల అధ్యక్షులు, మంగ తల్లి, మండల ప్రధాన కార్యదర్శి కొర్ర త్రినాథ్ అధిక సంఖ్యలో పార్టీనేతలు పాల్గొన్నారు.

## బురుగువాడ నీటి పథకాన్ని పరిశీలించిన సర్పంచ్ వెట్టి లక్ష్మి

వి.ఆర్.పురం, డిశంబర్ 23, ప్రభాతవార్త



మండలంలోని పెదమట్టపల్లి గ్రామ పంచాయతీ పరిదిలోని బురుగువాడ గ్రామంలో మరమ్మత్తులకు గురైన జల్ జీవన్ మిస్సన్ నీటి పథకాన్ని సోమవారం స్దానిక సర్పంచ్ వెట్టి.లక్ష్మి పరిశీలించారు. నీటి ట్యాంకు పగగలటంతో, గత కొద్ది రోజులుగా గ్రామంలో నీటి ఎద్దడి నెలకొంది. దీంతో స్దానిక గిరిజనులు నీటి కొరకు ఇబ్బంది పడుతున్నామని సర్పంచ్‌కు దృష్టికి తీసుకొని వెళ్ళారు. వెంటనే స్పందించిన సర్పంచ్, గ్రామ పంచా యతీ కార్యాదర్శి శివప్రసాద్‌ను తీసుకువెళ్ళి ట్యాంక్ ను పరిశీలించారు. వెంటనే ట్యాంకు మరమ్మత్తులు చేయించి, గ్రామంలో మంచి నీటి సమస్యను పరిష్కరిస్తానని ఆమె గిరిజనులకు హామి ఇచ్చారు. సిపిఎం మండల కార్యాదర్శి పులి సంతోష్ కుమార్, సిపిఎం నాయకులు పోడియం శ్రీరామమూర్తి, కారం సత్తిబాబు, సీతయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రపంచానికి క్రీస్తు ప్రేమను పంచాలి..

చింతపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త

క్రైస్తవులు పేదలకు క్రీస్తు ప్రేమను ఆయన చూపిన దయను మార్గాన్ని పంచాలని తమిళనాడుకు చెందిన వరల్డ్ గాస్పల్ మిషన్ సొసైటీ పాస్టర్ జేమ్స్ క్రిష్టఫర్ అన్నారు. సోమవారం స్థానిక ఆదివాసి ప్రభావిత పదం చర్చిలో పాస్టర్ డి.ఈనక్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనం గా జరిగాయి. ఈ సందర్భంగా పాస్టర్ జేమ్స్ క్రిష్టోప్పుడు మాట్లాడుతూ మానవుల పాప పరిహారార్థం ఏసుక్రీస్తు మానవ రూపంలో జన్మించా రన్నారు. మానవులకు ఆయన ప్రేమ కరుణ సన్మార్గంలో జీవించే విధానాన్ని నేర్పించిందన్నారు. క్రిస్మస్ పురస్కరించుకుని ప్రతి క్రైస్తవుడు పేదలను అభాగ్యులను గుర్తు చేసుకోవాలన్నారు. ఇరుగుపొరుగు కుటుంబ సభ్యులు పేదలతో కలిసి క్రిస్మస్ వేడుకలు చేసుకోవాలన్నారు. క్రీస్తు బోధలను అనుసరించడం వలన శాంతి సమాధానాలు కలుగు తాయన్నారు. బైబిల్ కళాశాల ప్రిన్సిపల్ ఎం.నిర్మల్ కుమార్, ఆదివాసి ప్రభావిత పదం సీనియర్ పాస్టర్ వి.సోమరాజు, బోధకులు ఏసురత్నం మురళి వెంకటరమణ బాలరాజు, సంఘ పెద్దలు బుజ్జిబాబు, అశోక్ కూటమి నాయకుడు రీమల ఆనందరావు పాల్గొన్నారు.






## కింద్రలో రెవెన్యూ గ్రామసభ



రాజవొమ్మంగి, డిసెంబరు 23, ప్రభాతవార్త

కింద్ర గ్రామంలో సోమవారం రెవిన్యూ గ్రామ సభ సర్పంచ్ బూసరి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపిపి గోము వెంకట లక్ష్మి పాల్గొని అధికారులతో కలిసి అర్జీలను తీసుకొన్నారు. ఈ పాస్ బుక్స్, ఎఫ్ లైన్ సర్వే, మ్యుటేషన్లు, మొత్తం 66 అర్జీలు వచ్చాయని ఆర్.ఐ చెల్లయ్యమ్మ తెలిపారు. సర్పంచ్, బూసరి సత్యనారాయణ ఎంపీపీ గోము వెంకట లక్ష్మి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎన్.చెల్లయమ్మ, గ్రామ రెవెన్యూ అధికారి కె. ద్రాక్షాయనీరావు, గ్రామ సర్వేయర్స్ విశ్వమ్మ, అప్పన్న రెడ్డి, పార్థు, 58 మంది రైతులు పాల్గొన్నారు.

## జడ్డంగి సచివాలయంలో ఏడు రోజులు ఆధార్ సేవలు

రాజవొమ్మంగి, డిసెంబరు 23, ప్రభాతవార్త



జడ్డంగి గ్రామ సచివాలయంలో ఏడు రోజులు పాటు ఆధార్ కేంద్రం కొనసాగుతుందని ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వర రావు తెలిపారు. 23 తేదీ నుండి 28తేదీ వరకూ ఆధార్ లో పుట్టిన తేదీ మార్పు, పేరు, చిరునామా, ఆధార్ అప్ డేట్, ఆధార్ నమోదు చేసుకోవచ్చునని అన్నారు. ఫోటో మార్పు, వేలిముద్రలు అప్ డేట్, ఫోన్ నెంబర్ లింకు, ఈ మెయిల్ లింకు, పురుషులకు బదులు స్త్రీ గా నమోదు అయినా మార్పు చేసుకోవచ్చునని, ఆధార్ తీసుకొని 10సం.లు పూర్తి అయినవారు అప్ డేట్ చేయించుకోవాలని తెలిపారు.

## దోనెలపాలెం పీసాసభ వాయిదా

రాజవొమ్మంగి, డిసెంబరు 23, ప్రభాతవార్త

సోమవారం దోనెలపాలెం గ్రామంలో జరగాల్సిన పీసా గ్రామసభ 26 తేదీ వాయిదా పడినట్లు టి.సూరయ్య రెడ్డి తెలిపారు. గొబ్బిలమడుగు, బోనంగిపాలెం గ్రామాల్లో సర్పంచ్ సవిరాల చంద్రుడు అధ్యక్షతన పీసాసభలు జరిగాయి. గొబ్బిలమడుగు గ్రామ కమిటీ ఉపాధ్యక్షులుగా రెడ్డి అబ్బాయి రెడ్డి, కార్యదర్శిగా పీరు భద్రరావు, బోనంగిపాలెం గ్రామ కమిటీ ఉపాధ్యక్షులుగా చోడి చంద్రరావు, కార్యదర్శిగా కుంజం గంగరాజులను ఎన్నుకోవడం జరిగింది. టి.సూరయ్యరెడ్డి, విఆర్వో సరస్వతి, పంచాయితీ కార్యదర్శి శిరీష, సర్వేయర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు. 24 తేదీ మంగళవారం రాజవొమ్మంగి, జడ్డంగి, లబ్బర్తి గ్రామాల్లో పీసా గ్రామసభలు జరుగనున్నాయి.

## తెల్లకొండలో రగ్గులు పంపిణీ చేసిన సేవారథి స్వచ్ఛంద సేవకులు



రాజవొమ్మంగి, డిసెంబర్ 23, ప్రభాతవార్త

మండలంలో గల తెల్లకొండ గ్రామస్తులకు సోమవారం సేవారథి స్వచ్ఛంద సేవకులు రగ్గులను పంపిణీ చేశారు. బోర్నగూడెం ఆశ్రమ పాఠశాల ఆఫీస్ సబార్డినేట్ దేవరపల్లి తాతాజీ రగ్గులను దాత ఇవ్వగా వాటిని సేవారథి స్వచ్ఛంద సేవకులు చోడి బాబు సుధాకర్ అందించారు. కార్యక్రమంలో సేవారథి స్వచ్ఛంద సేవకులుగా బీరబోయిన ప్రవీణ్, నేతులు జాషువా పాల్గొన్నారు.

## బొంతువలస ఘాటిలో బైకు ప్రమాదం - మహిళకు తీవ్ర గాయం



గూడెంకొత్తవీధి, డిసెంబర్ 23, ప్రభాతవార్త

మండలంలో కొయ్యూరు సరిహద్దు ప్రాంతమైన బొంతువలస ఘాటీ రోడ్లో ద్విచక్ర వాహనం ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో బూదరాల గ్రామానికి చెందిన సీందేరి దేవి అనే మహిళకు తీవ్ర గాయాలయ్యాయి.భర్త కుమారునితో కలిసి ప్రయాణించేప్పుడు వాహనం అదుపుతప్పి బోల్తా పడినట్లు స్థానికులు తెలిపారు. మహిళ పరిస్థితిని గమనించిన స్థానికులు హుటాహుటిన పెదవలస ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అందించిన పెదవలస వైద్యులు మెరుగైన వైద్యం కోసం చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. బొంతువలస ఘాటి రోడ్లో తరచూ ప్రమాదాలు జరుగుతు న్నాయని ఆ రోడ్డు గుండా ప్రయాణం చేయాలంటే సాహసం చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి రక్షణ గోడలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## దేశంలో రైతే రారాజు : జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు



పాడేరు,డిసెంబర్23,ప్రభాతవార్త

దేశానికి..రాష్ట్రానికి రైతే రాజంటూ ఆ రైతుల రుణం ప్రతి ఒక్కరూ తీర్చు కోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు పిలుపు నిచ్చారు. రైతు దినోత్సవం సందర్భంగా పాడేరు మండలం కిండంగి గ్రామానికి చెందిన శెట్టి దేముల్లు, తలారి కొండబాబు అనే రైతులకు పూల బోకెల అందజేసి శాలువాలు కప్పి ఘనంగా జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు ఘనంగా సత్కరించారు.

## నేటి నుండి పీసా గ్రామ సభలు

గూడెంకొత్తవీధి, డిసెంబర్ 23, ప్రభాతవార్త



మండలంలో గ్రామ పంచాయతీలలో పీసా దినోత్సవ వేడుకల సందర్భంగా 24వ తారీఖు నుండి పీసా గ్రామసభలు నిర్వహించ బడతాయని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు. అన్ని గ్రామ పంచాయితీలలో సర్పంచులు, ఎంపీటీసీలు, అన్ని శాఖల అధికా రులు, పిసా కమిటీ సభ్యుల, ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిం చాలని కార్యదర్శులకు సూచించారు. ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా ప్రజా ప్రతినిధుల సమన్వయంతో కార్యక్రమం దిగ్విజయంగా పూర్తిచేయాలని ఆయన ఆదేశించారు.


## జికెవీధి యుసిఐఎం చర్చిలో క్రిస్మస్ వేడుకలు



గూడెంకొత్తవీధి, డిసెంబర్ 23, ప్రభాతవార్త

మండలంలో యుసిఐఎం చర్చిలో క్రిస్మస్ వేడు కలను స్థానిక సంఘ సేవకులు జాన్ మార్క్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మధుర మైన ఆటపాటలు నడుమ సంబరాలతో పలువురు వక్తలు క్రీస్తు సందేశాన్ని అందించారు. ప్రేమ ఆప్యాయతకు ఏసుక్రీస్తు నిర్వచనమని ప్రతి ఒక్కరితో ప్రేమగా మెలగటం దేవుని బిడ్డలుగా అలవర్చుకోవాలని ప్రేమతో తెలిపారు. పాపుల మైన తమ కొరకు ఏసుక్రీస్తు శిక్ష అనుభవించాడని బైబిల్ సందేశాలను బాధ్యతగా స్వీకరించాల న్నారు. పరిశుద్ధాత్మ కలిగి ప్రపంచానికి ప్రేమ చాటాలని చక్కటి వాక్యపు సందేశం ద్వారా చాటి చెప్పారు. పలు ప్రాంతాల నుండి దైవ సేవకులు,సంఘ సభ్యులు, క్రైస్తవ సోదర సోదరీమణులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## హిట్ అండ్ రన్ మోటార్ యాక్సిడెంట్స్‌పై అవగాహన



పాడేరు,డిశంబర్23, ప్రభాతవార్త

హిట్ అండ్ రన్ కేసులలో ఆచూకీలేని వాహన ప్రమాదాలపై ప్రజలకు అవగా హన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ తెలిపారు. సోమవారం హిట్ అండ్ రన్ కేసులకు సంబంధించి హైబ్రిడ్ విధానంలో మొదటిసారిగా జరిగిన కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రమాదం జరిగిన సందర్భం లో వాహనాన్ని గుర్తించలేనప్పుడు సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయవచ్చని అశోక్ లేలాండ్ వాహనం ప్రమాదంలో మరణించిన వ్యక్తి వారసులకు రెండు లక్షల పరిహారాన్ని, శాశ్వత అంగవైకల్యానికి రూ.50వేల పరిహారాన్ని ప్రభుత్వం అందజేస్తుందని అయన తెలిపారు. ఈ అంశానికి సంబం ధించి ప్రజలలో అవగాహన లేనందున సంబంధిత శాఖ అధికారులు సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పిం చాలని స్పష్టం చేశారు. గుర్తు తెలియని వాహనాలు ఢీ కొడితే ఎవరైనా పరిహారం కోసం సంబంధిత సబ్ కలక్టర్‌కి ఫారం -1 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. సుప్రీమ్ కోర్ట్ ఆదేశాల మేరకు జిల్లా పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేసామని అయన తెలిపారు. జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ చైర్ పర్సన్ మరియు క్లెయిమ్ సెటిల్మెంట్ కమీషనర్, పాడేరుసబ్ కలెక్టర్ క్లెయిమ్స్ విచారణ ఆఫీసర్, సభ్యులు డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ పాడేరు, జిల్లా వైద్య అధికారి, జిల్లా ఆర్ టి ఒ ఆఫీసర్, దిలీప్ పాత్రో ఫౌండర్/సెక్రటరీ ది ఎబిలిటీ పీపుల్ విశాఖపట్నం, సాయి కిశోరే బ్రాంచ్ మేనేజర్, అనకాపల్లి యునైటెడ్ ఇండియా భీమా కంపెనీ లిమిటెడ్ అని తెలిపారు.క్లెయిమ్ దరఖాస్తు చేసిన నెల రోజులు లోపు క్లెయిమ్స్ విచారణ ఆఫీసర్ నివేదిక క్లెయిమ్ సెటిల్మెంట్ కమీషనర్ ఇవ్వలిని సూచించారు. క్లెయిమ్ సెటిల్మెంట్ కమీషనర్ నివేదిక వచ్చిన 15 రోజులలో భీమా మొత్తం మంజూరు చేస్తామని తెలిపారు. ప్రతి నెల ఆఖరి మంగళవారం రివ్యూ మీటింగ్‌లో నెలవారీ పీరియాడికల్ నివేదిక కమిటీకి ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రతి అధికారి సంబంధిత పాత్రలను ఆలస్యం లేకుండా వెంటనే జారీ చేయాలనీ ఆదేశించారు. ఇతర జిల్లలో ఎక్కడైనా హిట్ అండ్ రన్ మోటార్ యాక్సిడెంట్స్ జరిగినచో అ ప్రాంతంలో సంబంధిత అధికారులు అ బాధితులు చిరునామా బట్టి అ జిల్లా అధికారులకు తెలియపరచాలని సూచించారు. సంయుక్త ట్రాక్టర్ ఎంజే అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ పాడేరు సౌర్య మాన్ పటేల్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె ప్రమోద్, జిల్లా రవాణా అధికారి లీలా ప్రసాద్, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జమాల్ బాషా, వర్చ్యువల్ లో సబ్ కలెక్టర్ రంపచోడవరం కల్ప శ్రీ,సివిల్ జడ్జి, సెక్రటరీ డియల్ఎస్ఎ ఎం. వెంకట శేషమ్మ, సాయి కిశోరే బ్రాంచ్ మేనేజర్, యునైటెడ్ ఇండియా భీమా కంపెనీ లిమిటెడ్ అనకాపల్లి తదితరులు పాల్గొన్నారు.

## కోరికలను అదుపులో ఉంచుకోవడం ద్వారానే నవ సమాజ నిర్మాణం సాకారం

### కిషోరి వికాసం కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యుడు బాలయ్య

చింతపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త



కౌమార దశలో కోరికలను అదుపులో ఉంచుకోవడం ద్వారా నవ సమాజం నిర్మాణం సాకా రం అవుతుందని జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. చింతపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టుకు సంబంధించి మం డల స్థాయి కిషోర్ వికాసం శిక్షణా కార్యక్రమం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఐసిడిఎస్ సిడిపిఓ జీవి రమణి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జడ్పిటిసి పోతురాజు బాలయ్య, ఎంఈఓ పనసల ప్రసాద్ లు మాట్లాడుతూ మానవ జీవితంలో శారీరకంగా, మానసికంగా మార్పులు వచ్చే దశ కౌమార దశ అన్నారు. తెలిసి తెలియని ఈ దశలో బాలబాలికలు కోరికలను అదుపులో ఉంచుకోలేని విధంగా వ్యవహరిస్తుం టారన్నారు. అటువంటి దశలో వారికి అవగాహన కల్పించి సన్మార్గంలో నడిచే విధంగా తీర్చిదిద్దవలసిన అవసరం అటు తల్లిదండ్రులలోను, ఇటు ఉపాధ్యాయులలోనూ ఉందన్నారు. అదే క్రమంలో గ్రామాలలో ఉన్న అంగన్వాడీలు, ఆశాలు, మహిళా సంరక్షణ అధికారినిలు, ఏఎన్ఎం తదితరులంతా గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించవలసిన అవసరం ఎంతైనా ఉందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇదేవిధంగా బాల్యవివాహాలను నిలువరించేందుకు గ్రామంలోని అంగన్వాడి లు, ఆశా కార్యకర్త లతో పాటు సచివాలయ సిబ్బంది సహకారం అవసరమన్నారు. గ్రామాలలో ఎక్కడైనా బాల్యవివాహాలు జరిపేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే ప్రస్తుతం ఉన్న చట్టాలపై గ్రామాలలో అవగాహన కార్యక్రమాల ద్వారా వాటిని వివరించాలన్నారు. మన్య ప్రాంతంలో అవగాహన రాహిత్యం వలన తల్లిదండ్రులు పిల్లలకు చిన్నతనంలోనే వివాహాలు జరిపించేందుకు ప్రయత్నాలు చేస్తుంటారని అటువంటి వాటిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. బాల్య వివాహాల వలన జరిగే నష్టాన్ని వివరించాలన్నారు. మండలంలో ఉన్న 22 సచివాలయాలకు సంబంధించి ఉన్న ఉద్యోగులంతా వీటిపై దృష్టి సారించాలన్నారు. గ్రామాలలో బాల్యవివాహాలు జరిగితే అందుకు గ్రామాలలో ఉన్న ఉపాధ్యాయులు, అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలతో పాటు సచివాలయ సిబ్బందిని బాధ్యులను చేయవలసిన అవసరం ఉంటుందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు స్వామి, విజయ కుమారి లతోపాటు ఐసిడిఎస్ సూపర్వైజర్లు సత్యవతి, గౌహరున్నీషా, అప్పల నరస, గౌరీ, అధిక సంఖ్యలో అంగన్వాడీలు, సచివాలయంలోని అన్ని విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు.

## అదృశ్యమైన విద్యార్థి.. శవమై ప్రత్యక్షం..?

కొయ్యూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త



ఈనెల 13 సాయంత్రం నుండి అదృశ్యమైన కొయ్యూరు గురుకుల పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి వంతల మనోజ్ తేజ్ (14) ఎట్టకేలకు శవమై ప్రత్యక్షమయ్యాడు. విద్యార్థి అదృశ్య మైన రోజు నుండి పాఠశాల ప్రిన్సిపాల్ అల్లు సన్యాసినాయుడు, వైస్ ప్రిన్సిపాల్ మోహన్, ఇతర సిబ్బంది ఉన్నతాధికారుల కు, తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడం తో పాటు, కొయ్యూరు పోలీసులకు కూడా ఫిర్యాదు చేసిన సంగతి విధితమే. ఈ క్రమంలో ఎవరికి వారుగా ఇన్ని రోజులు విద్యార్థి ఆచూకీకై గాలిస్తూనే ఉన్నారు. అయితే గురుకుల పాఠశాలకు వెనుక భాగాన ఉన్న ఒక వ్యవసాయ చెరువులో ఒక గుర్తు తెలియని మృతదేహం ఉన్నట్టు కొంతమంది ద్వారా తెలుసుకున్న పోలీసులు, సీఐ వెంకటరమణ నేతృత్వంలో కొయ్యూరు ఎస్ఐ కిషోర్ వర్మ సూచనతో, మంప ఎస్సై శంకర్ రావు తమ సిబ్బంది తోనూ, అలాగే ఎంపీపీ బడుగు రమేష్ బాబు, పాఠశాల సిబ్బందితో కలిసి సోమవారం రాత్రి సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని గుర్తించే ప్రయత్నం చేశారు. మృతదేహాన్ని సహచర విద్యార్థి కి చూపించగా, ఆ మృతదేహం అదృశ్యమైన విద్యార్థి మనోజ్ తేజ్ దే గా గుర్తించాడు. అయినప్పటికీ మృతదేహాన్ని బయటకు తీసిన తర్వాతే పూర్తిగా నిర్ధారించగలమని ఎంపీపీ బడుగు రమేష్ బాబు, మంప ఎస్సై శంకర్ రావు అభిప్రాయపడ్డారు. ఇదిలా ఉండగా మృతదేహాన్ని బయటకు తీయడం అతి కష్టంగా ఉండడంతో పోలీసులు తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. కాగా విద్యార్థి మనోజ్ తేజ్ ఎందుకు, ఎలా? చనిపోయి ఉంటాడనేది అనుమానాస్పదంగానే ఉంది.

## జిసిసికాఫీకి గిట్టుబాటు ధర కల్పించాలి

పాడేరు,డిసెంబర్23, ప్రభాతవార్త



గిరిజన కోపరేటివ్ సంస్థ (జిసీసీ) ప్రకటించిన కిలో కాఫీకి 320 కాఫీ రేటు గిట్టుబాటు కాదనీ కిలో కాఫీకి 500 గిట్టుబాటు ధర కల్పించా లనీ ఆంధ్రప్రదేశ్ గిరిజన కాఫీ రైతు సంఘం జాతీయ నాయకులు పాలిక లక్కు డిమాండ్ చేశారు. జిసిసి చైర్మన్ ప్రకటించిన కాఫీ రేటు గిట్టుబాటు కాదనీ ఆంధ్రప్రదేశ్ గిరిజన కాఫీ రైతు సంఘం జాతీయ నాయకులు పాలికి లక్కు ఈ ప్రకటన ద్వారా తెలిపారు. అంతర్జాతీయంగా చూసుకున్నప్పుడు కాఫీ రేటు విపరీతంగా పెరిగి ఉన్నది. కిలో కాఫీ పార్ట్మెంట్ 450 నుండి రూ.500 వరకు కొనుగోలు చేస్తున్నారన్నారు.ప్రైవేట్ దళా రులు 350 నుంచి 400 కొనుగోలు చేస్తున్నారు దానికి ఆధారంగా రెట్లు పెంచాలనీ నిత్యవసర వస్తు వులు ధరలు ఆకాశాలు అంటుతున్న వేళ గిరిజన ప్రాంతంలో వాణిజ్య పంట అయిన కాఫీని నమ్ముకుని జీవిస్తున్నామని అకాల వర్షాలు తుఫాన్ కారణంగా వేసుకున్న రాజీవ్ చిక్కులు కూడా పూర్తిగా నష్టపోయారన్నారు. గంజాయి మాని కాఫీ పంటపై దృష్టి పెట్టి కాఫీ ని సాగు చేస్తున్న యువ రైతులు అందరికీ గిట్టుబాటు ధర వస్తేనే తమ ఆదాయాన్ని పెంచుకోవడానికి తమ కుటుంబ పోషణకి ఉపయోగపడు తుందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఐటిడిఏ, జిసిసి ఎఫెక్ట్స్ కమిటీ కాఫీ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని లక్కుడిమాండ్ చేసారు. కాఫీ రైతులు కాఫీని సాగు చేస్తున్నారు దానికి వారి రైతుల ఆర్థిక అభివృద్ధి చెందాలంటే కిలోకాఫీకి రూ.500, కిలోచెర్రీ రూ.300, కిలో కాఫీ పండు రేటు 100 పెంచాలని గిరిజన కాఫీ రైతు సంఘం జాతీయ నాయకులు పాలికి డిమాండ్ చేసారు.

## క్రీస్తు ఆశీస్సులు అందరిపై ఉండాలి...



పాడేరు,డిశంబర్23, ప్రభాతవార్త

యేసు క్రీస్తు ఆశిస్సులు జిల్లా ప్రజలపై పై ఉండా లని జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ ఆకాం క్షించారు. స్థానిక కాఫీ హౌస్‌లో ఏర్పాటు చేసిన హైటీ క్రిస్టమస్- 2024 కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం క్రిస్టియన్ హైటీ కార్యక్రమన్నారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందని, ముందస్తుగా క్రిస్టమస్ శుభాకాంక్షలు అందజేస్తున్నానని తెలిపారు. పాస్టర్లకు గౌరవ వేతనం కింద నెలకు ఐదు వేల రూపాయలు ప్రభుత్వం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. క్రిస్టియన్ విద్యార్థులు విదేశాల్లో చదువుకునేందుకు ఉన్న అవకాశాన్ని క్రిస్టియన్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాస్టర్లలో గ్రూపులు ఉండకూడదని చెప్పారు. అందరూ సమానంగా ఉండాలని. ఒకరితో ఒకరు శాంతి, సహనం, ప్రేమతో మెలగాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. క్రిస్టియన్లు సమస్యలపై దృష్టి సారిస్తామన్నారు. కేండిల్ వెలిగించిన అనంతరం క్రిస్టమస్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జేసీ డా.అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్ ఏపీఎంఐపి పిడి రహీం, పలువురు జిల్లా అధికారులు, జిల్లాలోని ఆయా సంఘాలకు సంబంధించి పాస్టర్లు, విశ్వాసులు, పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులకు 38 వినతులు

పాడేరు, డిశంబర్23, ప్రభాతవార్త

రెవిన్యూ సదస్సు 38 వినతులు స్వీకరించామని జిల్లా కలక్టరు ఎ.ఎస్.దినేష్ కుమార్ పేర్కొ న్నారు. సోమవారము రంగ శీల గ్రామము హుకుంపేట మండలంలో రెవిన్యూ సదస్సులలో మాట్లాడుతూ ఎన్ హెచ్ ఇ 516 రోడ్లలో నష్టపోయిన రైతులకు సర్వే జరిపి న్యాయం చేయమని, హై వే విస్తరణ నిమిత్తము రైతులు భూములు నుండి మట్టి తీసిన వారికి నష్టపరిహారం ఇప్పించమని ఆయా సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్ రిజిష్టర్డ్ డాక్యుమెంట్స్ ఉన్న వారు విఆర్ ఒను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. యజమాని మృతిచెందిన వారి స్థానములో కుటుంబ సభ్యులలో ఒకరు ముటేషన్ పెట్టుకోవాలని తెలిపారు. పట్టా విడదీసుకోను టకు అన్నదమ్ములు ముటేషన్ పెట్టుకోవాలని తెలిపారు. రీ సర్వే ప్రకారం సర్వ్ నంబర్లు, విస్తీర్ణములు, సరిహద్దులు సరిదిద్దుకోవాలని మొదలగు విషయాలపై సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసిల్దార్ సిహెచ్ కృష్ణారావు, విఆర్ ఒ ఎం. శ్రీనివాస రావు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



### మాధవధార,మురళి నగర్‌లో 22@ భూములు

## సమస్యలు పరిష్కారిస్తా ..

### ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు




మాధవదార, డిసెంబర్, 23, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 50,51వ వార్డుకు సంబందించి సోమవారం మాధవధార మాధవస్వామి కళ్యాణ మండపంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజలు నుంచి 22@ భూములకు సంబదించిన,వీధి దీపాలు,సాయిరాం నగర్ ప్రాంతంలో రోడ్డు ఏర్పాటు,కొండ ప్రాంత ప్రజలకు ఇళ్ల పట్టాలు అందించాలని ప్రజలు నుంచి వచ్చిన వినతులు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాధవధార,మురళి నగర్ లో ఎక్కువగా ఉన్న 22ఏ భూములు సమస్య విషయమై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి ప్రత్యేక జిఓ తీసుకొని వచ్చేందుకు కృషి చేస్తామన్నారు.నియోజకవర్గంలో వీధి దీపాలు మరమ్మతులు చేపడుతున్నామని త్వరలో జీవీఎంసీ ద్వారా నూతన వీధి దీపాలు ఏర్పాటు చేస్తామన్నారు.సాయిరాం నగర్ లో గల రోడ్డు నిర్మాణం సాంకేతిక,న్యాయ పరమైన సమస్యలకు పరిష్కారం అయ్యేలా చూసి రోడ్డు నిర్మాణనికి కృషి చేస్తామన్నారు.ప్రజల సమస్యలను సంబంధిత అధికారులకు దృష్టికి తీసుకొచ్చి పరిష్కారం చెయ్యాలని అధికారులను ఆదేశించారు..ఈ కార్యక్రమంలో జోనల్ కమీషనర్ బొడ్డేపల్లి రాము,50వ వార్డు టీడీపీ అధ్యక్షులు సనపల వరప్రసాద్, 51వ వార్డు టీడీపీ అధ్యక్షులు సనపల కీర్తి,ఇతర అధికారులు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఆనందపురం జంక్షన్‌లో కుక్కల బెడద



ఆనందపురం, డిసెంబర్, 23, ప్రభాతవార్త

నిత్యం రద్దీగా ఉండే ఆనందపురం జంక్షన్ లో కుక్కలు విచ్చలవిడిగా సంచరిస్తుండడంతో స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. వాటిపై నియంత్రణ లేకపోవడంతో వాటి సంఖ్య రోజురోజుకి పెరుగుతోంది. ఆనందపురం జంక్షన్ కు మండలంలోని వివిధ గ్రామాల నుండి ప్రతిరోజు వందలాది మంది వివిధ అవసరాల కోసం వస్తుంటారు. ఇక్కడ ప్రతి రోజూ జరిగే పువ్వులు, కూరగాయల మార్కెట్ కు వందలాదిమంది రైతులు కొనుగోలుదారులు వస్తుంటారు. అనందపురం జంక్షన్ లో ఉన్న చేపలు, చికెన్, మాంసం దుకాణాలు వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా పడవేస్తున్నారు. దీంతో కుక్కలు తిండి కోసం ఆనందపురం జంక్షన్ పరిసర ప్రాంతాలలో తిష్ట వేస్తున్నాయి. గుంపులు గుంపులుగా సంచరిస్తున్న కుక్కలు ఇల్లల్లోకి ప్రవేశించి ఆహార పదార్థాలను తినివేస్తున్నాయని స్థానికులు తెలుపుతున్నారు. అలాగే దుకాణాలలోకి చొరబడి వస్తువులను పాడు చేస్తున్నాయని చెబుతున్నారు. ఇటీవల ఇద్దరు చిన్న పిల్లలపై కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరచడంతో ప్రాణాపాయ స్థితికి చేరుకున్నారు. ఆనందపురం జంక్షన్ పరిసర ప్రాంతాలలో రోజురోజుకు కుక్కల సంతతి పెరుగుతుండడంతో స్థానికులు ఎప్పుడు ఎవరిని కాటు వేస్తాయో అని భయాందోళనలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కుక్కలు బెడద నుంచి రక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

## పెందుర్తి ఎమ్మెల్యేతో నీటి సంఘం చైర్మన్, డైరెక్టర్లు భేటీ

పెందుర్తి, డిసెంబర్, 23, ప్రభాతవార్త



ఈరోజు అనగా 23.12.2024 తేదీన సుజాతనగర్ క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జల వనరుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నీటి సంఘం ఎలక్షన్లలో లో పెందుర్తి నియోజకవర్గం పెందుర్తి మండలం పాత పెందుర్తి గ్రామం పెద్ద చెరువుకు ఉమ్మడి ఎన్డీఏ మహాకూటమి తరపున ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన చైర్మన్ శరగడం నరసింహం , వైస్ చైర్మన్ పెంటకోట కనకరాజు, డైరెక్టర్లుగా మల్ల జగ్గారావు, మల్ల శ్రీను, అప్పారావు, ముత్యాలు మరియు కుమార్ లకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గ శాసనసభ సభ్యులు శ్రీ పంచకర్ల రమేష్ బాబు వీరితోపాటు తెలుగుదేశం పార్టీ జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ 96 వార్డ్ కార్పొరేటర్ శ్రీ పీలా శ్రీనివాస్ రావు , వార్డు అధ్యక్షులు వేగి పరమేశ్వర రావు, డి బి ల్ నాయుడు , గొర్లె అప్పారావు ,ఆళ్ల రమేష్ మరియు స్థానిక ఉమ్మడి ఎన్ డి ఎ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## గోస్తనీ విద్యాపీఠ్‌లో ఘనంగా గణిత దినోత్సవం



పద్మనాభం, డిసెంబర్, 23, ప్రభాతవార్త

పద్మనాభం గ్రామంలో ఉన్న గోస్తనీ విద్యా పీఠ్ లో గణిత శాస్త్ర పితామహుడు రామానుజ జయంతి సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు సోమవారం గణిత శాస్త్ర దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరు నుండి పదవతరగతి విద్యార్థులు పలు అంశాలపై ఏర్పాటు చేసిన గణితశాస్త్ర ప్రదర్శన, సైన్స్ ప్రదర్శనలు అధికారులను, తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ ప్రదర్శనలను తిలకించిన మండల విద్యాశాఖ అధికారి పి.రమణ విద్యార్థులను అభినందించారు.గణితం, సైన్స్ లలో మంచి ప్రావీణ్యం సంపాదించితే ఉన్నత విద్యలో ఉత్తమ ఫలితాలను పొందగల్గుతారని ఆయన విద్యార్థులకు సూచించారు.

## నూతనంగా వేసిన మంచినీటి కుళాయిలను ప్రారంభించిన ఎంపీపీ రాంబాబు

పద్మనాభం, డిసెంబర్, 23, ప్రభాతవార్త



మండల కేంద్రమైన పద్మనాభం గ్రామంలో పలు వీధిలలో నూతనంగా మండల పరిషత్ నిధులు రెండు లక్షల ఎనభై వేల రూపాయలతో ఏర్పాటు చేసిన మంచినీటి కుళాయిలను సోమవారం ఎంపీపీ కె.రాంబాబు ప్రారంభించారు. గ్రామ నాయకులు తాలాడ పద్మనాభం, కంటుబోతు ఎర్రినాయుడు కోరిన మేరకు ఈ కుళాయిలను ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. గతంలో కూడా శివాలయ వీధిలో కొండపైన ఉన్న కాలనీలకు బోరువేసి కుళాయిలను ఏర్పాటు చేసిన రాంబాబుకు ప్రజలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ తాలాడ పాప, ఎంపీటీసీ కె.లక్ష్మి, టి.ఎన్.ఎస్. అధ్యక్షుడు కె.సుమంతనాయుడు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు లారీని ఢీ ఒకరికి తీవ్రగాయాలు

రామభద్రపురం, డిసెంబర్ 23 ప్రభాతవార్త




పల్లె వెలుగు బస్సు ప్రమాదంలో బొండపల్లి మండలం గరుడబిల్లికి చెందిన రెడ్డి మహాలక్ష్మికి తీవ్ర గాయాలు, మిగిలిన ప్రయాణీకులకు స్వల్పగాయాలు, మహాలక్ష్మి రెండు కాళ్లు ఇరుక్కుపోవడంతో స్థానికులు, పోలీసులు కలిసి సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదంలో ఆర్టీసీ బస్సు పూర్తిగా నుజ్జు అయ్యింది విజయనగరం డిపోనకు చెందిన పల్లె వెలుగు బస్సు విజయనగరం నుంచి పార్వతీపురం వెళుతుండగా ఈ సంఘటన చోటుచేసుకుంది. ముందు వెళుతున్న లారీ హఠాత్తుగా వేగం తగ్గించడంతో దీనిని గమనించిన బస్సు డ్రైవర్ నెమ్మదిగా నడుపుతున్నాడు. ఈ సమయంలో వెనుక నుంచి వస్తున్న మరో లారీ బస్సును బలంగా ఢీ కొట్టింది. రెండు లారీల మద్య బస్సు ఇరుక్కుంది. ఘటన సమయంలో బస్సులో 45 మంది ప్రయాణీకులు ఉన్నారు. ప్రమాద తీవ్రత అధికంగా ఉన్నప్పటికీ స్వల్పగాయాలతో ప్రయాణీకులు బయటపడటం అంతా ఊపిరిపీల్చుకున్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టిలో ఇనాం భూ సమస్యలు

చీపురుపల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త



పట్టణ పరిధిలోగల జి.అగ్రహారానికి చెందిన వందలాది ఎకరాల ఇనాం భూ సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం కోరనున్నట్లు చీపురుపల్లి తెలుగుదేశంపార్టీ మండలశాఖ అధ్యక్షుడు రౌతు కామునాయుడు అన్నారు. సోమవారం నాడు చీపురుపల్లిలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. జి.అగ్రహారం పరిధిలో తాతల కాలం నుంచి సుమారు వందలాది ఎకరాల భూములను సాగు చేసుకుంటూ వందలాది కుటుంబాలు జీవనోపాధిని కొనసాగిస్తున్నాయని ఆయన వివరించారు. సుమారు 400 ఎకరాల్లో ఇనాం భూములు ఉండగా ఎన్ని ప్రభుత్వాలు మారినా ఇనాం రైతుల సమస్యలను పరిష్కరించడం లేదని ఆయన వివరించారు. కూటమి ప్రభుత్వం తాజాగా నిర్వహిస్తున్న గ్రామ రెవెన్యూ సదస్సులు ద్వారా ఇప్పటికే రెవెన్యూ అధికారులకు రైతులు వారిగా ఫిర్యాదులను అందజేశామన్నారు. ఇనాం భూములకు సంబందించి ఎటువంటి పాసుపుస్తకాలు, రెవెన్యూ రికార్డులు రైతుల పేరున లేని కారణంగా ఏళ్ళ తరబడి రైతులు భూసమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. అదేవిధంగా చీపురుపల్లి మండలంలో గల దేవస్థాన భూములు, సంస్థానం భూములు, గత ప్రభుత్వంలో తప్పుడు సర్వేల కారణంగా జిరాయితీలు సైతం ప్రభుత్వ నిషేధిత జాబితాలోకి మళ్ళీ పోవడంతో రైతులు తీవ్ర ఇక్కట్లు ఎదర్కొంటున్నారన్నారు. 22ఏ నిషేధిత జాబితా నుంచి భూములను తొలగించి రైతులకు మేలు చేయాలని రెవెన్యూ సదస్సుల అనంతరం స్థానిక ఎమ్మెల్యే కిమిడి కళావెంకట్రావు ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి సంబందిత రెవెన్యూశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం కోరనున్నామన్నారు. గ్రామాలు వారీగా జరుగుతున్న గ్రామ రెవెన్యూ సదస్సులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని వారి భూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ సమావేశంలో రావివలస మాజీ ఎంపిటిసి గవిడివాసు, టి.ఎస్.టి.యు.సి జిల్లా ప్రతినిధి కలిశెట్టి సత్యనారాయణ, సీనియర్ కార్యకర్తలు అంబళ్ల చిన్న, మహేష్, తెలుగుదేశంపార్టీ బిసి సెల్ నెంబర్ రౌతు కనకరాజు తదతరులు పాల్గొన్నారు.

## కోతకు గురైన ప్రత్యామ్నాయ కల్వర్టు

పాచిపెంట, డిసెంబర్ 23 ప్రభాతవార్త :




మండలంలోని కర్రివలస కారిగెడ్డపై తాత్కాలికంగా నిర్మించిన కల్వర్టు ఇటీవల కురిసిన వర్షాలకు కోతకు గురై స్కూల్ బస్సులు రాక కర్రివలస గ్రామ విద్యార్థినీ విద్యార్థులు ఇబ్బం దులకు గురువుతున్నామని వాపోతున్నారు. పాచిపెంట లింకు రోడ్డు వరకు కాలినడకతో వచ్చి కర్రివలస జంక్షన్ వద్ద బస్సును క్రాస్ చేయాల్సి వస్తుందని పలువురు విద్యార్థినీ విద్యార్థులు తల్లి దండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కారి ఎగడ్డపై గత రెండు దశాబ్దాల క్రితం నిర్మించిన కల్వర్టు శిథిలావస్థ కావడంతో అదే కల్వర్టుపై కర్రివలస సిసి రోడ్డు నిర్మాణం పనులు నిమిత్తం ఈ నెల 4న లారీతో క్వారి బుగ్గి తీసుకెళుతుంగా ఆకస్మాత్తుగా కల్వర్టు కూలిపోవడంతో బ్యాక్ వీల్ పూర్తిగా కారిగెడ్డలో కూలిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో రెండు రోజులు రాకపోకలకు ఆటంకం కలిగి గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. తక్షణమే సర్పంచ్ ప్రతినిధి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి అదే కారిగెడ్డపై తాత్కాలికంగా కల్వర్టు ఏర్పాటు చేసి రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేశారు. దీంతో స్కూల్ బస్సులు యధావిధిగా కర్రివలస గ్రామానికి వెళ్ళి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా రోకపోకలు సాగించారు. ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా కల్వర్టు కోతకి గురికావడంతో మళ్ళీ యధావిధిగా స్కూల్ బస్సులు కర్రివలస జంక్షన్ వద్ద బస్సులు నిలిపివేయడంతో వెళ్ళాల్సి వస్తుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సంబందిత అధికారులు ప్రజాప్రతినిధులు కలుగుజేసుకుని నూతన కల్వర్టు నిర్మాణానికి నధులు మంజూరు చేసి విద్యార్థుల్ని ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నారు. ప్రస్తుత ప్రభుత్వం కలుగుజేసుకుని విద్యార్థులు రాకపోకలకు సౌలభ్యం కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలని శిశు సంక్షేమశాఖ మంత్రి సంధ్యారాణికి తల్లిదండ్రులు అభ్యర్థిస్తున్నారు.

## అక్కడ వదిలేస్తున్నారు... ఇక్కడ పట్టుకుంటున్నారు

శృంగవరపుకోట, డిసెంబర్ 23 ప్రభాతవార్త :





అల్లూరి సీతారామరాజు జిల్లా అరుకు ఏజెన్సీ ప్రాంతం నుంచి ఏజెన్సీకి ముఖ ద్వారమైన విజయనగరం జిల్లా ఎస్.కోట మంలం బొడ్డవర ప్రాంతం మీదుగా గంజాయి అక్రమ రవాణా జోరుగా సాగుతున్న విషయం అందరికీ తెలిసిందే. అయితే గంజాయి అక్రమ రవాణాను అరికట్టడంలో ఇటు విజయనగరం జిల్లా పోలీసులు సఫలమవుతున్నారు. అటు అల్లూరి జిల్లా పోలీసులు విఫలమవుతున్నారనే విమర్శలు వెల్లివెత్తుతున్నాయి. ఎందుకంటే అరుకు ప్రాంతం నుంచి అక్రమంగా తరలిస్తున్న గంజాయి వాహనాలు బొడ్డవర పోలీస్ చెక్‌పోస్టు వద్ద తరుచూ పట్టుబడుతున్నాయి. చెక్‌పోస్టు వద్ద చిన్న పెద్ద వాహనాలతో సైతం పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఆకస్మాత్తుగా గంజాయి బయట పడుతుంది ఈ రకంగా గంజాయి వాహనాలు పట్టుబడుతున్నాయి మరి గంజాయి అమ్మకాలు, రవాణా అరుకు ఏజన్సీ ప్రాంతం నుంచే మొదలవుతున్నట్లు తెలుస్తుంది. అక్కడ నుంచి మొదలైన గంజాయి రవాణాను అడ్డుకోవాలంటే అటు అల్లూరి జిల్లా పోలీసులకు పెద్ద కష్టమేమీ కాదు అల్లూరి జిల్లా పరిదిలోని అరుకు పోలీసు సర్కిల్‌కు సంబందించి అరుకు, అనంతగిరి, డుంబ్రిగడ పోలీస్టేషన్లు ఉన్నాయి. ఆయా పోలీస్టేషన్ పరిధిలో నుంచే ఏ వాహనాలైనా ప్రయాణించాల్సి ఉంటుంది. ఇక అక్కడి వాహనాలను పోలీసులు తనిఖీలు నిర్వహిస్తే అక్రమ గంజాయి రవాణాను అడ్డుకునే అవకాశం ఉంది అయితే అక్కడ వాహనాల తనిఖీలు సక్రమంగా నిర్వహించకపోవడంతో గంజాయి అక్రమ రవాణాను అరికట్టలేక పోతున్నారని విమర్శలు వెల్లివెత్తుతున్నాయి. ఇక అక్కడ వాహనాలు తనిఖీలు విజయనగరం, శ్రీకాకుళం, విశాఖ, తూర్పుగోదావరి, విజయవాడ తదితర ప్రాంతాలకు అలాగే ఇతర రాష్ట్రాలకు వెళ్ళాల్సి ఉంటుంది. ఇదే గ్రామంలో గంజాయి వాహనాలు కూడా బొడ్డవర ప్రాంతం మీదుగా వెళ్ళాల్సిందే. మరి ఈ క్రమంలో బొడ్డవర పోలీస్ చెక్‌పోస్టు వద్ద వాహనాలు తనిఖీల్లో పోలీసులకు గంజాయి బారీ పట్టుబడుతున్నట్లు తెలుస్తుంది. మొత్తం మీద అటు అల్లూరి జిల్లా ప్రాంతం పోలీసులు గంజాయిని అక్కడ వదిలేస్తున్నారు ఇటు విజయనగరం జిల్లా పోలీసులు అక్కడ పట్టుకుంటున్నారు. ఇది గంజాయి పట్టుబడుతున్న తీరు.

## మరో మూడురోజుల పాటు భారీ వర్షాలు

విజయనగరం, డిసెంబర్ 23 ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లాలో మరో మూడు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని, జిల్లా యంత్రాంగ మంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ ఆదేశించారు. జిల్లాలో సోమవారం ఒక మోస్తరు వర్షాలు, మంగళ, బుధవారాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో రైతులంతా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఒక ప్రకటనలో కలెక్టర్ కోరారు. దాన్యం, వరికుప్పలు తడవకుండా జాగ్రత్త తీసుకోవాలని, మరో మూడు రోజుల పాటు నూర్పులు చేయవద్దని సూచించారు. జిల్లాలో తగినన్ని టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మండలస్థాయి అధికారులతో పాటు ప్రత్యేకాధికారులు సైతం మండలాల్లోనే ఉండే పరిస్థితిని పర్యవేక్షించాలని ఆదేశించారు. రిజర్వాయర్లు, ప్రాజెక్టుల్లో నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాల కారణంగా ఎక్కడా ఎటువంటి నష్టం వాటిల్లకుండా అప్రమత్తంగా ఉంటూ అన్ని రకాల ముందుస్తు చర్యలను చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

## స్త్రీ, శిశు గిరిజన అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం : మంత్రి

సాలూరు, డిసెంబర్ 23 ప్రభాతవార్త :




టీడీపీ కూటమి ప్రభుత్వంలో మహిళా శిశు గిరిజన అభివృద్ధి ధ్యేయంగా ఎందుకు వెళుతుందని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి స్పష్టం చేశారు. సోమవారం స్థానిక విలేకర్లకు ప్రకటన విడుదల చేశారు. ఇందులో వివరాలు ఆమె మాటల్లో ప్రభుత్వం ఏర్పడిన తరువాత గిరిశిఖర గ్రామాల్లో ఏడు ఐటిడిఎల పరిధిలో 14 కోట్ల 27 లక్షల వ్యయంతో 76 బర్త్ పెయింటింగ్ హోమ్సని ఏర్పాటు చేసే పౌష్టికాహారాన్ని గర్బిణీలకు అందిస్తున్నాయన్నారు. అంతేకాకుంఅ 122 ఫిడర్ అంబులెన్స్‌లు మంజూరు చేయించడం జరిగిందని అలాగే రాష్ట్ర వ్యాప్తంగా 28 ఏకలవ్య మోడల్ స్కూల్స్ 325 టీచింగ్, 139 నాన్‌టీచింగ్ స్టాప్‌ను భర్తీ చేయడించడం జరిగిందని తెలిపారు. గిరిజన ప్రాంతాలలో పీఎం జన్మన్ కింద 139 కొత్త అంగన్వాడీ కేంద్రాలను మంజూరు చేయడం జరిగిందని అలాగే బాల్య వివాహాలు అరికట్టడం జరిగిందని ఆడపిల్లల్ని రక్షించడమే మా ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నారు.

## వైసీపి నుంచి టీడీపీలోకి బారీ చేరికలు

దత్తిరాజేరు, డిసెంబర్ 23 ప్రభాతవార్త :



మండలంలోని పెదకాద మరడాం వంగర కోరపు కొత్తవలస పప్పల లింగాలవలస గ్రామ పంచాయతీలు నుంచి సర్పంచ్‌లు ఒక్క ఎంపిటిసి ఏడుగురు వార్డు మెంబర్లు వైసిపి వీడి డీడీపీలోకి చేరారు. రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు సమక్షంలో సోమవారం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గజపతినగరం పార్టీ కార్యాలయంలో చేరిన వారందరికీ చిరునవ్వుతో పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. పెదకాద గ్రామ సర్పంచ్ గుజ్జ మంగమ్మ ఎంపిటిసి సభ్యుడు నాగిరెడ్డి సత్యం, ఉపసర్పంచ్ సామిరెడ్డి ఈశ్వరరావు, వైసిపి సీనియర్ నాయకులు సామిరెడ్డి కుమార్ నాయుడుతో పాటు మరో 500 కుటుంబాలు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మరడాం గ్రామ సర్పంచ్ పోతల రామలక్ష్మితో పాటు ముగ్గురు వార్డు సభ్యులు పార్టీలో చేరారు. కె.కొత్తవలస గ్రామ సర్పంచ్ యండ్రాపు వెంకటనాయుడు మాజీ సర్పంచ్ అప్పలనాయుడు ఆయనతో పాటు నలుగురు వార్డు మెంబర్లు యాభై కుటుంబాలు టీడీపీలో చేరారు. వంగర గ్రామం నుంచి దత్తి రామకృష్ణ తిరుపతినాయుడు రామునాయుడు కోలుసు బంగారునాయుడు చేరారు. పప్పల లింగాలవలస పంచాయతీ నుంచి దాదాపు నారాయణరావు కిలపర్తి తిరుపతి కడియాల పర్సయ్య పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైసిపికి కంచుకోటగా ఉన్న గ్రామాలే టీడీపీకీ రావడం కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి దీనికి కారణమన్నారు. ఈ కార్యక్రమంలో మండలపారీ అధ్యక్షుడు చాప చంద్రశేఖర్, గోపాలరాజు, పార్టీ ప్రదాన కార్యదర్శి మిత్తిరెడ్డి ఈశ్వరరావు, టీడీపీ మాజీ వైస్ ఎంపిపి పెద్దింటి మోహన్.మాజీ మండల అద్యక్షుడు బోడసింగి సత్తిబాబు పాల్గొన్నారు.

## వాహన చోదకులకు పోలీసులు అవగాహన

మక్కువ, డిసెంబర్ 23 ప్రభాతవార్త



మండల కేంద్రంలో చర్చ్‌సెంటర్ వద్ద మక్కువ సబ్ ఇన్స్పెక్టర్ ఎం.వెంకటరమణ, ఎఎస్ఐ శ్రీనివాసరావులు తమ సిబ్బందితో వాహన చోదకులకు హెల్మెట్‌పై అవగాహన కల్పించారు. వాహన చోదకులు అందరూ తప్ప నిసరిగా హెల్మెట్‌ను దరించాలని సూచిం చారు. హెల్మెట్ ధరించకపోవడం వల్ల కలిగే నష్టాలను తెలిపారు. హెల్మెట్లు ధరించిన వారికి సరైన వాహన చిత్రాలు లేనివారికి మోటారు వెహికల్ అపరాదరుసుము విధించారు. మునపు విధించిన అపరాదరుసుమును తక్షణమే చెల్లించాలని వారు సూచించారు.

## జాతీయ రైతు దినోత్సవం

పార్వతీపురం, డిసెంబర్ 23 ప్రభాతవార్త :



రైతే దేశానికి వెన్నముక, అన్నదాతని, వైద్యశాఖ జిల్లా పోగ్రాం అధికారి డాక్టర్ జగన్మోహన్‌రావు అన్నారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా ఆయన బందలుప్పి, ఎం.ఆర్.నగర గ్రామ పరిసరాల్లో రైతులను సోమవారం శాలువతో సత్కరించారు. మనకు జీవనాధారమైన ఆహారం రైతు కష్టపడి వ్యవసాయం చేస్తూ మనకు అందిస్తున్నారని, గ్రామీణ శ్రేయస్సుకు గణనీయమైన సహకారి రైతులని, రైత దేశానికి వెన్నుముక అని రైతులను ప్రతీ ఒక్కరూ ఆదరించి ప్రోత్సహించాలన్నారు. సమాజానికి చేసిన కృషికి బాద్యత వహిస్తున్న రైతులందరినీ గౌరవించడం, ప్రశంసించడం కోసం ప్రతీ సంవత్సరం డిసెంబర్ 23వ తేదీన జాతీయ రైతు దినోత్సవాన్ని జరుపకుంటారన్నారు. సాధ్యమైనంత వరకు సేంద్రీయ ఎరువులతో పంటలు పండించడం వలన మానవాళి ఆరోగ్యానికి ఎంతో దోహదపడిన వారమవుతారని, ప్రతీ ఒక్కరూ వ్యవసాయ అవశ్యకతపై అవగాహన కలిగి ఉండాలని, తానూ కూడా వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చానని డాక్టర జగన్మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా వారికి పలు ఆరోగ్య సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ సత్తిబాబు, సూపర్‌వైజర్ జయగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంట నష్టాన్ని పరిశీలించిన ఏడిఏ

గుర్ల, డిసెంబర్ 23 ప్రభాతవార్త



మొన్న కురిసిన వర్షానికి మొక్కజొన్న పంట నేలకొరవడంతో చీపురుపల్లి ఏడిఏ కోటేశ్వర రావు సోమవారం గుజ్జింగి వలస, గూడెం రెవెన్యూ గ్రామాల్లో పర్యటించి పంటను పరిశీలించారు. గుజ్జింగివలస గ్రామంలో రెడ్డి రమణమ్మ మొక్కజొన్న పంటను సుమారు 50 సెంట్లు నెలకొరిగింది. ఈ నేపథ్యంలో రైతు పంట నష్ట పరిహారం అందేవిధంగా న్యాయం చేయమని కోరారు. అలాగే గూడెం రెవెన్యూ పరిధిలో బూడి దుర్గ మొక్కజొన్న పంటలకు తెగులు సోకడంతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. పంట నష్టం నివేదిక ప్రభుత్వం విధి విధానాలు అనుసరించి ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో గుజ్జంగివలస గ్రామ విఏఒ హారిక రైతులు పాల్గొన్నారు.

## భూ సమస్యల్లో దుమ్మెద రైతులు

గరివిడి, డిసెంబర్ 23 ప్రభాతవార్త :




మండలంలోని దుమ్మెద గ్రామ రైతాంగం భూ సమస్యలతో విలవిలలాడుతోంది. తాము సాగు చేస్తున్న భూములు తమ పేరున లేకపోవడం, కొన్ని సర్వేనెంబర్లు వేరేగా ఉండటం, మరికొన్ని ల్యాండ్ సీలింగ్ లోకి వెళ్ళిపోవడం, ఇంకా కొన్ని దేవాదాయశాఖ భూముల్లో ఉండటం, కొండ పోరంబోకుగెడ్డ, పోరంబోకు రాస్తాలుగా ఉండటంతో గ్రామ రైతాంగం ఆందోళన వ్యక్తం చేసింది. తహాశీల్దార్‌కి తమ సమస్యలపై రైతులు ఏకరువు పెట్టారు. రీ సర్వే చేసి తాతలు, తండ్రులు నుంచి వచ్చే భూములు తమ పేరున మార్చాలని వారు ముక్తకంఠంతో విన్నవించారు. తమ భూములకు రిజిస్ట్రేషన్ చేసేందుకు అవకాశం లేకపోవడం దారుణమని వారు దిగులు చెందారు. డిజటలైజేషన్ వల్ల తమకు ఇబ్బందులు ఎదురయ్యాయని వారు ఆవేదన చెందారు. తాతలు నాటి భూములు దశాబ్దాలుగా సాగు చేసుకుంటు న్నటికీ తమ భూమి మా పేరు రికార్డుల్లో నమోదు కాలేదని, సర్వే నెంబర్లు మారిపోయాయని వారు పేర్కొన్నారు. ల్యాండ్ సీలింగ్‌లోకి కొన్ని భూములు ఏ విధంగా వెళ్ళాయోనని రైతాంగం అక్రందన చెందారు. తోటపల్లి కాలువ పరిధిలోకి కాలువ పరిధిలోకి వెళ్లడం పట్ల రైతన్నలు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. 30 ఎకరాలుకి పైగా సాగుభూములు దేవాదాయశాఖ పరిధిలోకి వెళ్ళినట్లు రికార్డుల్లో నమోదవ్వడంతో వారు మండి పడ్డారు. కొండ పోరంబోకు గెడ్డపోరంబోకు, రాస్తాలుగా సాగుభూములు రికార్డుల్లో నమోదవ్వడం పట్ల రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. తన గ్రామ భూములకు రిజిస్ట్రేషన్ అయ్యే స్థితి లేదు, రిజిస్ట్రేషన్ అయిన వాటికి కూడా ప్రభుత్వం రెవెన్యూ రికార్డుల్లో నమోదైన దాఖలాలు లేవని ఆ గ్రామ రైతన్నలు అక్రోశాన్ని వ్యక్తం చేశారు. దుమ్మెద గ్రామ భూములను రీ సర్వే చేయాలని గ్రామస్తులు ముక్తకంఠంతో విన్నవించారు. భూ సమస్యలపై వెల్లివెత్తిన వినులతో రెవెన్యూ వర్గాలు ఒకింత ఆశ్చర్యానికి గురయ్యారు. గ్రామ రైతాంగ సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపడతామని తహాశీల్దార్ రైతులకు మామీ ఇచ్చారు. కార్యక్రమంలో తహాశీల్దార్ చింత బంగార్రాజు, సర్పంచ్ జమ్ము రామునాయుడు, గరివిడి మండల టీడీపీ సీనియర్ నాయకుడు యజ్జిపురపు సత్యం, ఎన్. ఎరాములు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## మారుమూల గిరిజన ప్రాంతాల్లో కంటి వైద్య శిబిరం

కురుపాం, డిసెంబర్ 23 ప్రభాతవార్త



ఎస్‌సొసైటీ సహకారంతో పుష్పగిరి కంటి ఆసుపత్రి విజయనగరం ఆధ్వర్యంలో గుమ్మలక్ష్మీ పురం మండల నెల్లి కిక్కువ పంచాయతీ వాడపుట్టి, దుడ్డుకల్లు పంచాయతీ కొత్తవలస గ్రామాల్లో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. సోమవారం ఈ శిబిరంలో మొత్తం 184 మందికి కంటి తనిఖీలు నిర్వహించారు. 43 మందికి శస్త్ర చికిత్స నిమిత్తం విజయనగరం తీసుకుని వెళ్ళి వైద్యం అందించి ఉచితంగా కళ్ళాద్దాలు మూడు రోజుల తరువాత తిరిగి స్వస్థలాలకు తెచ్చి దిగబెట్టడం జరుగుతుందని పుష్పగిరి జిఎస్ఆర్ మేనేజర్ రమదేవి అన్నారు. తరువాత కూడా వారికి నెలకి మళ్ళీ పాలో ఆప్ ట్రీట్మెంట్ నిర్వహిస్తామన్నారు ఇక్కడ కటి వైద్య శిబిరం ఏర్పాటుకు సహకరించిన ఎస్.సొసైటీ వారికి స్థానిక నెల్లికిక్కన పంచాయతీ సర్పంచ్ సోములు, స్థానిక యువజన సంఘ సభ్యులు పువ్వుల హరిష్, జయరాజ్,రవి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోవు రోజులలో మారుమూల గిరిజన గ్రామాల్లో మరిన్ని శిబిరాలు నిర్వహిస్తామని చెప్పారు. ఎస్‌సొసైటీ కార్యదర్శి సేక్‌గౌస్ మాట్లాడుతూ ఇంతవరకు వాదపుట్టి లాంటి మారుమూల గ్రామాల్లోకి వైద్యులు వచ్చి సేవలు అందించటం అభినందనీయమన్నారు. ఉమర్, మౌనిక సిబ్బంది పాల్గొన్నారు.

## గోకులం షెడ్లు మంజూరుపట్ల సభ్యులు ధ్వజం

వేపాడ, డిసెంబర్ 23 ప్రభాతవార్త :




కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతు సంక్షేమం కోసం మంజూరు చేసిన గోకులం షెడ్లు, రైతుల పాలిట శాపంగా మారాయని మంజూరులో అధికారులు నిబంధనలకు నీళ్లు వదిలారని ఏపివో ఆదిలక్ష్మిని సింగరాయి, చినగుడిపాల, పేకేఆర్‌పురం సర్పంచ్‌లు ఎన్.వెంకట రావు, బి.రామునాయుడు,ఎం.జగన్నాథం తదితరులు నిలదీశారు. సోమవారం వేపాడ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి డి.సత్యవంతుడు అద వ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపివో మండలానికి మొదటి విడతగా 25 గోకులం పశువుల షెడ్లు మంజూ రయ్యాయని వాటి నిర్మాణాలు ప్రారంభించడం జరిగిందని వివరిస్తుండగా సభ్యులు అడ్డు తగులుతూ మండలానికి 25 షెడ్‌లు ఏ ప్రాతిపదికన మంజూరు చేశారు. మొదట్లో షెడ్లు కట్టే స్థలం రైతు పేరుతో ఆన్‌లైన్‌లో ఉండాలని ప్రకటించారు. దీంతో ఎంతో మంది రైతులు దరఖాస్తు చేసుకోలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రైతు పేరును ఆన్‌లైన్ లేకపోయినా షెడ్లు మంజూరు చేయడం ఎంతవరకు సమంజసమో అధికారులు గుర్తించాలని నిలదీశారు. అలాగే పంచాయతీ తీర్మానం లేకుండా ఎలా మంజూరు చేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు మండల పశువైద్యాధికారి అనిల్‌కుమార్ స్పందిస్తూ మండలానికి 433 అప్లికేషన్లు వచ్చాయని వాటిని ఏపివో, తాను జిల్లా అధికారులకు ప్రతిపాదనలు చేయడం జరిగింది తప్ప మండల స్థాయిలో మంజూరు జరగలేదని జిల్లా కలెక్టర్ నుంచి మంజూరు ఆదేశాలు వచ్చినట్లు వివరించారు. అలాగే ఎవరైనా రైతులు ఇంకా మిగిలి ఉంటే దరఖాస్తు చేసుకంటే నిబందనల ప్రకారం ప్రతిపాదన చేయడం జరుగుతుందని ఈ విషయంలో సభ్యులు అందరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన సూచించారు. అలాగే ఉపాధి హామీ పథకంలో ప్రజలకు అవసరమైన రహదారులకు ఇరువైపులా జంగిల్ క్లియర్స్ చేయమంటే ఏపివో పట్టించుకోలేదని నీరు పారే గెడ్డలు వద్ద జంగిల్ క్లియరెన్స్ ఏయడం మంచి పద్దతి కాదని మండల ఉపాధ్యక్షుడు ఈశ్వరరావు ఏపివో తీరుపై ఆవేదన వ్యక్తం చేశారు ముఖ్యంగా చినగడిపాల గ్రామంలో జనవాసాలకు మధ్యలో హెచ్‌టి విద్యుత్ లైన్ వెళుతుందని ఈ విద్యుత్ తీగలు తగిలి గతంలో ఒక వ్యక్తి మరణించడం జరిగిందని అయినా లైన్ మార్పు చేయకపోవడం విడ్డూరంగా ఉందని సర్పంచ్ బోజంకి రామునాయుడు ఏఈకి విజ్ఞప్తి చేశారు. అందుకు ఏఈ సూరిబాబు స్పందిస్తూ విద్యుత్ లైన్ మార్పు చేయడం తమ పరిధిలో లేదని లైన్‌మార్పు ఖర్చుతో కూడుకుని ఉన్నందున నిధులు మంజూరు జరిగితే తప్ప మార్పు చేయలేమని చేతులేత్తేశారు. మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ, ఎంపిడివో సి.హెచ్ సూర్య నారాయణ, తహశీల్దార్ జి.రాములమ్మ, జడ్పీటీసీ ఎస్.అప్పారావు, మాజీ జడ్పీటీసీ వి.వి చినరాము నాయుడు, వ్యవసాయం, విద్య, రెవెన్యూ తదితరశాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం చేయండి

గజపతినగరం, డిసెంబర్ 23 ప్రభాతవార్త



స్థానిక బి.ఎస్.ఆర్. ఆసుపత్రిలో సోమవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. ఆసుపత్రి చీఫ్ బెల్లాన లక్ష్మి సురేంద్ర ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈఎన్టీ స్పెషలిస్టు డాక్టర్ సతీష్‌రెడ్డి శెట్టి జనరల్,. డాక్టర్ ప్రవర్ధన్ శిబిరంలో హాజరైన రోగులను పరిశీలించారు. ఇఎన్‌టికి సంబందించి 35 మంది, జనరల్ విభాగానికి సంబందించి 23 మంది రోగులు సంబందిత వైద్యులకు చూపించుకున్నారు. వీరిలో ఆరుగురికి ఇన్‌ఎన్‌టి జనరల్ సర్జరీ అవసరాన్ని గుర్తించి ఆరోగ్యశ్రీ కింద ఆసుపత్రిలో చేర్పించేందుకు సిఫార్సు చేశారు. ఈ శిబిరంలో ఆసుపత్రి నిర్వాహకులు బెల్లాన లక్ష్మి నరేంద్ర, లయన్స్ సభ్యులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## భూములు మార్కెట్ వాల్యూపై కలెక్టర్ వినతి పత్రం

పార్వతీపురం, డిసెంబర్ 23 ప్రభాతవార్త



మండలంలోని నర్సిపురం గ్రామ రైతులు భూములు మార్కెట్ వాల్యుయేషన్ పెంచకుండా చర్యలు చేపట్టాలని నర్సిపురం గ్రామస్తులు కోరారు. సోమవారం గ్రీవెన్స్‌లో కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్, ఎంపిటిసి యోగిరెడ్డి తవిటినాయుడు, మాజీ వైస్ ఎంపిపి గొట్టాపు వెంకట రమణ, బొంబూరు మాస్టర్ కలిసి వినతి పత్రాన్ని అందించారు. అనంతరం గొట్టాపు వెంకటరమణ మాట్లాడుతూ నర్సిపురం గ్రామం రెవెన్యూలోని భూముల రిజిస్ట్రేషన్ బహిరంగ మార్కెట్ ధర కన్నా రెండు రెట్లు పెంచుతున్నారని తద్వారా రిజిస్ట్రేషన్‌కు స్టాంప్ డ్యూటీ అధిక మొత్తంలో చెల్లించాల్సి వస్తుందన్నారు. ఇది రైతులకు తలక మించి బారం అవుతుందని అందువల్ల మార్కెట్ ధర పెటంచకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ని కోరామని అన్నారు. దీనిపై స్పందించిన కలెక్టర్, డిఆర్ఒ రైతులకు న్యాయం చేస్తామన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రైతులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమం పేరుతో కూటమి ప్రభుత్వం నడుస్తోంది



రామభద్రపురం, డిసెంబర్ 23 ప్రభాతవార్త

అభివృద్ధి, సంక్షేమం పేరుతో కూటమి ప్రభుత్వం నడుస్తుందని రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ అన్నారు. సోమవారం స్థానిక టీడీపీ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలైన తల్లికి వందనం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆడబిడ్డ, నిధి నుంచి 15వందల రూపాయలు తదితర వంటివి త్వరలో చేయడానికి విదివిధానాలు ఖరారు చేసిందన్నారు. ఈ సమావేశంలో సర్పంచ్ తవ్వా ఈశ్వరరావు, సర్పంచ్ ప్రతినిధి బి.చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

In The Court of Motor Accident Claim Tribunal, Sarangarh District- Sarangarh Bilaigarh (C.G.), Presiding officer (ku. Radhika Saini)
// NOTICE //
Claim Case No.06/2024 Hearing date- 22/01/2025 Process No.2200/2024
Shrimati Priti Patel & others
Vs.
Shri P. Laxman Rao & others
To,
Shri P. Laxman Rao S/o Bangara Apaddu, Age 25 years, Occupation: Driver, Resident: B.C. Colony, Vijay nagaram, Korkunda, Vijaynagaram Police Station, District Vijaynagaram (Andhra pradesh).
Subject:
For appearance in the court
That, a Motor accident claim case No.06/2024 has been registered on an application filed by Smt. Priti Patel & Others regarding compensation in respect of death of Late Shri Harishchandra Patel in a Motor accident alleged to be caused by a vehicle No. AP31TQ0777.
Thus, you are directed to appear before the undersigned on 22/01/2025 at 11.00 AM for defence otherwise hearing in the case will proceed against you exparte.
Note:- If holiday is declared on fixed date of hearing, then matter will be taken up on immediate Next working day.
Sd/- Ku. RADHIKA SAINI
First M.A.C.T.
Sarangarh. Dist-Raigarh (C.G)

## ఘనంగా ఎమ్మెల్సీ విక్రాంత్ జన్మదిన వేడుకలు

వీరఘట్టం, డిసెంబర్ 23 ప్రభాతవార్త



వైకాపా పార్టీ సీనియర్ నాయకులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ జన్మదిన వేడుకలు సోమవారం అత్యంత ఘనంగా జరిగాయి. విక్రాంత్‌ను అభినందించేందుకు పాలకొండ, వీరఘట్టం, సీతంపేట, భామిని మండలాలతో పాటు రాజాం నియోజకవర్గం నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున తరలి వచ్చి విక్రాంత్‌కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఒకరికొకరు పోటీ పడి అభినందనలు తెలిపేందుకు విరివిగా విచ్చేసి ఆయనపై ఉన్న అభిమానాన్ని ఈ విధంగా చాటుకున్నారు. ఈ సందర్భంగా భారీ కేక్‌ను కోసి దుశ్శాలువతో సన్మానించి, ఆయన్ని అభినందనలతో ముంచెత్తారు. ఈ సందర్భంగా తనను అభినందించేందుకు వచ్చిన ప్రతి ఒక్కరిని పేరుపేరునా పిలిచి సందడి చేశారు. దీంతో అభిమానులు, కార్యకర్తలు పరవశించిపోయారు. నాయకుడంటే ఇలా ఉండాలంటూ ఆయనకు కితాబిచ్చి ఆనందంతో ఉక్కిరిబిక్కిరై వెను తిరిగారు.

## జాతీయస్థాయి బాలరంగ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

కవిటి, డిసెంబర్ 23 ప్రభాతవార్త

మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్ నగరంలో ఈ నెల 21, 22 తేదీల్లో నిర్వహించిన బాలరంగ్ జాతీయస్థాయి జానపద నృత్య పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఏపీ తరపున శ్రీకాకుళం జిల్లా కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబర్చి ఆరోస్థానంలో నిలిచారని పాఠశాల ప్రిన్సిపాల్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఇచ్ఛాపురం ఎమ్మెల్యే అశోక్‌బాబు, శ్రీకాకుళం డీఈఓ తిరుమల చైతన్య అభినందించారు.

## టాలెంట్ టెస్ట్‌లో డీజీపురం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థుల ప్రతిభ

కంచిలి, డిసెంబర్ 23 ప్రభాతవార్త



శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా సిక్కోలు గణిత ఉపాధ్యాయ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో కంచిలి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డీజీపురం నుంచి పదవ తరగతిలో మొదటి స్థానంలో బఫున్ ప్రధాన్, రెండోస్థానంలో లక్ష్మీ దొలై, 8వ తరగతి విభాగంలో జిల్లా మొదటి స్థానంలో జీరు ఉమామాధురి బహుమతులు దక్కించుకున్నారు. 8వ తరగతి జీరు ఉమామాధురికి ప్రత్యేక బహుమతిగా సైకిల్ అందజేయడం జరిగింది. వీరికి శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మరియు జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ తిరుమల చైతన్యల చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డీజీపురం హెచ్‌ఎం ఉప్పాడ రమేష్, ఉపాధ్యాయులు నయన్‌కుమార్, పండ కోన శ్రీహరి పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న చిన్నారుల గొబ్బి పూజ

కంచిలి, డిసెంబర్ 23 ప్రభాతవార్త



మాఘమాసంలో చిన్నారులు చేసే గొబ్బిపూజ పలువురిని ఆకట్టుకుంది. కంచిలి మండలంలో ప్రతి ఏటా మమిళలు మాఘమాసంలో గోదాదేవిని ఆవుపేడతో గొబ్బెమ్మలుగా తయారు చేసి పూజిస్తే అన్ని విధాలుగా మంచి జరుగుతుందని నమ్మకం. దీంతో కంచిలి చుట్టుప్రక్కల ప్రాంతాల్లో చిన్నారులు మహిళలు గొబ్బి పూజను చేస్తూ భక్తిభావం చాటకున్నారు.

## ప్రజల కోసమే తెలుగుదేశం : ఎమ్మెల్యే అశోక్‌బాబు



కంచిలి, డిసెంబర్ 23 ప్రభాతవార్త

ప్రజల కోసమే తెలుగుదేశం పార్టీ అని ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్‌బాబు అన్నారు. సోమవారం కంచిలి మండలం జే.శాసనాం, గోకర్ణపురం, జలంత్రకోట చుట్టుప్రక్కల గ్రామాలకు ఆర్టీసీ బస్సు స్వయంగా నడుపుతూ ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు ఎమ్మెల్యేకు కలిసి అభినందనలు తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా తమ గ్రామాలకు బస్సు సౌకర్యం లేక ప్రజలంతా ప్రైవేట్ బస్సుని ఆశ్రయించి నానా ఇబ్బందులు పడే వారని గత ప్రభుత్వ హయాంలో ప్రజా ప్రతినిధులకు కోరిన పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే అశోక్‌బాబును చుట్టుప్రక్కల గ్రామస్తులు ఆర్టీసీ బస్సు సౌకర్యం కోసం కోరడంతో ఆయన స్పందించి ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బస్సు సౌకర్యం కోసం కోరడంతో ఆయన స్పందించి ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బస్సు సౌకర్యం వెంటనే కల్పించడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలగుదేశం పార్టీ నాయకులు, శాసనాం, జలంత్రకోట, గోకర్ణపురం చుట్టుప్రక్కల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భువనేశ్వర్ పాణిగ్రాహి కుటుంబాన్ని పరామర్శించిన నేతలు

కంచిలి, డిసెంబర్ 23 ప్రభాతవార్త

సోంపేట మండలం బారువ మేజర్ పంచాయతీ గ్రామానికి చెందిన ప్రసిద్ధ పండితులు భువనేశ్వర్ పాణిగ్రాహి మాతృమూర్తి నీలాంబరిదేవి (86) ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబానికి ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, కంచిలి జెసిఎస్ కన్వీనర్ కొనపల సురేష్, మాజీ ఎంపీపీ మంగి గణపతి, సతీమణి మంగి ధనలక్ష్మిలు ప్రగాఢ సానుభూతి తెలిపి పరామర్శించారు.

## అడవి బిడ్డలకు అండగా ఉన్న ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కి పాలాభిషేకం

మెళియాపుట్టి, డిసెంబర్ 23 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా పార్వతీపురం, అల్లూరి సీతారామరాజు జిల్లాలలో గిరిజన ప్రాంతాలను పర్యటించి గిరిజనుల యొక్క సాధక బాధలు, జీవన విధానం, సంస్కృతులు, కష్టాలు తెలుసుకుని గిరిజన అభివృద్ధికి అండగా నిలబడిన వ్యక్తి కొణిదెల పవన్‌కళ్యాణ్ ఏజెన్సీ ప్రాంతంలో 105.33 కోట్ల మేర ఖర్చు చేసి ఎన్డీఏ ప్రభుత్వం రహదారులు నిర్మిస్తోంది. పలు గిరిజన గ్రామాలకు రోడ్ల శంకుస్థాపన చేశారు. గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేకమైన ప్రణాళికతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపిన పవన్‌కళ్యాణ్‌కి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ మరియు పాతపట్నం నియోజకవర్గ జనసేన నాయకురాలు కొరికాన భవాని సూచనల మేరకు శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ గిరిజన నాయకులు మరియు జిల్లా కార్యదర్శి సాలాసన షన్ముఖరావు ఆధ్వర్యంలో మెళియాపుట్టి మండల కేంద్రంలో పవన్‌కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సలాసన షన్ముఖరావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర రాజకీయ చరిత్రలో గిరిజనులు మారుమూల ప్రాంతానికి వెళ్లిన ఏకైక వ్యక్తి, మంత్రి పవన్‌కళ్యాణ్ అని గత వైసీపీ ప్రభుత్వం గిరిజనులను మోసం చేసిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సవర రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిధిలో 'పొలం బాట' కార్యక్రమం

కంచిలి, డిసెంబర్ 23 ప్రభాతవార్త



కంచిలి మండల పరిధి పంట ప్రాంతాల్లో ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ ప్రతినిధి ఇప్పిలి కృష్ణారావు, ఎంపీపీ ప్రతినిధి ప్రకాష్, కంచిలి మండల జెసిఎస్ కన్వీనర్ కొనపల సురేష్‌లు పొలంబాట కార్యక్రమం చేపట్టి ఇటీవల కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల ముసురు వలన పూర్తిగా నష్టపోయిన వరి పంటలను పరిశీలించడం జరిగింది. కంచిలి మండల పరిధిలో సుమారు 70-80% పంట తడిసి రైతు చేతులకు అందకుండా పోయిందని అంచనాగా తెలుస్తోంది. ప్రభుత్వం రైతు పట్ల సానుభూతి చూపించి తడిసిన ధాన్యం, రంగుమారిన ధాన్యం కూడా బాధ్యతగా తీసుకుని రైతుకు సకాలంలో డబ్బులు అందించి కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకుంటారని కోరారు. అదే విధంగా గత సంవత్సరం 2023-24 ఖరీఫ్ సీజన్‌లో ఉనుపు తర్వాత వర్షాలు పడకపోవడంతో పంటలు పూర్తిగా ఎండిపోవడం జరిగింది. అప్పటి ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కంచిలి మండలం వచ్చినప్పుడు పంటలు నష్టంపై వినతిపత్రం ఇచ్చి తెలియజేశాము. తర్వాత వ్యవసాయ రంగ సిబ్బందితో దర్యాప్తు జరిపి ప్రభుత్వం తరపున రైతుల కొరకు పంట నష్ట బీమా మంజూరు చేయించారు. ఆ బీమా ద్వారా రైతుకు రావల్సిన పంట నష్టపరిహారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వద్ద ఆ ఫైల్ ఉందని, వ్యవసాయ రంగ జేడీ తెలిపారు. ముఖ్యమంత్రి రైతుకు రావల్సిన గత సంవత్సరం యొక్క పంట నష్ట పరిహారం ఇచ్చేందుకు అనుమతులు ఇవ్వాలని కోరుచున్నాము. కార్యక్రమంలో బూరగాం ఎంపీటీసీ ప్రతినిధి మద్దు వెంకటరావు, మాజీ సర్పంచ్ ప్రతినిధి మద్దు వెంకటేశ్వరరావు, మస్టీల మన్మథరావు, మద్దు అభియాదవ్, జయప్రసాద్, బొడ్డ ఉమాపతి, బొట్టా పెద్ద చిన్నారావు, బొట్టా గోపాల్, మద్దు వెంకీ, బొట్టా అప్పన్న తదితర స్థానిక బాధిత రైతులు పాల్గొన్నారు.

## ఎంఈఓ-2గా విశ్వనాథం



ఇచ్ఛాపురం, డిసెంబర్ 23 ప్రభాతవార్త

ఎట్టకేలకు మండలానికి 2వ ఎంఈఓ పోస్టు భర్తీ అయ్యింది. ఎంఈఓ-2గా సాహుకారి విశ్వనాథం బాధ్యతలు స్వీకరించారు. ధర్మపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రేడ్-2 హెచ్‌ఎంగా పని చేస్తున్న విశ్వనాథం పూర్తి అదనపు బాధ్యతలతో ఎంఈఓగా విధుల్లో చేరారు. ఇప్పటి వరకు ఎంఈఓగా కె.అప్పారావు బాధ్యతలు నిర్వహిస్తుండగా గత ప్రభుత్వం తీసుకున్న విధాన నిర్ణయాల్లో భాగంగా పరిపాలన బాధ్యత ఒకరికి, అకడమిక్ బాధ్యత ఒకరికి విధులు కేటాయించనున్నారు.

## డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

ఇచ్ఛాపురం, డిసెంబర్ 23 ప్రభాతవార్త



డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రొబిన్‌కుమార్ పాడి అన్నారు. సంబంధ్ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ వల్ల జరిగే అనర్థాలను వివరించే పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, లెక్చరర్లు సంతోష్‌కుమార్, నాగేశ్వరరావు, త్రిపాఠి, రాధ, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

### వైఎస్సార్ పార్టీ సమన్వయకర్త చింతాడ



ఆముదాలవలస, డిసెంబర్ 23 ప్రభాతవార్త

తుపాను కారణంగా రైతాంగానికి తీవ్ర నష్టం జరగడంతో రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసేలా తగు చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆముదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ కోరారు. శ్రీకాకుళంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్‌కు ధరఖాస్తు చేశారు. గత వారం రోజుల నుంచి వర్షాలు అధికంగా కురవడం వలన ఆముదాలవలస నియోజకవర్గంలో రైతులకు తీవ్ర నష్టం జరిగిందని తెలిపారు. కోసిన పంటలు కురిసిన వర్షాలకు తడిసిపోవడంతో ధాన్యం మొలకలు వచ్చి నష్టం కలిగించినట్లు తెలిపారు. మరికొన్ని గ్రామాల్లో వరి పంట నేలకొరిగి నీట మునిగిందని తెలియజేశారు. కొన్ని గ్రామాల్లో వరి పనులు కుప్పలుగా పెట్టడంతో వర్షాలు కారణంగా కుప్పల్లోకి నీరు చేరడంతో ధాన్యం రంగు మారిపోయే పరిస్థితి ఉందని చెప్పారు. రైతాంగ సమస్యలను గుర్తించి రైతులకు నష్టపరిహారం ప్రకటించేలా తగు చర్యలు తీసుకోవాలని గ్రీవెన్స్‌లో కోరారు. రంగు మారిన ధాన్యాన్ని మిల్లర్లు కొనుగోలు చేసేలా ఆదేశించాలని గ్రీవెన్స్‌లో కోరారు.

## గణితం పాఠ్యాంశంపై విద్యార్థులు మక్కువ పెంచుకోవాలి

సంతబొమ్మాళి, డిసెంబర్ 23 ప్రభాతవార్త



పాఠశాల దశ నుంచే విద్యార్థులు గణితం అంటే భయం వదిలి మక్కువ పెంచుకోవాలని బోరుభద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.రామకృష్ణ అన్నారు. గణిత సప్తాహంలో భాగంగా పాఠశాల ఆవరణలో జరిగిన గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ అపర గణిత మేధావి స్వర్గీయ శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం మాట్లాడుతూ జీవితంలో అత్యున్నత స్థాయిలో స్థిరపడడానికి గణిత అభ్యసనం ఎంతో దోహదపడుతుందని అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన గణిత ప్రాజెక్టులు, గణితంలో గమ్మత్తులు అందరినీ ఆకట్టుకున్నాయి. క్విజ్, సృజనాత్మక గణితం వంటి పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో గణిత ఉపాధ్యాయులు కె.త్రినాధరావు, బి.రజనిలను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కార్యదర్శి టి.లోకేశ్వరరావు, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాడాన రాజు, ఉపాధ్యాయులు డి.ఉమాశంకర్, వెంకటరెడ్డి, కె.త్రినాధరావు, డి.ఉమాదేవి, కె.రమణమ్మ, టి.విజయలక్ష్మి, బి.నాగమణి, కె.తవిటిరెడ్డి, బి.రజని, జి.జగదాంబ, బి.శ్రీనివాసరావు, పి.తిరుపతిరావు, శంకరరావు, అప్పన్న, గోపాలరెడ్డి, కమలకుమారి, సుశీలదేవి, సాయి శివాని, కృష్ణ, త్రివేణి పాల్గొన్నారు.

## జగనన్న కాలనీకి త్రాగునీరు అందించండి

### ఎంపీడీఓకు కోరిన కాలనీ వాసులు


కోటబొమ్మాళి, డిసెంబర్ 23 ప్రభాతవార్త



కోటబొమ్మాళి మేజర్ పంచాయతీ పరిధిలో గల జగనన్న కాలనీకి గడచిన మూడు రోజులుగా త్రాగునీరు అందక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మా కాలనీకి వెంటనే త్రాగునీరు అందించాలని కోరుతూ సోమవారం స్థానిక ఎంపీడీఓ కె.ఫణీంద్రకుమార్‌కు తన కార్యాలయంలో కాలనీ వాసులు స్థానిక సర్పంచ్ కాళ్ల సంజీవరావుతో కలిసి వినతిపత్రం అందజేశారు. మా కాలనీకి మంచినీరు సరఫరా చేసే విద్యుత్ మోటార్ పని చేయకపోవడంతో మూడు రోజులుగా త్రాగునీరు అందక పిల్లాపెద్దలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ఈ విషయం పంచాయతీ కార్యదర్శికి చెప్పగా మాకు జగనన్న కాలనీకి ఎటువంటి సంబంధం లేదని అంటున్నారని, అలాగే ఆర్‌డబ్ల్యుఎస్ వారికి సంప్రదించగా మాకు ఎటువంటి సంబంధం లేదని గట్టిగా చెబుతున్నారని ఎంపీడీఓకు వివరించారు. వెంటనే విద్యుత్ మోటార్ బాగు చేయించి తమకు త్రాగునీరు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ఎం.సుందరి, పి.సరస్వతి, యు.నమిత, కె.లలిత, ఎన్.శ్రీదేవితో పాటు పలువురు మహిళలు ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు.

## ఆవులకు గొంతువాపు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరి

కోటబొమ్మాళి, డిసెంబర్ 23 ప్రభాతవార్త



ఈ సీజన్‌లో ఆవులకు గొంతువాపు నివారణ టీకాలు తప్పనిసరి అని పశుసం వర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జయ రాజు కోరారు. సోమవారం కోటబొమ్మాళిలో సుమారు 68 ఆవులకు ఈ టీకాలు ఉచితం గా వేయడం జరిగిందన్నారు. ఆవులను పెంచే యజమానులు ఈ విషయాన్ని గమనించి వినియోగించుకోవా లని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఏడీ డాక్టర్ మంద లోకనాథం, సిబ్బంది ఉన్నారు.

## వినియోగదారులకు రక్షణ ఫోరం

ఆముదాలవలస, డిసెంబర్ 23 ప్రభాతవార్త




వినియోగదారుడుకి అన్యాయం జరిగితే వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేయవచ్చునని తొగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ పి.రామారావు అన్నారు. కళాశాలలో వినియోగదారుల క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులు నిరంతరం అప్రమత్తంగా ఉండి రెడ్‌మార్కు ఐఎస్‌ఐ గుర్తింపు ఉన్న నాణ్యమైన వస్తువులు కొనుగోలు చేయాలని సూచించారు. ఐక్యూ ఏసి సమన్వయకర్త డాక్టర్ డి.పైడితల్లి మాట్లాడుతూ ప్రస్తుత మార్కెట్ ప్రపంచంలో వినియోగదారుడే రారాజు అని, నిబంధనలకు అనుగుణంగా వినియోగదారునికి అన్యాయం జరిగితే జిల్లాస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు వినియోగదారుల ఫోరం ద్వారా న్యాయం పొందవచ్చునని తెలిపారు. కోకన్వీనర్ టి.శ్రీనివాసరావు, సమన్వయకర్త పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ వినియోగదారుల చట్టం దాని పూర్వాపరాలను విద్యార్థిని విద్యార్థులకు ఇతర సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బి.శ్రీనివాసరావు, చంద్రశేఖర్, సీతారాం, వి.అచ్యుతరావు, టి.కాశిరత్నం, ఎం.హారిక, రమణమూర్తి, బి.రవిబాబు, కె.పూర్ణిమ, ఆర్.చంద్రశేఖర్ విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



## ఐటీడీఏ ప్రజా గ్రీవెన్స్‌కు 108 వినతులు

సీతంపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త



సీతంపేట ఐటీడీఏ ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్‌కు 108 వినతులు వచ్చినట్లు మన్యం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ శోభిక, స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ స్పష్టం చేశారు. అడ్డంగి వరకు రోడ్డు మంజూరు చేయాలని సవర హరిబాబు వినతిపత్రం సమర్పించారు. కొండచీపుర్లు, చింతపండు ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించి ఇతర ప్రాంతాలకు అమ్మకానికి అనుమతి ఇప్పించాలని సవర తోట ముఖలింగం వినతిపత్రం సమర్పించారు. గజపతినగరం గ్రామానికి చెందిన కంద్రక గణేష్ నాటుకోళ్లు పెంచుటకు ఆర్థిక సహాయం అందజేయాలని వినతిపత్రం ఇచ్చారు. జల్లార గ్రామానికి చెందిన మండంగి కృష్ణారావు డీకేటి పట్టా మంజూరు చేయాలని బంద్రంగి గ్రామానికి చెందిన ఆరిక జమ్మయ్య పసుపు ప్రాసెసింగ్ యూనిట్ మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీఓ యశ్వంత్‌కుమార్‌రెడ్డి, ఏపీఓ జి.చిన్నబాబు, ఏఓ సునీల్, డీడీ అన్నదొర, పిహెచ్ఓ వెంకటగణేష్, డీఈ సింహాచలం, వెలుగు ఏపీడీ సన్యాసిరావు, పిఆర్ డీఈ రాధారాణి, ఉపాధిహామీ ఏపీడి శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో అలసత్వం వద్దు

### జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక

సీతంపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త



రైతుల నుంచి ధాన్యం కొనుగోలులో ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక అన్నారు. సోమవారం సీతంపేట ఐటీడీఏ ఎస్సార్ శంకరన్ సమావేశం మందిరంలో జిల్లాలోని రైస్ మిల్లర్లు మరియు తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అన్నారు. రైతుల నుంచి వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులకు త్వరిగతిన డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్‌లకు ఆదేశించారు. ధాన్యం కొనుగోలులో కొలతల్లో ఎటువంటి తేడా ఉండకూడదని అన్నారు. ధాన్యం కొనుగోలు సమయంలో రైతుల నుంచి నగదు వసూలు చేయరాదని జేసీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీఓ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి, సివిల్‌సప్లయ్ డీఎం తహశీల్దార్ అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కిల్లాడలో ప్రశాంతంగా పీసా ఎన్నిక



సీతంపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త

సీతంపేట మండలం కిల్లాడ గ్రామంలో సోమవారం నిర్వహించిన పీసా ఎన్నిక ప్రశాంతంగా జరిగినట్లు ఎన్నికల అధికారి పాలక నారాయడు తెలిపారు. హారిక ఆనందరావు ఉపాధ్యక్షుడుగా కూరంగి త్రినాధరావు కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఎన్నికైన వారికి ఎన్నిక పత్రాలు అందజేయడం జరిగిందని స్పష్టం చేశారు.

## ప్రపంచ రైతు దినోత్సవం సందర్భంగా ప్రకృతి రైతులకు ఘన సన్మానం



కొత్తూరు, డిసెంబర్ 23 ప్రభాతవార్త

ప్రపంచ రైతు దినోత్సవం సందర్భంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సేద్యం చేస్తున్న పలువురు రైతులను జిల్లా కేంద్రంలోని జాయింట్ డైరెక్టర్ (జెడి) కార్యాలయం వద్ద సోమవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సుమారు 10 మంది ప్రకృతి సేద్యం నిర్వహిస్తున్న రైతులను శ్రీశ్రీ ఫౌండేషన్, జిల్లా జేడీ, జిల్లా ప్రకృతి వ్యవసాయ డిపిఎం ఆర్.రేవతిల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో 7 డివిజన్లకు సంబంధించి 10మంది రైతులకు సన్మానాలు చేయడం జరిగిందని కొత్తూరు డివిజన్ మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ స్థానిక విలేకర్లకు వెల్లడించారు. కొత్తూరు మండలానికి చెందిన ఇద్దరు గిరిజన రైతులకు అవార్డులు వచ్చాయన్నారు. ఒకరు కారిగూడ గ్రామానికి చెందిన సవర అప్పారావు కాగా మరొకరు శోభనాపురం గ్రామానికి చెందిన ఉయ్యక జీవమ్మగా మాస్టర్ శిక్షకులు తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో సేద్యం చేస్తూ తమ పక్క రైతులతో సైతం ప్రకృతి వ్యవసాయం పద్ధతుల్లో చేయిస్తున్నట్లు అధికారులు తెలియజేశారు. ఇద్దరు రైతులు కూడా లబ్బ యూనిట్ పరిధి నుంచి అవార్డులు రావడం పట్ల అదే యూనిట్‌కు చెందిన ఇన్‌చార్జ్ కె.గోవిందరావు చాలా ఆనందంగా ఉందని తెలిపారు. అంతే కాకుండా కొత్తూరు డివిజన్‌లో గల బూర్జ మండలం నుంచి కూడా ఉత్తమ క్యాడర్ అవార్డు వచ్చింది. గత 5 సం.గా ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో సేద్యం చేస్తూ అధిక దిగుబడులు సాధిస్తూ మంచి ఫలితాలు రాబట్టడం జరిగిందని మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ తెలియజేశారు.

## మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

రేగిడి, డిసెంబర్ 23 ప్రభాతవార్త



యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జీవితం నాశనం చేసుకోవద్దని సీఐ ఉపేంద్రరావు అన్నారు. మండలం ఆముదాల వలస గ్రామంలో సీఐ ఉపేంద్రరావు ఆధ్వర్యంలో ఎస్సై నీలావతితో కలిసి మత్తుపదార్థాలు, గంజాయి వల్ల కలిగే అనర్థాలు, సైబర్ క్రైంపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలకు యువత బానిస కావద్దని జీవితం నాశనం చేసుకోవద్దని అలాగే గంజాయి వల్ల చాలా అనర్థాలు ఉన్నాయి. వీటికి ఏ ఒక్కరు బానిస కావద్దని తెలిపారు. అలాగే సైబర్ క్రైం పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మాదకద్రవ్యాలు అమ్మినా, విక్రయించినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గంజాయి, డ్రగ్స్ వంటివి రవాణాపై దృష్టి సారించడం జరుగుతుందని, పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఉన్నారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### మండల వినియోగదారుల సంఘం అధ్యక్షులు ఎ.వి.సురేష్

హిరమండలం, డిసెంబర్ 23 ప్రభాతవార్త



విద్యార్థులంతా చట్టాలుపై అవగాహన కలిగి ఉండాలని వస్తువులు వినియోగంఇచే ప్రజలందరూ ప్రతినిత్యం ఆన్‌లైన్‌లో ఖరీదైన వస్తువులతో పాటు నిత్యావసర వస్తువులు విరివిగా కొనుగోలు చేస్తున్నారని లావాదేవీలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని మోసపోవడానికి ఎక్కువగా అవకాశం ఉందని మండల వినియోగదారుల సంఘ అధ్యక్షులు అందవరం వెంకట్ సురేష్ అన్నారు. సోమవారం హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు, కేజీబీవీ విద్యార్థినిలకు వినియోగదారుల వ్యాసరచన పోటీలు విద్యార్థులచే ప్రతిజ్ఞ కార్యక్రమాలు వినియోగదారుల సంఘం అధ్యక్షులు ఎ.వి.సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ.వి.సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు, ప్రజలు చట్టాలపై అవగాహనతో పాటు బాధ్యత కూడా కలిగి ఉండాలని అప్పుడే సమాజంలో వినియోగదారులకు సరైన సేవలు అందేందుకు అవకాశం ఉంటుందని తెలియజేశారు. వినియోగదారులు వస్తువులు కొనేటప్పుడు మోసపోతే వినియోగదారుల ఫోరంకు సంప్రదించాలని పిలుపునిచ్చారు. హిరమండలం ప్రభుత్వ ఉన్నత ఆపటశాల హెచ్‌ఎం టి.కేశవరావు, కేజీబీవీ ఎస్ఓ ఎస్.కృష్ణవేణి, ఉపాధ్యాయినిలు, విద్యార్థులు, గొర్లె సురేష్ తదితరులు ఉన్నారు.

24-12pg10exHMNWJQE.qxd:24-12pg10exHMNWJQE.qxd 1/1/02 6:12 AM Page 1



# ఖేల్ రత్న: భాకర్‌కు దక్కని చోటు



**ఢిల్లీ:** ప్రతి సంవత్సరం మాదిరిగానే అథ్లెట్ల విజయాలను పురస్కరించుకుని భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డును ప్రకటిస్తోంది. ఇందులో భాగంగా ఈ ఏడు కూడా భాకర్ ఖేల్ రత్న నామినేషన్లను అహ్వానించింది. అయితే ఖేల్ రత్న నామినేషన్ల నుండి భారత్ షూటర్, ఒలింపియాడ్ డబుల్ పతక విజేత మను భాకర్ పేరు ఖేల్ రత్న సిఫార్సుల జాబితాలో లేకుండా పోయింది. భారత పురుషుల హాకీ జట్టు కెప్టెన్ మరియు ఏస్ డ్రాగ్ ఫ్లిక్కర్ హర్మన్‌ప్రీత్ సింగ్‌ను భారతదేశ అత్యున్నత క్రీడా గౌరవానికి సిఫార్సు చేశారు. హర్మన్‌ప్రీత్ కెప్టెన్సీలో, పురుషుల హాకీలో భారతదేశం పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. అలాగే పారా అథ్లెట్ ప్రవీణ్ కుమార్ కూడా ఖేల్ రత్న అవార్డుకు దరఖాస్తు చేసుకున్నాడు. పారిస్ పారాలింపిక్స్‌లో పురుషుల హైజంప్ టీ64లో ప్రవీణ్ ఆసియా రికార్డుతో స్వర్ణం సాధించాడు. ఇక క్రీడా భాకర్ అవార్డు కోసం దరఖాస్తు చేయలేదని మంత్రిత్వ శాఖ అధికారులు పేర్కొన్నారు. అయితే, ఆమె తన దరఖాస్తులో పంపినట్లు మను కుటుంబం చెప్పినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో కాంగ్రెస్ ఎంపీ విజయ్ వసంత్ భారత మాజీ ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌ను ఖేల్ రత్న అవార్డుతో సత్కరించాలని యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రి మన్సుఖ్ మాండవ్యను కోరారు. గత వారం బ్రిస్బేన్ టెస్టు డ్రాగా ముగిసిన తర్వాత అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్న నిర్ణయాన్ని భారత ప్రముఖ ఆఫ్ స్పిన్నర్ అశ్విన్ వెల్లడించాడు. కాగా ఒక క్రీడాకారుడు అవార్డు కోసం నమోదు చేసుకోకపోతే, వారు సాధించిన విజయాలను బట్టి ఎంపిక కమిటీ సుమో మోటో కాగ్నిజెన్స్ తీసుకునే అవకాశం ఉంది. ఈ విధంగానే గతంలో భారత పేసర్ మహ్మద్ షమీ కూడా అర్జున అవార్డుకు దరఖాస్తు చేసుకోలేదు. కానీ అతను నామినేట్ అయ్యాడు. షమీ కోసం నేషనల్ స్పోర్ట్స్ డే అవార్డుల కమిటీ సుమోటోగా కాగ్నిజెన్స్ తీసుకుంది.

# టాప్‌లో హరియానా స్టీలర్స్

## మాజీ ఛాంపియన్ యు ముంబా ఓటమి



**ఢిల్లీ:** ప్రొ కబడ్డీ లీగ్ పదకొండో సీజన్ లీగ్ దశలో హరియాణా స్టీలర్స్ జట్టు అగ్ర స్థానాన్ని ఖరారు చేసుకుంది. పూణేలో జరుగుతున్న మ్యాచ్‌లో హరియాణా స్టీలర్స్ 47-30 పాయింట్లతో మాజీ చాంపియన్ యు ముంబా జట్టును ఓడించింది. హరియాణా తరఫున శివమ్ పటారె అత్యధికంగా 14 పాయింట్లు స్కోరు చేశాడు. మొహమ్మద్ రెజా, వినయ్ 6 పాయింట్లు చొప్పున సాధించగా, రాహుల్ 5 పాయింట్లు సంపాదించాడు. యు ముంబా తరఫు సతీశ్ కన్నన్ 9 పాయింట్లతో ఆకట్టుకున్నాడు. 22 మ్యాచ్‌లు పూర్తి చేసుకున్న హరియాణా జట్టు 16 మ్యాచ్‌ల్లో గెలిచింది. మరో ఆరు మ్యాచ్లో ఓడిపోయింది. ఓవరాల్‌గా 84 పాయింట్లతో టాప్ ర్యాంకును ఖరారు చేసుకుంది. కాగా మరో మ్యాచ్‌లో తమిళ్ తలైవాస్ 42-32 పాయింట్ల తేడాతో బెంగళూరు బుల్సును ఓడించింది. తలైవాస్ తరఫున హిమాన్షు 13 పాయింట్లు సాధించాడు. బెంగళూరు బుల్స్ రెయిడర్ సుశీల్ 15 పాయింట్లతో మెరిసినా, తన జట్టును గెలిపించుకోవడంలో విఫలమయ్యాడు. కాగా ఇప్పటికే హరియాణా స్టీలర్స్, పట్నా పైరేట్స్, దబంగ్ ఢిల్లీ, యూపీ యోధాస్, జైపూర్ పింక్ పాంథర్స్ ప్లే ఆఫ్స్ బెర్త్‌లను ఖరారు చేసుకున్నాయి. చివరిదైన ఆరో బెర్త్ కోసం యు ముంబా, తెలుగు టైటాన్స్ జట్లు రేసులో ఉన్నాయి. బెంగాల్ వారియర్స్ ఈ నెల 24న జరిగే మ్యాచ్‌లో యు ముంబా గెలిస్తే ప్లేఆఫ్స్ బెర్తును దక్కించుకుంటుంది.

## వరల్డ్‌లో రిచెస్ట్ క్రికెట్ బోర్డుగా బిసిసిఐ

**ఢిల్లీ:** ప్రపంచంలో రిచెస్ట్ క్రికెట్ బోర్డుగా బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బిసిసిఐ) గుర్తింపు తెచ్చుకుంది. ఇది తమిళనాడు సొసైటీస్ రిజిస్ట్రేషన్ చట్టం, 1975 కింద రిజిస్టర్ అయింది. స్థాయికి తగినట్లే ఈ సంవత్సరం భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు బ్యాంక్ బ్యాలెన్స్ దాదాపు 4,200 కోట్ల రూపాయలకు పెరిగింది. క్రికెట్ బోర్డు మొత్తం సంపాదన ఇప్పుడు ఏకంగా రూ.20,686 కోట్లకు చేరుకుని, ప్రపంచంలోని అత్యంత సంపన్న స్పోర్ట్ ఆర్గనైజేషన్‌లలో ఒకటిగా నిలిచింది. భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డుకు ఎక్కువ ఆదాయాలు ప్రధానంగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ మీడియా హక్కులు, ద్వైపాక్షి క క్రికెట్ హక్కుల నుంచి వస్తోంది. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ కూడా భారీ లాభాలు అందిస్తోంది. అదనంగా బీసీసీఐ, అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ జనరేట్ చేసే ఆదాయంలో ఎక్కువ భాగాన్ని పొందుతుంది. 2022 జూన్‌లో ఇండియన్ ప్రీమియర్ లీగ్ మీడియా హక్కుల ఒప్పందం ద్వారా బీసీసీఐ 48,390 కోట్ల రూపాయలు పొందింది. దీంతో సంపాదన మరింత పెరిగింది. కాగా, ఆర్థిక సంవత్సరం 2023లో బీసీసీఐ నగదు, బ్యాంక్ బ్యాలెన్స్ 16,493 కోట్ల రూపాయలుగా ఉంది. అంతకు ముందు సంవత్సరంలో ఈ మొత్తం 10,991.29 కోట్ల రూపాయలు కావడం గమనార్హం. ఇది 2023-24 ఆర్థిక సంవత్సరానికి 20,686 కోట్ల రూపాయలకు పెరిగింది. ఈ లెక్కన దాదాపు 4,200 కోట్ల రూపాయలకు భారీగా పెరిగింది. అలానే బీసీసీఐ జనరల్ ఫండ్ కూడా గణనీయమైన పెరుగుదలను చూసింది. జనరల్ ఫండ్ మొత్తం 6,365 కోట్ల రూపాయల నుంచి 7,988 కోట్ల రూపాయలకు చేరుకుంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి భారత్ క్రికెట్ బోర్డు 7,476 కోట్ల రూపాయల మేర ఆర్జించవచ్చని అంచనా వేశారు.









# బౌలర్లే హీరోలు

## వికెట్లలో అద్భుతాల సృష్టి

**ఢిల్లీ:** భారత్ లిస్ట్‌లో అర్ష్‌దీప్, బిష్ణోయ్, అక్షర్‌ఈ ఏడాది టీ20 ప్రపంచకప్‌ను టీమిండియా గెలుచు కోవడంతోపాటు స్టార్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ సహకారం మరువలేనిది. ఈ గుజరాతీ ఆటగాడు బ్యాట్‌తోనే కాకుండా స్పిన్ బౌలింగ్‌లోనూ అద్భుతాలు చూపించాడు. అక్షర్ పటేల్ ఈ ఏడాది మొత్తం టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో టీమిండియా తరఫున చాలా మ్యాచ్‌లు ఆడాడు. భారత్ తరఫున 16 మ్యాచ్‌లు ఆడే అవకాశం లభించడంతో పాటు 22 వికెట్లు పడగొట్టాడు. 2024లో టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన మూడో బౌలర్‌గా నిలిచాడు. ఈ ఏడాది టీ20 ప్రపంచకప్‌ను టీమిండియా గెలుచుకోవడంతోపాటు స్టార్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ సహకారం మరువలేనిది. ఈ గుజరాతీ ఆటగాడు బ్యాట్‌తోనే కాకుండా స్పిన్ బౌలింగ్‌లోనూ అద్భుతాలు చూపించాడు. అక్షర్ పటేల్ ఈ ఏడాది మొత్తం టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో టీమిండియా తరఫున చాలా మ్యాచ్‌లు ఆడాడు. భారత్ తరఫున 16 మ్యాచ్‌లు ఆడే అవకాశం లభించడంతో పాటు 22 వికెట్లు పడగొట్టాడు. 2024లో టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన మూడో బౌలర్‌గా నిలిచాడు. ఢిల్లీ: టీ20 అంతర్జాతీయ క్రికెట్ ఫార్మాట్‌లో భారత క్రికెట్ జట్టుకు ఈ సంవత్సరం గొప్పగా కలిసొచ్చింది. ఇక్కడ బ్యాట్స్‌మెన్‌తో పాటు బౌలర్లు కూడా తమ సత్తా చాటారు. ఈ సంవత్సరం, క్రికెట్ కారిడార్‌లలో ఒకదాని తర్వాత ఒకటి, అద్భుతమైన, చిరస్మరణీయమైన ప్రదర్శనలు కనిపించాయి. భారత జట్టులోని కొందరు బౌలర్లు ఈ ఏడాది పొడవునా తమ బౌలింగ్‌తో అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. 2024లో టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన భారత క్రికెట్ జట్టులోని ఆ ముగ్గురు బౌలర్లు కొత్త ఒరవడి సృష్టించారు. ఈ జాబితాలో భారత్ ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్, రవి బిష్ణోయ్, అక్షర్ పటేల్ ఉన్నారు. భారత క్రికెట్ జట్టు యువ ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ ఈ సంవత్సరంలో గొప్ప సీజన్‌ను కలిగి ఉన్నాడు. తన అద్భుతమైన బౌలింగ్‌తో ఈ ఏడాది టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో చాలా వికెట్లు తీశాడు. అతను టీ20 ప్రపంచ కప్-2024లో అత్యధిక వికెట్లు తీయడమే కాకుండా, ఈ సంవత్సరం భారతదేశం తరఫున అత్యధిక టీ20 అంతర్జాతీయ వికెట్లు తీసిన బౌలర్ కూడా. 2024లో టీ20 ఇంటర్నేషనల్‌లో 18 మ్యాచ్‌లు ఆడిన అతను 36 వికెట్లు పడగొట్టాడు అలాగే క్రమంగా, మణికట్టు స్పిన్ బౌలర్ యుజ్వేంద్ర చాహల్ స్థానం టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో భారత క్రికెట్ జట్టుకు పూర్తిగా తగ్గిపోయింది. ఇప్పుడు అతని స్థానంలో రాజస్థాన్ స్పిన్ బౌలర్ రవి బిష్ణోయ్ నిలిచాడు. ఈ యువ స్పిన్ బౌలర్‌కు ఈ ఏడాది టీమ్ ఇండియా తరఫున టీ20 క్రికెట్‌లో చాలా మ్యాచ్‌లు ఆడే అవకాశం వచ్చింది. అతను దానిని పూర్తిగా సద్వినియోగం చేసుకున్నాడు. బిష్ణోయ్ ఈ సంవత్సరంలో భారత్ తరఫున 16 టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు ఆడాడు. అందులో 22 వికెట్లు పడగొట్టాడు. ఇక ప్రస్తుత ఏడాది టీ20 ప్రపంచకప్‌ను టీమిండియా గెలుచుకోవడంతో పాటు, స్టార్ ఆల్ రౌండర్ అక్షర్ పటేల్ సహకారం మరువలేనిది. అక్షర్ పటేల్ ఈ ఏడాది మొత్తం టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో టీమిండియా తరఫున చాలా మ్యాచ్‌లు ఆడాడు. భారత్ తరఫున 16 మ్యాచ్‌లు ఆడే అవకాశం లభించడంతో పాటు, 22 వికెట్లు పడగొట్టాడు. 2024లో టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన మూడో బౌలర్‌గా నిలిచాడు.






## బ్యాడ్మింటన్ టోర్నీలో.. సెమీఫైనల్లోకి రౌనక్ చౌహాన్, ఆదర్శిని

**ఢిల్లీ:** 86వ జాతీయ సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పురుషులు మరియు మహిళల సింగిల్స్ విభాగాల్లో రౌనక్ చౌహాన్, ఆదర్శిని శ్రీ అధిక ర్యాంక్ ప్రత్యర్థులను చిత్తు చేస్తూ సెమీఫైనల్లోకి ప్రవేశించారు. బెంగళూరులో జరిగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్స్ ఫైనల్‌లో 21-10, 21-16తో రెండో సీడ్ ఆయుష్ శెట్టిని మట్టికరిపించిన చౌహాన్ 14వ సీడ్ అలప్ మిశ్రాను ఓడించగా, ఆదర్శిని శ్రీ 23-21, 21-12తో శ్రేయ లేలేపై విజయం సాధించింది. సెమీఫైనల్లో, చౌహాన్ 21-9, 21-9తో శంకర్ సరస్వత్‌ను చిత్తు చేసిన మాజీ జాతీయ ఛాంపియన్ మిథున్ మంజునాథ్‌తో తలపడగా, ఆదర్శిని 13వ సీడ్ దేవిక సిహాగ్‌తో తలపడింది. ఆమె రుజులా రాముపై 17-21, 21-19తో విజయం సాధించింది. కాగా మిక్స్‌డ్ డబుల్స్‌లో అగ్రశ్రేణి జంట సతీష్ కుమార్, ఆద్యా వరియాత్ జోడీ కూడా క్వార్టర్ ఫైనల్స్ దశలోనే 21-16, 19-21, 21-14తో రోహన్ కపూర్, రుత్విక శివానిల జోడీపై ఓడిపోయింది. ఇటీవలే గౌహతి మాస్టర్స్ సూపర్ 100 కిరీటాన్ని గెలుచుకున్న సతీష్ కుమార్ సింగిల్స్ టైటిల్‌ను కొనసాగించాడు, అతను 21-11, 21-12తో కౌశల్ ధర్మమెర్‌ను ఓడించి సెమీఫైనల్‌కు చేరుకున్నాడు.

## మహిళల వన్డేలో వెస్టిండీస్‌పై భారత్ విక్టరీ

**ఢిల్లీ:** మహిళల మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా విండీస్‌తో తొలి మ్యాచ్‌లో టీమ్‌ఇండియా విజయకేతనం ఎగురవేసింది. 211 పరుగుల తేడాతో వెస్టిండీస్‌పై గెలిచింది. 315 పరుగులలక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ప్రత్యర్థి జట్టు కేవలం 26.2 ఓవర్లలో 103 పరుగులకే ఆలౌటైంది. ఫ్లెచర్ (24) టాప్ స్కోరర్‌గా నిలిచింది. ఓపెనర్లు మాథ్యూస్ (0), జోసెఫ్ (0) డకౌట్‌గా వెనుదిరిగారు. భారత్ బౌలర్లలో రేణుక ఠాకూర్ సింగ్ 5 వికెట్లు పడగొట్టి విండీస్ జట్టును దెబ్బతీసింది. ప్రియా మిశ్రా 2, సాధు ఒక వికెట్ తీశారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమ్‌ఇండియా నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 314 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఓపెనర్లు స్మృతి మంధాన (90), ప్రతీకా రావెల్ (40) తొలి వికెట్‌కు110 పరుగులభాగస్వామ్యాన్ని నెలకొల్పారు. బౌండరీలతో విండీస్ జట్టును బెంబేలెత్తించారు. అయితే భీకరంగా మారిన ఈ జోడీని మాథ్యూస్ విడగొట్టింది. ఆమె బౌలింగ్‌లో ప్రతీకా కాట్ అండ్ బౌల్డ్‌గానే పెవిలియన్ బాట పట్టింది. తొలి డౌన్‌లో వచ్చిన హర్లీన్ డియోల్ (44)తో కలిసి స్మృతి ఇన్నింగ్స్‌ను కొనసాగించింది. అయితే, జట్టు స్కోరు 160 పరుగుల వద్ద జేమ్స్ బౌలింగ్ స్మృతి ఎల్బీడబ్ల్యూగా పెవిలియన్‌కు చేరింది. అనంతరం హర్మన్ ప్రీత్ కౌర్ (34), రిచా ఘోష్ (26), రోడ్రిగ్స్ (31), దీప్తి శర్మ (14) దూకుడుగా ఆడటం వల్ల టీమ్‌ఇండియా మహిళల జట్టు భారీ స్కోరు చేసింది. విండీస్ బౌలర్లలో జేమ్స్ 5 వికెట్లు పడగొట్టగా కెప్టెన్ మాథ్యూస్ 2, డాటిన్ ఒక వికెట్ తీశారు.

# ఈ యేడాది చివరి ఐపిఒ ఇదే..




**ముంబై, డిసెంబరు 23:** ఈక్విటీలతో పోల్చితే ఐపీవోల్లో వేగంగా రాబడి రావటాన్ని చాలా మంది పెట్టుబడిదారులు ప్రస్తుతం ఆకర్షనీయంగా భావి స్తున్నారు. అయితే డిసెంబర్ చివరి వారంలో ఐపీవోల రద్దీ ఊపిరిసలపకుండా చేస్తోంది. ఈ క్రమంలో 2024కి చివరి ఐపీవో వివరాల గురించి అందరిలోనూ ఆతృత కొనసాగుతోంది. కేవలం డిసెంబర్ నెలలో దాదాపు 19 పెద్ద కంపెనీల ఐపీవోలు స్టాక్ మార్కెట్లను తాకాయి. ఒకదాని తర్వాతమరొకటి లిస్ట్ అవుతూ ఇన్వెస్టర్లకు కుప్పలుకుప్పలుగా రాబడిని తెచ్చిపెట్టాయి. పైగా రిటైల్ ఇన్వెస్టర్ల కోసం డిసెంబర్ 31న అందుబాటులోకి వస్తున్న ఒక కంపెనీ ఐపీవోపై పెట్టుబడిదారుల దృష్టి కొనసాగుతోంది. డిసెంబర్ 27న దాదాపు 5 కంపెనీల ఐపీవోలు లిస్టింగ్ కోసం వస్తున్నాయి. ఈ క్రమంలో అందరి చూపు ఇండో ఫార్మ్ ఎక్విప్‌మెంట్ ఐపీవోపైనే కొనసాగుతోంది. యాంకర్ ఇన్వెస్టర్ల కోసం ఐపీవో డిసెంబర్ 30, 2024న రాబోతోంది. కంపెనీ తన ఐపీవో పరిమాణాన్ని ప్రకటించనప్పటికీ తాజా ఐపీవో ద్వారా మొత్తం 1.21 కోట్ల ఈక్విటీ షేర్లను విక్రయానికి ఉంచాలని నిర్ణయించింది. ఇందులో 0.86కోట్ల తాజా ఈక్విటీ షేర్లు ఉంటుండగా, మిగిలిన 0.35 కోట్ల షేర్లు ఆఫర్ ఫర్ సేల్ రూపంలో విక్రయించాలని నిర్ణయించింది. మెయిన్ కేటగిరీలో వస్తున్న ఐపీవో ఎన్ఎస్ఈ, బీఎస్ఈలో జాబితా అవుతాయని తెలుస్తోంది. రణబీర్ సింగ్ ఖడ్వాలియా ఓఎఫ్ఎస్ కింద వాటాలను విక్రయించనున్నారు. ఆర్యమాన్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్‌గా వ్యవహరిస్తోంది. కంపెనీ తాజా ఐపీవో నుంచి వచ్చే డబ్బులో రూ.70 కోట్లను తయారీ సామర్థ్యాల విస్తరించటానికి ఉపయోగించాలని నిర్ణయించింది. కొంత భాగాన్ని రుణ చెల్లింపులకు కూడా వినియోగించనుంది. 1994లో స్థాపించబడిన ఇండో ఫార్మ్ ఎక్విప్‌మెంట్ ట్రాక్టర్‌లు, పిక్ అండ్ క్యారీ క్రేన్స్, వివిధ హార్వెస్టింగ్ మెషినరీల తయారీలో ప్రత్యేకత ను కలిగి ఉంది. ప్రస్తుతం కంపెనీ తన ఉత్పత్తులను దేశంలో ఇండో ఫార్మ్, ఇండో పవర్ అనే రెండు బ్రాండ్ల కింద విక్రయాలు చేపడుతోంది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 23:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లోముగిశాయి. గత వారం భారీ నష్టాల్లో ముగిసిన సూచీలు, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో నేడు లాభాల్లో కదలాడాయి. దీంతో ఐదు రోజుల వరుస నష్టాలకు బ్రేక్ పడింది. అమెరికాలో ద్రవ్యోల్బణం కాస్త తగ్గుముఖం పట్టినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా హెచ్‌ఈఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్ వంటి ప్రధాన కంపెనీల షేర్లు సూచీలను ముందుకు నడిపించాయి. సెన్సెక్స్ ఉదయం 78,488.64 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 78,041.59) లాభాల్లో సూచిక. ఇంట్రాడేలో 78,918.12 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచి, చివరికి 498.58 పాయింట్ల లాభంతో 78,540.17 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 165.95 పాయింట్ల లాభంతో 23,758.45 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 13 పైసలు క్షీణించి 85.13 వద్ద జీవనకాల కనిష్ఠ స్థాయికి చేరింది. సెన్సెక్స్ 30 సూచీలో ఐటీసీ, టెక్ మహీంద్రా, హెచ్‌ఎఫ్‌సీ బ్యాంక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, రిలయన్స్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. జొమాటో, మారుతీ సుజుకీ, నెస్లే ఇండియా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఫినసర్వ్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 72.96 డాలర్ల వద్ద ట్రేడవగా. బంగారం ఔన్సు 2640 డాలర్ల వద్ద కొనసాగింది. మారుతి సుజుకీ, నెస్లే ఇండియా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఫిన్సర్వ్ షేర్లు నష్టపోయాయి.








# మస్క్ ‘ఎక్స్’ ప్రీమియం ప్లస్ ఛార్జి పెంపు!

**వాషింగ్టన్, డిసెంబరు 23:** సామాజిక మాధ్యమం ఎక్స్ ప్రీమియం తన ప్రీమియం ప్లస్ ధరలను భారత్ సహా ఇతర ప్రపంచ మార్కెట్లలో పెంచింది. ఈ మైక్రోసాఫ్ట్ బ్లాగింగ్ వేదిక వెల్లడించింది. సేవలను ప్రీమియం ప్లస్ అభివర్ణిస్తారు. అమెరికాలో దీని ధర ఏకంగా 40 శాతం వరకు పెంచినట్లుగా ఉంది. వీటిల్లో పూర్తిగా యాడ్ ఫ్రీ కంటెంట్‌ను చూడవచ్చని పోస్టు చేశారు. ధరలు కూడా ఆయా ప్రాంతాలు, పన్నులు, చెల్లింపు విధానాలను బట్టి మారుతుందని అమెరికాలో ఎక్స్ ప్రీమియం గతంలో నెలకు ధర 16 డాలర్లు (రూ.1,360) కాగా, ఏటా 168 ((రూ. 140000)గా నిర్ణయించారు. కొత్త ధరలు 22 డాలర్లు (సుమారు రూ.19,000)గా ప్రకటించారు. ఇక ఇప్పటి వరకు భారత్‌లో నెలకు రూ.1,300 కాగా, ఏటా రూ.13,600గా వసూలు చేస్తున్నారు. దీనిని తాజాగా నెలకు రూ.1,750, ఏటా రూ.18,300కు పెంచారు. కెనడా, నైజీరియా, తుర్కియేలో కూడా ఈ పెంపు వర్తిస్తుంది. ఈ చందారులకు పూర్తిగా యాడ్ ఫ్రీ కంటెంట్ లభిస్తుందని ఎక్స్ చెబుతోంది. దీనితోపాటు గ్రోక్ ఏఐ మోడల్ యాక్సెస్, సపోర్టుకు వీరికి అత్యధిక ప్రాధాన్యత నిచ్చే మస్క్ తన మైక్రోబ్లాగింగ్ వేదికపై ఉంది. కీవర్డ్స్ ఎన్‌ను మానిటర్ చేయడానికి రాడార్ అనే ప్రత్యేకమైన టూల్‌ను అందుబాటులో ఉంచుతుంది.

# హోండా, నిస్సాన్ కంపెనీలు విలీనం

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** హోండా, నిస్సాన్ కంపెనీలు పరస్పరం విలీనం కాబోతున్నాయి. ఈమేరకు విలీన ప్రణాళికలను ప్రకటించాయి. ఈ రెండు సంస్థలు అమ్మకాల పరంగా ప్రపంచంలో మూడో అతిపెద్ద వాహన తయారీదారుగా అవతరించినట్లవుతుంది. ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) మార్కెట్లో పోటీతత్వాన్ని పెంచడం, టెస్లా, చైనా వాహన తయారీదారు బీవైడ్ వంటి ప్రత్యర్థులను ఎదుర్కోవడానికి ఈ విలీనం ఎంతో ఉపయోగపడుతుందని ఇరు కంపెనీల అధికారులు తెలిపారు. మిత్సుబిషి మోటార్స్ కూడా ఈ విలీనంలో చేరబోతున్నట్లు ప్రకటన. ఈ సందర్భంగా హోండా ప్రెసిడెంట్ తోషిహిరో మాట్లాడుతూ హోండా, నిస్సాన్ జైంట్ హోల్డింగ్ కంపెనీకి హోండా నాయకత్వం వహిస్తుంది. బ్యాటరీలు, ఎలక్ట్రిక్ వాహనాలు తయారు చేయడంలో నిస్సాన్‌ను చాలా ఏళ్లుగా అనుభవం ఉంది. ఇది హండాకు సొంత ఈవీలు, తదుపరి తరం హైబ్రిడ్ వాహనాలు అభివృద్ధి చెందుతాయని ఆయన చెప్పారు. 2025 జూన్ నాటికి చర్చలు పూర్తి చేసి 2026 నాటికి విలీనాన్ని పూర్తి చేయడానికి ఇరు కంపెనీలు సిద్ధంగా ఉన్నాయి. ఈ విలీనం వల్ల 50 బిలియన్ డాలర్ల (సుమారు రూ.4 లక్షల కోట్లు)కు పైగా విలువ చేసే కంపెనీగా ఏర్పడబోతున్నట్లు ఇరు సంస్థల అధికారులు తెలిపారు.





# ఎయిర్‌టెల్‌కు పెరిగిన కస్టమర్లు

**ముంబై, డిసెంబరు 23:** ప్రైవేటు టెలికాం కంపెనీలైన జియో (రిలయన్స్ జియో), వొడాఫోన్ ఐడియాకు మరోసారి షాక్ తగిలింది. జులైలో వరుసగా ధరల పెంపు కారణంగా సబ్‌స్క్రైబర్లను కోల్పోతున్న ఆ కంపెనీలు అక్టోబర్ లోనూ మరోసారి పెద్దసంఖ్యలో వినియోగదారులను కోల్పోయాయి. ఎయిర్‌టెల్ మాత్రం కొత్త సబ్‌స్క్రైబర్లను చేర్చుకోగలిగింది. అలాగే, ప్రభుత్వరంగ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ మరోసారి స్వల్పంగా సబ్‌స్క్రైబర్లను సంఖ్యను పెంచుకుంది. అక్టోబర్ నెలకుగానూ టెలికాం నియంత్రణ సంస్థ ట్రాయ్ వెలువరించిన డేటాలో ఈ విషయం వెల్లడైంది. అక్టోబర్ నెలలో ఎయిర్‌టెల్ 19.28 లక్షల మంది కొత్త సబ్‌స్క్రైబర్లను చేర్చుకుంది. సెప్టెంబర్ నెలలో ఇదే కంపెనీ 14.35 లక్షల మంది వినియోగదారులను చేజార్చుకోవడం. సెప్టెంబర్ నెలలో దాదాపు 19.7లక్షల మంది వినియోగదారులను జియో కోల్పోగా, అక్టోబర్‌లో మరో 31.60 లక్షల మంది. ఆ నెట్‌వర్క్‌ను వీడారు. అప్పుల ఊబిలో ఉన్న వొడాఫోన్ ఐడియా నుంచి మరో 19.71. లక్షల మంది వినియోగదారులు ఆ నెట్వర్క్ గుడి చెప్పారు. సెప్టెంబర్‌లో ఈ సంఖ్య 15.5 లక్షలుగా ఉంది. నవంబర్‌లో ఈ సంఖ్య 15.0 లక్షలుగా ఉంది. టారిఫ్‌ల సవరణ అనంతరం ప్రైవేటు రంగ టెలికాం సంస్థల నుంచి పెద్దఎత్తున వినియోగదారులను ఆకర్షించిన బీఎస్ఎన్ఎల్ అక్టోబర్ నెలలో కొత్తగా మరో 5 లక్షల మంది వినియోగదారులను ఆకర్షించింది. సెప్టెంబర్‌లో 8.5 లక్షల మంది వినియోగదారులతో ఈ సంఖ్య కాస్త తక్కువ పెద్దసంఖ్యలో వినియోగదారులను కోల్పోయింది. 39.9 శాతం మార్కెట్ వాటా పరంగా రిలయన్స్ జియోనే అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఎయిర్‌టెల్ 33.50 శాతం, వొడాఫోన్ ఐడియా 18.30 శాతం, బీఎస్ఎన్ఎల్ 8.50 శాతం వాటాతో తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నాయి. 4జీ సేవలు విస్తృతంగా అందుబాటులోకి వస్తే బీఎస్ఎన్ఎల్ యూజర్ల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు.






# వాణిజ్యం

## సోలార్ ఐపిఒకు షాక్

**ముంబై, డిసెంబరు 23:** దేశీయ స్టాక్ మార్కెట్లో వరుసగా ఐపీవోల కోలాహలం కొనసాగుతోంది. ప్రధానంగా ఈ ఏడాది చివరికి వచ్చిన వేళ దలాల్ స్ట్రీట్ ఐపీవోలతో మరింతగా బిజీగా మారిపోతోంది. అయితే మార్కెట్ రెగ్యులేటర్ మాత్రం ఎస్ఎంఈ ఐపీవోలతో జాగ్రత్తగా ఉండాలని ఇన్వెస్టర్లకు నిర్దేశించిన వేళ తాజాగా మరో కంపెనీ ఐపీవోకు బ్రేకులు పడ్డాయి. సోలార్91 క్లీన్ టెక్ కంపెనీ ఐపీవో సోమవారం తెరుచుకోని మంగళవారం రిటైల్ ఇన్వెస్టర్లకు అందుబాటులోకి రావాల్సి ఉంది. ఈ క్రమంలో ప్రారంభానికి ముందుగానే గ్రేమార్కెట్లో కంపెనీ షేర్ ఒక్కోటి రూ.100 ప్రీమియం కూడా పలికింది. ఇక్కడి వరకు బాగానే ఉన్నప్పటికీ ఐపీవో ప్రక్రియను తదుపరి నోటీసు ఇచ్చే వరకు నిలిపివేయాలని కంపెనీకి బీఎస్ఈ ఆదేశాలు జారీచేసింది. దీంతో ఎస్ఎంఈ కేటగిరీలో వచ్చిన సోలార్ సొల్యూషన్స్ కంపెనీ ఐపీవో ప్రక్రియను పూర్తిగా నిలిపివేసింది. ఎలాంటి ఆటంకం లేకుండా ఐపీవో ముందుకు కొనసాగి ఉంటే ఇన్వెస్టర్లు తొలిరోజు 51 శాతం రాబడిని తమ పెట్టుబడిపై అందుకునే వారని గ్రేమార్కెట్ ప్రీమియం సూచించింది. కంపెనీపై మీడియాలో ఫిర్యాదుదారులు లేవనెత్తిన కొన్ని ప్రశ్నల దృష్ట్యా, దీనికి తదుపరి విచారణ అవసరమని బీఎస్ఈ ఐపీవోను నిలిపివేస్తూ డిసెంబర్ 23న ప్రకటించింది. తదుపరి విచారణ పెండింగ్‌లో ఉంది. ప్రస్తుతం కంపెనీ ప్రమోటర్లుగా టిక్రి ఇన్వెస్ట్‌మెంట్స్‌కు చెందిన ప్రశాంత్ జైన్, సిర్మా ఓటీబీ టెక్నాలజీకి చెందిన కృష్ణ కుమార్ పంత్ వ్యవహరిస్తున్నారు. వాస్తవానికి కంపెనీ తాజా ఐపీవో ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.106 కోట్లను సమీకరించాలని నిర్ణయించింది. ఈ క్రమంలో ఇష్యూ సబ్ స్క్రిప్షన్ డిసెంబర్ 24 నుంచి 27 వరకు షెడ్యూల్ చేయబడింది. కంపెనీ తన ఐపీవో ప్రైస్ బ్యాండ్ ధరను రూ.185195గా ఉంచింది. ఈ క్రమంలో లాట్ పరిమాణాన్ని 600 షేర్లుగా నిర్ణయించటంతో పెట్టుబడిదారులు కనీసం రూ.1.17 లక్షలు పెట్టుబడిపెట్టాల్సి ఉంది. కంపెనీ వ్యాపారం.. సోలార్91 క్లీన్ టెక్ 2015లో స్థాపించబడింది.





Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.